A-000256

Vol. XI
No. 1

26th July, 1974.
(Friday)
4 Sravan, 1896 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | .. 1 |
| Written Answers to Questions. (Unstarred Questions) | .. 20 |
| Matters under Rule 341: | |
| re: Notification issued by Government regarding increase in water rates. | .. 40 |
| re: Death of six persons due to drinking illicit liquor. | .. 43 |
| Adjournment motion–Scope of (Ruling given) | .. 50 |
| Matters under Rule 341 (contd)· | |
| re: Power shortage in Mahaboobnagar District. | .. 51 |
| Statement (by Minister for P. W. D.): | |
| re: Power traction of railway line between Vijayawada and Madras. | .. 53 |
| Business of the House. | .. 53 |
| Calling attention to matters of Urgent Public Importance: | |
| re: Appointment of conductors in R.T.C. | .. 54 |
| re: Super Specialists Posts. | .. 58 |
| Messages (from Chairman, Legislative Council): | |
| re: Transmitting copy of A. P. Gaming Bill, 1974 (L.C. Bill No.4 of 1974) for concurrence of the Legislative Assembly. | .. 61 |
| re: Transmitting copy of the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1974 (L. C. Bill No. 5 of 1974) for concurrence of the Legislative Assembly | .. 61 |


[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1976

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Deputy Speaker :** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen :**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL.B.

**Assistant Secretaries :**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

Pages

Paper placed on the Table :

Report of the decisions of the Business Advisory Committee dated 24th July, 1974 61

Demands for Excess Grants for 1968-69 and 1969-70 -(Presented). 62

Voting of Demands for 1974-75. 98

Demand No. I-State Legislature.

Demand No. II-Governer and Council of Ministers.

Demand No. IV-Elections.

Demand No. V-General Administrative Services.

Demand No. VI-District Administration.

Demand No. IX-Excise Administration.

Demand No. XII-Treasury and Accounts Administration.

Demand No. XVIII-Pensions.

Demand No. XIX - Political and other Pensions.

Demand No. XXX-Relief on account of Natural calamities.

Demand No. L-Compensation and Assignments to Local bodies and Panchayat Raj Institutions.

Demand No. LI-Other General Economic Services.

Demand No. LII-Loans to Government servants and other Miscellaneous Loans.

Demand No. XXIV-Information and Publicity.

Demand No. XLIX-Tourism.

(Voted)

Non-Official Business :

(i) Non-Official Bill :

A. P. Medical Education Institutions Bill, 1974. (Introduced). 111

A. P. Agricultural Lands (Prohibition of alienations) Amendment Bill, 1974. (Introduced). 112

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Fifty third Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 26th July, 1974.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### PLOTS IN AUTONAGAR AT VISAKHAPATNAM

8.30 a. m.

770—

*3531 Q.—Sri M· Nagi Reddy (Gurajala):—Will the hon. Minister for Industries be pleased to state:

(a) the total number of plots available in Autonagar at Visakhapatnam;

(b) the total number of units already allotted; and

(c) the number of applications still pending?

The Minister for P. W. D. (Sri Ch. Venkata Rao) Deputised for the Minister for Industries:-(a) 140 plots are proposed to be developed out of which 60 plots are already developed.

(b) 60 plots have so far been allotted to 49 units.

(c) Three.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— 140 ప్లాటులు ఉంటే 60 మందికి యిచ్చేశాము. యింకా మూడు అప్లికేషన్సు ఉన్నాయి అన్నారు. అప్లికేషన్సు ఎందువల్ల రాలేదు? ఇంకా చాలా ఖాళీలు ఎందువల్ల వున్నాయి?

శ్రీ సి హెచ్ వెంకటరావు :—వచ్చినవారికి ఎలాటు చేయడం అయింది. మూడు మాత్రం పెండింగుగా వున్నాయి. కొన్ని డిపాజిట్లు కట్టవలసినవి వున్నాయి. వారు కట్టలేదు. అందువల్ల ఎలాటు చేయలేదు.

*An asterisk before the name indicates correction by the Member.

శ్రీ సి.వి.కె. రావు (కాకినాడ) .- ఆటో నగర్సు ఏ యే సిటీలలో రావడానికి ఏర్పాటు చేశారు ? అసలు యివి ఏర్పాటు చేయడానికి బేసిస్ ఏమిటి ?

శ్రీ సిహెచ్. వెంకటరావు :— టౌనులో చిన్న చిన్న వర్కుషాపులు మధ్యలో, కంజషన్ తయారయ్యేటట్లుగా వుంటున్నాయి. అవి ఎక్కడపడితే అక్కడ వుండడంవల్ల ట్రాఫిక్‌కు యిబ్బందిగా వుంటున్నది. ఆ ప్రజలకు కూడా యిబ్బందిగా ఉంటుంది కాబట్టి అటువంటి యిబ్బంది లేకుండా చేయడానికి యిటువంటివన్నీ ఒకచోట పెట్టి సెపరేట్ కాంప్లెక్స్‌గా చేయాలనే ఉద్దేశంతో మొదట విజయవాడలో పెట్టడం జరిగింది వై జాగులో కూడ ఉన్నది. వరంగల్, గుంటూరు మున్నగు యితర చోట్ల కూడా పెట్టాలనే ప్రపోజలు ఉన్నది.

శ్రీ సి.వి కె రావు :— ఏలూరు, కాకినాడ కూడా చాలా క్రౌడెడ్ ప్లేసెస్‌కదా. అక్కడ ఎందుకు పెట్టడం లేదు ?

శ్రీ సి. హెచ్. వెంకటరావు:—అక్కడకూడా ఏర్పాటు చేయడానికి ప్రపోజల్సు ఉన్నాయి.

## DIRECTIVES OF THE COMPTROLLER AND AUDITOR GENERAL OF INDIA TO THE PROFESSIONAL AUDITORS

771—

* 3914 Q.—Sri M. Narayan Reddy (Put by Sri D. Venkatesham) (Kuppam):—Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether any directives have been issued by the comptroller and Auditor General of India, on various occasion in the past i. e, March, 1962, December. 1965 and February, 1969, to the professional Auditors in regard to the performance of their functions and for looking into certain specific aspects of the working of Government Companies in the State at the time of auditing of the accounts of these Companies;

(b) if so, the precise nature of these directives and the extent and degree of their compliance by the Professional Auditors; and

(c) what is the available Government machinery which ensures due compliance and observance of these directives by the Professional Auditors?

Sri Ch. Venkata Rao:—(a) Yes, Sir,

(b) The directives issued by the Comptroller and Auditor General of India cover the following:—

I. Adequacy of the system of Accounts and Book-Keeping
II. Internal Control Procedures
III. Manufacturing and Production Accounts
IV. Profit and Loss Accounts
V. Balance Sheet
VI. General Review including ratio analysis
VII. Township etc.
VIII. General.

(c) The compliance or otherwise of the professional auditors with these directives will have to be checked by the Accountant General's staff who audit the State Government Companies. Moreover, the audited accounts are adopted by the Government Companies General bodies only after obtaining the comments of the Comptroller and Auditor General of India.

### SHORTAGE OF TYRES ETC. IN A. P. S. R. T. C.

772

* 3351 Q· —Sri M. Nagi Reddy :- Will the hon. Minister for Transport be pleased to state:

(a) wheather it is a fact that the A. P· S R. T. C. is facing shortage of tyres, batteries, oil and spare parts;

(b) if so, the reasons therefor ;

(c) the steps taken by the Government for sufficient supply; and

(d) whether any scheduled services are cancelled or delayed or even dislocated due to the shortage ?

The Minister for Transport (Sri J. Chokka Rao):—(a) Yes, Sir. It is a fact that the A.P.S.R.T.C is facing an acute shortage of tyres, batteries oils and critical items of spare parts as it is a country-wide problem.

(b) The capacity of production is very inadequte in the country to meet the requirements; the import of critical items of spare parts like pistons, thin walled bearings, etc, has been banned.

(c) Due to the efforts of the State Government, the Government of India, as a special case, had given an import licence for Rs. 8,00,000 for importing tyres from Japan. Efforts are being made to encourage local enterprises to start manufacture of such items. Indian Oil Corporation is cooperating with the A.P.S.R.T.C. in the matter of supply of oil etc. regularly.

(d) Yes Sir. Due to the acute shortage of these items inevitably the minimum percent of vehicles have to be kept off-the road for a minimum peried which is unavoidable.

శ్రీ జె. చొక్కారావు :— (ఎ) ఔను. (బి) దేశంలోనే యీ ఐటముల ఉత్పత్తి అవసరాలకంటే చాలా తక్కువగా ఉన్నది. పిస్టన్స్, థిన్ వాల్డ్ బేరింగ్స్ దిగుమల నిషేధం కూడా యీ కొరతకు కారణం.

(సి) రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితంగా జపాను నుంచి 8 లక్షల రూపాయల విలువగల టైరులను దిగుమతి చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతినిచ్చింది. ఈ విడి భాగాల ఉత్పత్తి పెంచడానికి పరిశ్రమలను నెలకొల్ప డానికి స్థానిక పారిశ్రామికులకు ప్రోత్సాహం యివ్వడం జరుగుతోంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషను ఆర్.టి.సి. తో సహకరిస్తూ అంతరాయం రాకుండా తోడ్పడు తున్నది.

(డి) ఈ విడిభాగాల తీవ్రమైన కొరత కారణంగా తప్పనిసరిగా కొన్ని బస్సులను నడపలేక పోవడం జరుగుతున్నది అయితే సాధ్యమైనంతవరకు యీ సంఖ్యను పరిమితం చేసి తక్కువ కాలం మాత్రమే ఆపడం జరుగుతున్నది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— విడిభాగాలు తయారుచేయడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్న పరిశ్రమలు ప్రయివేటు సెక్టారులోనా, లేక పబ్లిక్ సెక్టారులోనా ? అవి ఎక్కడ తయారవుతున్నాయి, ఎవరికి యిచ్చారు ?

శ్రీ జె చొక్కారావు :— తయారవుతున్నది చాలా తక్కువగానే. కాని ఇప్పుడు యిండస్ట్రీస్ డిపార్టుమెంటు ప్రయత్నం చేస్తున్నట్లు ఆర్. టి సి కూడా తనకు సంబంధించిన స్పేర్ పార్ట్సు తయారు చేయడానికి పరిశ్రమలను పెట్టేవారిని ప్రోత్సహించే కార్యక్రమం కూడా యిప్పుడిప్పుడే ప్రారంభించింది. ఇంకా అది ఒక రూపానికి రాలేదు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— ఈ పరిశ్రమలు పెట్టడానికి అప్లికేషనులు వచ్చివున్నాయా ? ప్రభుత్వం మంజూరు చేసిందా ? ఎన్ని అప్లికేషనులు వచ్చాయి. ఎప్పటిలోగా పెట్టడానికి అవకాశమున్నది ?

Mr. Speaker : – It must be put to the Industries Minister if you want more details, He can only say that they are encouraging the Industries.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :— టైరుల ఫ్యాక్టరీ విషయంలో డన్‌లప్ కంపెనీతో ఎగ్రిమెంటు జరిగి ఇదివరకే అన్ని పూర్తయ్యాయి ప్రయివేటు పార్టీలు వెనుకకు పోతున్నాయి ఆర్.టి సి. పబ్లిక్ సెక్టారులో పెట్టడానికి సిద్ధమవుతుందా ?

శ్రీ జె. వెంగళరావు :— ప్రయివేటు పార్టీలు లేకపోయినా కార్పొరేషను వేయడానికి పూనుకొంది, అందులో పనికూడా జరుగుతోంది.

శ్రీ సి.వి.కె రావు :— పబ్లిక్ సెక్టారులో వున్న కార్పొరేషను యిది దీనికి ఎన్ని టైర్లు కావాలి, ఎంత బాటరీ కావాలి, ఎంత ఆయిలు కావాలి, స్పేర్ పార్ట్సు ఎన్ని కావాలి అనే ప్లాను ఉండదా ? దేశంలో ప్రభుత్వం ఎందుచేత ఎడ్వాన్సుగా యింత కావాలి అనే నిర్ణయానికి వచ్చి సప్లయి పొందలేకుండా పోతున్నది ? దీనికి రెమిడీ ఆలోచిస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :— దేశంలో కొరత వున్నదని మనవిచేశాను. ప్లానింగు వుండడంవల్లనే, తగు శ్రద్ధ తీసుకోవడం వల్లనే మన రాష్ట్రంలో ఆర్.టి.సి. ఎక్కువ యిబ్బందులకు గురికాకుండా నడపగలుగుతున్నది.

శ్రీ సి.వి.కె. రావు :— కొరత వున్నది అంటున్నారు. కొరతవల్ల ఎక్కువ యిబ్బంది లేదంటున్నారు. కొరత పర్సంటేజి ఎంత ?

శ్రీ జె. చొక్కారావు :— ప్రతి ఐటములోనూ ఎంత కొరత వున్నది అంటే తెలపడం కష్టమవుతుంది. సభవారు అవసరమనుకుంటే వివరంగా ఒక రిపోర్టు యిస్తాను. అట్లాకాకుండా సి.వి.కె. రావు గారు ఏదైనా సలహా చెబుతానంటే ఆ సలహా తీసుకోమని కార్పొరేషనువారికి నేను సలహా యిస్తాను.

మిస్టర్ స్పీకర్ :— మీరే వారిని యిన్వైటు చేసి సలహా తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—మద్రాసులోని రబ్బరు ఫాక్టరీకి మనకు కరెంటు సప్లయి చేయాలని కొంత కరెంటు కూడా ఇస్తున్నాము మనకు కావలసిన రిక్వైర్మెంట్స్ వారు సప్లయి చేస్తున్నారా ? 8-40 a.m.

శ్రీ జె. చొక్కారావు :—వారితో ఒప్పందం చేసుకుని వారినుంచి కూడా టైర్లు పొందుతున్నాం.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—క్వాంటం చెప్పగలరా ?

శ్రీ జె. చొక్కారావు :—అది నావద్ద లేదు.

శ్రీ డి. వెంకటేశం :—స్పేర్ పార్ట్సు కొరత ఉందని చెప్పారు. సర్వీసెస్ ఆగిపోయే పరిస్థితి ఉండడంవల్ల కావలసిన పరికరాలు దిగుమతి చేసుకునే ప్రయత్నం చేస్తారా ? ఇల్లు కాలుతుంటే బావి త్రవ్వినట్లు కాకుండా, ఫాక్టరీ వచ్చేవరకు సర్వీసులు ఆగకుండా దిగుమతి చేస్తారా ? కేరళలో రబ్బరుతో రోడ్లు వేస్తాం అంటున్నారు. వారితో సంప్రతించి ఎందుకు టైర్లు తెప్పించుకోకూడదు ?

శ్రీ జె. చొక్కారావు :—స్పేర్ పార్ట్సు దిగుమతి చేసుకోడం జరుగుతోంది. అందులో కేంద్ర ప్రభుత్వం కొంత సీలింగ్ పెట్టి మన అవసరాలను బట్టి ఇవ్వడం లేదు. జాతీయ దృష్ట్యా సాధ్యమైనంతవరకు దిగుమతి చేసుకుంటున్నాం. టైర్ల విషయంలో దేశంలో జరిగే ఉత్పత్తిలో మన రాష్ట్రానికి వచ్చేది, కార్పొరేషన్‌కు వచ్చేది తీసుకోడం జరుగుతోంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—బస్సు సర్వీసులు ఆపివేయడంవల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి ఇంకా ఇతర జిల్లాలలో జాతీయం చేసే ఉద్దేశం ఉంది అంటు న్నారు మన పరిశ్రమలు అభివృద్ధి అయ్యేవరకు ఇతర దేశాలనుంచి దిగుమతి చేసు కోడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా కాని లేక, వీలుంటే, మన రాష్ట్ర ప్రభుత్వమే కాని, ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—అన్ని ప్రయత్నాలు ఎంత సాధ్యమైతే అంతా చేయడం జరుగుతోంది.

శ్రీ డి. కృష్ణారెడ్డి (నర్సరావుపేట) :—టైర్ల కొరతవల్ల దూర ప్రాంతాలకు వెళ్ళే ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ డీలక్స్ బస్సులకు కూడా రీట్రేడ్ టైర్లు కాకుండా మంచి టైర్లను వేస్తారా ?

శ్రీ జె చొక్కారావు :—దూరం రూట్లకు మంచి టైర్లనే వేసి నడుపు తున్నారు.

శ్రీ ఎస్. వెంకటయ్య :—రీట్రెడింగ్ యూనిట్లు ఎన్ని ఉన్నాయి ? ఎన్నిసార్లు రీట్రెడ్ చేస్తున్నారు ?

శ్రీ జె. చొక్కారావు :—కార్పొరేషన్‌కు ఒకటి ఉంది. టైర్లు నాణ్యత బట్టి వాడుతుంటారు

FUND FOR HEADQUARTERS HOSPITAL AT ONGOLE

773—

*3807 Q—Sri Areti Kotaiah:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) the funds allotted for the headquarters hospital of the newly formed Prakasham district during the years 1971-72; 1972-73 1973-74, respectively;

(b) the particulars of funds therein allotted for buindings and medicinces respectively;

(c) the particulars of the Specialists in the hospital and the number of beds therein;

(d) whether the Government are prepared to purchase the Clough Memorial Hospital of the American Baptist Mission which is spacious and well equipped and to run the headquarters hospital there instead of contructing a new building for the same; and

(e) whether the proposals of the A.B.M. Society in this regard have been received by the Government?

The Minister for Health and Medical (Sri K. Rajamallu):—

(a)

| | Under Plan | Under Non-plan: |
|---|---|---|
| 1971-72 | 1,39,200 | 2,13,800 |
| 1972-73 | 1,58,700 | 2,(6,700 |
| 1973-74 | 1,98,600 | 2,39,900 |

(b) Buildings:

| | |
|---|---|
| 1971-72. | 58,900 |
| 1972-73. | Funds not allotted. |
| 1973-74. | |

Medicines:

| | Plan. | Non-plan. |
|---|---|---|
| 1971-72. | 40,000 | 82,400 |
| 1972-73. | 52,000 | 82,500 |
| 1973-74. | 66,000 | 74,000 |

(c) Following specialists have been sanctioned:

1. Eye Clinic. (2) V.D. Clinic. (3) Dental Clinic

Sanctioned bed strength.

Non—plan......... 30.

Plan........45.

(డి). (ఇ) ఇదివరకే తొందరగా రిప్లయి రావాలని అడగడం జరిగింది. డి.ఎమ్. ఎస్.ను అడిగి తొందరగా తెప్పిస్తాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—బిల్డింగ్స్‌కు సంబంధించి కొంత ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. రెండు సంవత్సరాలుగా ఏమీ ఎలాట్ చేయలేదు. అంతకు ముందు చేసినది ఖర్చు చేస్తారా ? కొంతవరకు నిర్మించిన తరువాత వేరే ప్రతిపాదన వచ్చి ఎ. బి. ఎమ్. హాస్పటలుకు తరలించాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆ హాస్పటలులో స్టాఫింగ్ పాటరన్ ఎట్లా ఉంది ?

శ్రీ కె. రాజమల్లు :—స్టాఫింగ్ పాటరన్ ప్రకారం ఎమ్. డి. జనరల్ మెడిసన్, ఎమ్. ఎస్, జనరల్ సర్జరీ, ఎమ్. ఎస్. డి. వో— ఆఫల్మాలజీ, పెడియాట్రిక్స్‌కు డెంటల్ క్లినిక్ ఉంది. బిల్డింగ్ 1971—72 లో శాంక్షన్ చేయడం

జరిగింది. ఇప్పుడు ఉన్నది పెద్ద హాస్పటలు కాదు. ఒంగోలు ఇప్పుడు జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఐనది. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్సులోను సరైన డిస్పెన్సరీతో బిల్డింగ్స్ కట్టించాలని ఉంది. డబ్బు కొరతవల్ల వేరే బిల్డింగ్స్ సరిపోయేవి ఉంటే తీసుకోడానికి ప్రయత్నం జరుగుతోంది, 58 వేలు ఖర్చు చేసిన తరువాత మరొక బిల్డింగ్ తీసుకుంటే ఎట్లా అంటున్నారు. ఇప్పుడున్నచోట రినొవేషన్ ఐనప్పటికి చోటు సరిపోవడం లేదు కాబట్టి ఈ రకంగా చేయడం జరుగుతోంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ప్రకాశం జిల్లా తమ స్వంత జిల్లా. ఈ జిల్లా హాస్పటలులో 75 పడకలే ఉన్నాయి అంటున్నారు. చాలా వెనుకబడిన జిల్లా జిల్లా కేంద్రం కనుక తాలూకాలనుంచి వచ్చేవారు కూడా ఉంటారు. అక్కడ పడకలను ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ కె. రాజమల్లు :—250 పడకలకు పెంచాలని ఇదివరకే నిర్ణయం తీసుకున్నాం. ఈ బిల్డింగ్ తీసుకోడమో, వేరుగా సబ్ కలెక్టర్ ఆఫీసువద్ద కట్టడమో నిర్ణయం తీసుకుని 250 పడకలకు పెంచడానికి ప్రభుత్వ ఆలోచన ఉంది.

UPGRADING P.H. Cs.

774—

*3626 Q.-Sri Nallapareddi Srinivasul Reddi:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) the number of Primary Health Centres proposed to be upgraded as thirty bedded hospitals during the Fifth Five Year Plan in Andhra Pradesh;

(b) the number of Primary Health Centres that will be upgraded into thirty bedded hospitals in the first year of the Fifth Plan;

(c) whether the Centıal Govt. will bear the entire expenditure;

(d) whether the Primary Health Centres at Balireddipalem and Chinthavaram in Nellore Dist. will be upgraded in the first year of the Fifth Plan?

*Sri K.Rajamallu:—(a) 81 Primary Health Centres.

(b) 6 Primary Health Centres.

(c) Yes. The Central Government will bear the entire expenditure under the Minimum Needs Programme.

(d) No Sir,

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—కేంద్ర ప్రభుత్వం 81 సెంటర్లను అప్‌గ్రేడ్ చేయడానికి ఐదవ ప్రణాళికలో ఒప్పుకుంటే మొదటి సంవత్సరం 6 మాత్రమే ప్రతిపాదించారేమిటి ? కనీసం 15-16 ఐనా ఉండాలి కదా. రికరింగ్, నాన్ రికరింగ్ ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందా ?

శ్రీ కె. రాజమల్లు :—ఈ కార్యక్రమం గురించి ఐదవ ప్రణాళికలో రూ. 23,11,00,000 లు పెట్టారు. As per the principle of allocation, 15% of the said amount ought to have been allotted. డబ్బు కొరతవల్ల ఆ మాదిరి చేయలేదు అనుకుంటాను. ఆ ప్రకారం చేస్తే మొదటి సంవత్సరంలో రూ. 3,46,65,000 లు ఎలాట్ చేయవలసి ఉంటుంది. దానికి బదులుగా ఒక కోటి మాత్రమే ఇచ్చారు. బాక్‌లాగ్ ఉన్న వర్క్స్ కూడా ఉన్నాయి. అన్నీ దృష్టిలో పెట్టుకుని తక్కువ మేరకే తీసుకోవలసి వచ్చింది. ఈ ఆరు కూడా ఎక్కడ అనేది ఇంకా నిర్ణయం చేయలేదు. ట్రైబల్ ఏరియాలలో ఎలాట్ చేయాలనే ఆలోచన ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అప్‌గ్రేడ్ చేసిన తరువాత స్టాఫింగ్ పాటరన్ ఎట్లా ఉంటుంది ? ఇందువల్ల నిరుద్యోగులైన మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కు ఎందరికి ఉద్యోగాలు దొరుకుతాయి ?

శ్రీ కె. రాజమల్లు :—మొత్తం ఇండియా గవర్నమెంటు డబ్బుతో బిల్డింగ్స్ కట్టడం జరుగుతుంది. 30 పడకలు వచ్చిన తరువాత ప్రైమరీ హెల్త్ సెంటర్సులో జనరల్ సర్జరీకి మెడిసిన్‌కు గైనకాలజీకి స్పెషలిస్టులను ప్రవేశపెట్టాలనే ప్రపోజలు ఉంది. జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్పటల్సులో అన్నింటి స్పెషలిస్టు లుంటారు కనుక రూరల్ ఏరియాలలో ఉన్న వీటిలో ఈ మూడింటికి స్పెషలిస్టులను పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

8.50 a.m. శ్రీ ఎం. నాగిరెడ్డి :—అధ్యక్షా, అయిదవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో 6 హాస్పిటల్సు మాత్రం అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. వాటి పేర్లు ఏమిటి ? ఏ ఏ జిల్లాల్లో చేస్తారు ?

శ్రీ కె. రాజమల్లు :—నేను చెప్పాను యిప్పుడు జిల్లాల వారీ కాదు. We give top priority to tribal areas. There is no question of distribution district-wise.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఇప్పుడు ఆ రెంటి పేర్లు ఏమిటి?

శ్రీ కె. రాజమల్లు :—ఫైనలుగా నిర్ణయం తీసుకోలేదు. అధ్వాన్న పరిస్థితులలో ఉన్న ట్రయిబల్ ఏరియాస్‌లో తీసుకోవాలనుకున్నాం. త్వరలోనే నిర్ణయం తీసుకోబోతున్నాం.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—క్రయిటీరియా ఫిక్సు చేశారా ? ట్రయిబలు ఏరియా అంటున్నారు. క్రయిటీరియా ఫిక్సు చేస్తే బాగుంటుంది. లేకపోతే పొలిటికల్ ప్రెషర్సు తెచ్చి వారి జిల్లాలకు పట్టుకుపోయే ప్రమాదం ఉంది. ప్రతి జిల్లాకు రిప్రజెంటేషను వచ్చేటట్లు క్రయిటీరియా ఫిక్సు చేయండి.

శ్రీ కె. రాజమల్లు :—ప్రెషర్సు మీద ఏ మాత్రం నిర్ణయం తీసుకోవడం జరగదు. ఎక్కడెక్కడ వెనుకబడి మరీ అధ్వాన్న పరిస్థితులున్నాయో. Which are the most backward and needy places, they alone will be selected.

శ్రీ టి చిట్టినాయుడు (పాడేరు) :—ట్రయిబల్ ఏరియాస్ బ్యాక్ వర్డ్ ఏరియాలలోని హాస్పిటల్స్ సందర్భంలో మా విశాఖపట్టణం ట్రయిబల్ ఏరియాలో

మెడికల్ ప్రాబ్లెమ్సు చాలా ఉన్నాయని రిప్రజెంటేషను యిచ్చాము, విశాఖపట్టణం ట్రయిబల్ ఏరియా గురించి ఏమైనా ఉందా ?

శ్రీ కె. రాజమల్లు :—తప్పనిసరిగా చూస్తాము.

శ్రీ జి. భూపతి (నేరేళ్ల) :—అధ్యక్షా, ప్రయిమరీ హెల్త్ సెంటర్సుకు సంవత్సరానికి ఎంత డబ్బు యిస్తున్నారు ? దానిని పెంచే అవకాశం ఉందా?

శ్రీ కె. రాజమల్లు :—నేను యిది వరకు చెప్పాను. ఎక్కువ డబ్బు ఎలాట్ చేయవలసి ఉండె. మనకు కోటి రూపాయలు మాత్రమే అలాట్ చేశారు. పెంచాలనే ప్రయత్నం చేయబడుతుంది.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ):—అధ్యక్షా, గిరిజనుల ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వడం జరుగుతుందన్నారు. ఇంతవరకు హాస్పిటలులేని భాగం ఉంది. వాటికి క్రొత్త స్కీము యిచ్చే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రాజమల్లు :—నేను చెప్పాను. వాటికి టాప్ ప్రయారిటీ యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎస్. వెంకటయ్య (కొడంగల్).—బ్యాక్‌వర్డ్ ఏరియాస్ అంటే మెడికల్ డిపార్టుమెంటుకు ఒక పాయింట్ ఆఫ్ వ్యూ ఉన్నదా లేక జనరల్‌గా బ్యాక్ వార్డు ఏరియాస్‌ను దృష్టిలో పెట్టుకుంటారా?

శ్రీ కె. రాజమల్లు:— ఈ సారి వచ్చినవి 6. ట్రియిబల్ ఏరియాస్‌లో అధ్వాన్న పరిస్థితులున్నచోట పెడదామనుకుంటున్నాము. ఇవి అయిన తరువాత వచ్చేవాటి గురించి ఆలోచిద్దాము.

శ్రీనల్లప్పరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి.—అధ్యక్షా, 81 సెంటర్‌ను అప్‌గ్రేడు చేయాడానికి సెలెక్టు చేసేటప్పుడు ప్రతి జిల్లాలోను మూడు నాలుగు సెలెక్టుచేసి అన్ని జిల్లాలకు సమానంగా పంచే ఏర్పాటు చేస్తారా? దీనివల్ల ఎంతమంది అన్-ఎంప్లాయిడ్ మెడికల్ గ్రాడ్యుయేట్సుకి ఉద్యోగం దొరుకుతుంది. అదే విధముగా ఎంతమంది అనెంప్లాయిడ్ నర్సులకు కాంపౌండర్సుకు యితర సిబ్బంది ఉద్యోగం దొరుకుతుంది?

శ్రీ కె. రాజమల్లు :—ఖచ్చితంగా చెప్పడానికి వీలులేదు కాని సుమారుగా అంచనా వేయడం జరిగింది. 200-250 మధ్య డాక్టర్సుకు ఉద్యోగాలు దొరుకుతాయి. ఆ దామాషాలోనే నర్సులకు, కాంపౌండర్సును ఉద్యోగాలు దొరుకుతాయి.

## CONSTITUTION OF A CIVIC COMMITTEE FOR TIRUMALA HILLS

775—

*3453 (Q) Q.-Sri Vijaya Sikhamani (Put by Sri D. Venkatesham):- Will the hon. Minister for Endowments be pleased to state:

(a) whether there is any proposal before the Government to constitute a civic committee for Tirumala Hills;

(b) whether there is any representation from the M.L.As of Tirupathi or the Public or Tirupathi in this regard to the Government; and

(c) though the Hindu Religious and Charitable Endowments Act of 1968 (Article 90, Section 86 (3) and 107) provide for the Constitution of a Civic Committee the reasons for the delay in constituting a Civic Committee ?

The Minister for Endowments (Sri Sagi Suryanarayana Raju) :-

(a) No, Sir.

(b) Yes, Sir.

(c) A Civic Committee has not been constituted as the question of the dispensing with the constitution of the Civic Committee and declaring the Tirumala Hills area as 'Gram Panchayat' and entrusting the functions of the Gram Panchayat Sarpanch, Executive Authority, etc., under the Andhra Pradesh Gram Panchayats Act and the Andhra Pradesh (Andhra Area) Public Health Act to the Executive Officer of the Tirumala Tirupathi Devasthanams is under consideration of the Government. This requires amendment to the Act.

(ఎ.) లేదు.

(బి.) అందినది.

(సి.) సివిక్ కమిటీ ఏర్పాటుచేసే ఆలోచన విరమించడం అయింది. సివికు కమిటీని ఏర్పాటు చేయడానికి బదులు తిరుమల తిరుపతి కొండ ప్రాంతాన్ని గ్రామ పంచాయతీగా చేసి గ్రామ పంచాయతీ సర్పంచికి, కార్య నిర్వాహణాధికారికి ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయత్స్ చట్టము, ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ప్రాంతం ప్రజారోగ్య చట్టముల క్రింద ఉన్న అధికారములను పనులను దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు అప్పగించాలనే ఆలోచన పరిశీలనలో ఉన్నది. దానికి చట్టాన్ని సవరించవలసి ఉంది.

శ్రీ డి. వెంకటేశం :—చట్టాన్ని సవరించాల్సిన అవసరం ఏముంది? ఏ చట్టాన్ని సవరించాలి? సివిక్ కమిటీని ఏర్పాటుచేస్తే యాత్రికుల సౌకర్యాలు చూస్తారుకదా, ఎందుకు ఏర్పాటు చేయకూడదు?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—సివికు కమిటీని ఏర్పాటుచేస్తే చాలా చిక్కులున్నాయి. కమిటీవేస్తే ద్వంద పరిపాలనకు దారి తీస్తుంది. తిరుమల దేవస్థానం ధర్మకర్తలు సివికు కమిటీవారు చిక్కులు ఎదుర్కొనవలసి వస్తుంది. దీని నియంత్రణ నీటిపారుదల, రోడ్సు, వసతి గృహాలు, రోడ్సు, అనుపత్రులు వాటిపైన అజమాయిషి వదులుకోవలసి వస్తుంది. యాత్రికుల సౌకర్యం కోసం నిర్మించే విశ్రామ గృహాలకు పందిర్లకు, ఊరేగింపులకు వగైరాలకు సివికు కమిటీ అనుమతి లేకుండా జరపడానికి వీలులేకుండా పోతుంది. పరిపాలనా వ్యవహారాలు నిర్వహణలో సివికు కమిటీ అనుమతిలేకుండా చేయకూడదనే పరిస్థితి వస్తుందని కమీషనరుగారు వ్రాశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మంత్రిగారు ఊహిస్తున్నారా లేక ద్వంద పరిపాలన, తగాదాలు యింతకు ముందు అనుభవంలో ఎక్కడైనా ఉన్నావా?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు:—ఇది యాత్రా స్థలం. దేవుని సొమ్ముతో దేవస్థానంవారు కార్యక్రమం జరుపుతున్నారు. సివిక్ కమిటీ వేస్తే చిక్కులు వస్తాయని కమిషనరు వ్రాశారని మనవిచేశాను. వారికి అర్థం కాలేదేమో.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—కమిటీ వేస్తే ఎండోమెంటు దేవాలయాధికారులకు వారికి పేచీ వచ్చిందన్నారు. గ్రామ పంచాయతి ఏర్పాటు చేసినప్పుడైనా ఈ అధికారాలన్నీ వారికి ఉంటాయా ? ఎన్నికయిన తరువాత కార్యక్రమాలన్నీ పంచాయతికి అప్పచెప్పే ్రం ఉందా ?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :— గ్రామ పంచాయతి వేస్తామనేది వీలు లేకుండా పోయింది 1964 కె. రాజగోపాల మరి 383 మంది టి. టి. డి. పైన రిట్ పెటిషన్ వడేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమును ఆదేశించడానికి....

మిస్టర్ స్పీకర్ :— వారు అడిగేది ద్వంద పరిపాలన సివిక్ కమిటీ వేస్తే వస్తుందనుకున్నారు కదా గ్రామ పంచాయతీ పరిపాలనలో రాదా అన్నారు. దానికి చెప్పండి అందుకే యాక్టు సవరణ చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు యివ్వాలనే ఆలోచన ఉందని చెప్పండి.

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :. తమరు చెప్పారు కదా నా పక్షంలో ఇది వరకే చదివాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— పంచాయతికి ఉండవలసిన అధికారాలు ఎవరికి ఉంటాయి ?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :— ఇదివరకు పూర్వం నుంచి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకే ఉంటూ వచ్చింది. యాత్రికులకు అన్ని విధాలా సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి యిది లేకపోయినా నడుస్తూనే ఉన్నాయి.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— దేవదాయ మంత్రిగారు శాంతంగా ఉండడం పోయి అగ్రహంతో చెబుతున్నారు. శ్రీనివాసులు రెడ్డిగారు అడిగిన దానికి ఆయనకు అర్థం కాలేదని, కమిషనరు మాకు యిచ్చిన సమాధానం యిదని చెప్పారు. లెజిస్లేటర్సు దగ్గరనుంచి లోకల్ ప్రజల దగ్గరనుంచి రిప్రజెంటేషను వచ్చిన దానిమీద స్వయంగా ఆలోచించిన విషయం ఏమిటో శాంతంగా చెబుతారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—అయ్యా, అడిగిన ప్రశ్ననుబట్టి మా స్వరం ఉంటుంది. అక్కడ దేవస్థానానికి ప్రతి రోజు 60 వేల మంది లక్షమంది ప్రజలు వస్తూంటారు. యాత్రికులకు సౌకర్యం చూడడానికి కమిషనరు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ట్రస్టుబోర్డు వారికి ప్రాముఖ్యత ఉంటుంది, కాని వారిది అనే ఉద్దేశ్యంతో ఉండడం ధర్మం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా, తిరుమల కొండలు దేవస్థానం జూరిస్ డిక్షనా ? లేక రెవెన్యూవారి జూరిస్‌డిక్షనా ? ఎవరి ఆధీనములో వుంది ? 9.00 a.m

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :— దేవస్థానం అని క్రిందనే లెక్క.

శ్రీ కోన ప్రభాకరరావు :— అలాంటప్పుడు పంచాయతీని ఎట్లా ఏర్పాటు చేస్తారు ?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :— అందువల్లనే కొత్త బిల్లును తీసుకురావడానికి ఈ సమావేశములో అవకాశము వుండదేమో. అవకాశము వుంటే ఇప్పుడే చేస్తాము లేకపోతే తప్పకుండా వచ్చే సమావేశములో చట్టాన్ని సవరణ చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కమీషనరు ఒక అభిప్రాయాన్ని తెలిపారు ద్వంద్వ పరిపాలన వస్తుంది, మంచిది కాదని చెప్పారు. అది వారి అభిప్రాయము. కాని ప్రభుత్వ అభిప్రాయము ఏమిటి ? మంత్రిగారు వారి దగ్గర వున్న ఇన్ఫర్మేషన్ అంతా చదివి దాని నుంచి సభ్యులను ఏరుకోమంటే అది సాధ్యపడే విషయము కాదు. డిపార్టుమెంట్ వ్రాసి యిచ్చినది ఇక్కడ చదివి మమ్మలను దానిలోనుంచి ఏరుకోమనడము కాకుండా మేము అడిగిన దానికి ఖచ్చితముగా ప్రభుత్వముయొక్క అభిప్రాయము ఏమిటనేది చెబుతారా ?

శ్రీ జె వెంగళరావు :— పాత అమెండ్‌మెంటు ఆక్టు ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి పవర్ వుండేది ఇప్పటి అమెండ్‌మెంటు ఆక్టులో అది లేకుండా వుంది సెక్షను 19 ని అమెండ్ చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు యివ్వాలని ప్రభుత్వ ఆలోచనలో వుంది.

## PURCHASE OF MULTI STRADINE CABLL BY THE ELECTRICITY BOARD

776—

*4011 Q.—Sri N. Venkatiah :-Will the hon. Minister for Power be pleased to state:

(a) wthether it is a fact that the State Electricity Board purchased multi strained cable of non-standard size worth Rs 59,25,700 in March, April, 1970 ;

(b) whether it is also a fact that if standard size was purchased there would be a saving of Rs. 9,44,000 ;

(c) if so, the action taken against the officials responsible for so much loss ;

(d) if no, action has been taken the reasons therefor ; and

(e) whether any precautions have been taken to avoid such a huge loss in future ?

The Minister for Power (Sri G. Raja Ram) :—(a) & (b) : Yes, Sir. The State Electricity Board purchased Multi Strained Cable worth Rs. 58,25,700 but it is not correct to say that non-standard size were purchased. The "Standard Size" is not rigid and may vary from time to time.

Actually some sizes included in Indian Standard Specification 1753-61 do not find in a place in revised Indian Standard Specification 1753-67 and similarly some size which are not available in Indian Standard Specification 1753-61 are included in Indian Standard Specification 1753-67.

The sizes of aluminium cables 3/1.12 and7/1.12 are non-standard only with reference to relevent Indian Standard Specification but they are equivalen size to 3/20 and 7/20 copper wires which were being used by the Board earlier.

The calculated area of 3/1.12 and 7/1.12 alumunium cables is larger than that of 3/1.06 and 7/1.06 cables It is therefore not correct to compare the cost of 3/1·12 and 7/1.12 cables to that of 3/1.06 and 7/1.06 cables in as much as the calculated area of 3/1.12 and 7/1.12 cables is larger and can also carry higher loads which is advantageous and the cost of these cables is bound to be more than the cost of 3/1.06 and 7/1.06 cables. As such the said extra expenditure on account of purchase of 3/1.12 and 7/1.12 cables cannot be considered as avoidable expenditure or loss.

(c) & (d) Do not arise.

(e) As it was notified that when 3/1.12 and 7/1.12 cables were not included in the relevant Indian Standard Specification steps have been tagen to change the specification to be in line with the Indian Standard Specification. In view of this, it does not appear necessary to take any preceutions to avoid loss in future. There was also no loss in the reasons given in (a) and (b) above.

శ్రీ యన్. వెంకటయ్య:— అధ్యక్షా, డిపార్టుమెంటు చేసిన తప్పును మంత్రిగారు సవరించుకొనడము, సమర్ధించుకొనడము సమంజసమే కావచ్చును. ప్రజాధనము దుర్వినియోగమవుతున్నపుడు స్టాండర్, నాన్ స్టాండర్ ఇండియన్ స్టాండర్ అని మార్చి చెప్పినంతమాత్రాన నష్టము కూడి రాదు. ఒక ఐటమ్ లో 9,64,000 వరకు నష్టము వచ్చింది. సర్వీస్ మోటివ్ అని ఇదివరకు మంత్రిగారు చెప్పారు.

మిష్టర్ స్పీకర్ :- నష్టము రాలేదని చెప్పారు.

శ్రీ యన్. వెంకటయ్య: — అది పొరపాటు అంటున్నాను. ఋజువు చేస్తాను. మంత్రిగారు నిలబడతారా అని. తప్పనిసరిగా లాస్ వచ్చింది. ప్రిస్క్రైబ్ అయిన స్టాండర్ కొననందువల్ల లాస్ వచ్చింది. సర్వీస్ మోటివ్ కి ఇదే అర్ధమా?

శ్రీ జి రాజారాం :—ఏమి నష్టము రాలేదు. స్టాండర్ నాన్ స్టాండర్ రిలెటివ్ మేటర్. సర్వీస్ కనెక్షన్సుకు యివ్వబడ్డ వైర్స్ ఒకప్పుడు స్టాండర్ అవుతుంది. ఒకపుడు నాన్ స్టాండర్ అవుతుంది దాని సైజును బట్టి, ఏరియానుబట్టి పొరపాటున అనుకొంటున్నారు. There was no loss involved in the transaction.

శ్రీ ఎన్. వెంకటయ్య:— స్పెసిఫికేషన్సు బట్టి టెండర్సు పిలిచారు. దానిలో స్పెసిఫైచేశారు బోర్డ్ ఆఫీషియల్స్‌కి, ఎవరైతే సరఫరా చేశారో వారిద్దరి మధ్య జరుగుతున్న ట్రాన్సాక్షన్సువల్ల, వారివారి మధ్య సంబంధాలవల్ల నాన్ స్టాండర్ సప్లయి చేసిన మెటీరియల్ తీసుకొని ఇంత లాస్ చేశారని ఆరోపిస్తున్నాను. ఏమి చెబుతారు?

శ్రీ జి. రాజారాం:— ఆరోపణ న్యాయమైనది కాదని మనవిచేస్తున్నాను.

Sri C. V. K. Rao :—The question is a very simple one.. The Electricity Minister has made it so complex. The answer, that is needed is the Multi strained cable of non-standard size worth Rs. 59 lakhs and 25 thousand and odd was purchased. Whether it would not be a saving if Rs. 9 lakhs worth of standard size is purchased? Now what is the action for such a lapse? That is the question. It does not matter whether it is 4/1.7 or so. It is the confusing material. He may speak in clear language in Telugu.

Sri G. Raja Ram :—There was no loss in the transaction.

శ్రీ కోన ప్రభాకరరావు:—మంత్రిగారిచ్చిన సమాధానములో స్టాండర్డ్ సైజ్ ఒకప్పుడు నాన్ స్టాండర్డ్ అవుతుందని అన్నారు. నాన్ స్టాండర్డ్ స్టాండర్డ్ అవుతుంది వేరే అవుతుందని చెప్పారు. వీరు పర్చేజ్ చేసిన మెటీరియల్ ఆరోజున స్పెసిఫికేషన్స్ ప్రకారము స్టాండర్డా, నాన్ స్టాండర్డా?

శ్రీ జి. రాజారాం:—స్టాండర్డే కొన్నాము

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— మిత్రులు వెంకటయ్యగారు స్పెసిఫిక్‌గా అలేజ్ చేశారు. కేటగారికల్ గా చెప్పారు. టెండరులో వున్న స్పెసిఫికేషన్స్ వేరు. సప్లయి చేసినది వేరు అని చెప్పారు. లాస్ వచ్చింది, ప్రూవ్ చేస్తాము అన్నారు బాధ్యతగల సభ్యుడు పబ్లిక్ మనీ వేస్ట్ అవుతున్నది. ప్రూవ్ చేస్తాను అన్నపుడు Why should not the Honourable Mini ter accept that contention and see that the matter is enquired into?

శ్రీ జి. రాజారాం:— గౌరవ సభ్యులు వార్తా చేసినదానిని ప్రూవ్ చేస్తానుఅంటే ఎందుకు వద్దు అంటాను. It would be helpful to me It is a technical matter, purely. అది టెక్నికల్ మేటర్ ఇదివరకు కాపర్ వాడుతూ వుండేవారము. ఇప్పుడు అల్యూమినియం వాడుతున్నాము. స్టాండర్డ్ ఏరియాస్ డిఫర్ అవుతాయి. అది టెక్నికల్ మేటరు. మెంబరు ఏమి అర్థము చేసుకొన్నారో కాని ఓపన్ టెండరు పిలిచి కొనడం జరిగింది. స్టాండర్డ్ సైజ్ కొనడం జరిగింది. సభ్యుల దగ్గర ప్రత్యేకముగా ఇన్ఫర్మేషను వుంటే. He can furnish to me and I will enquire into it.

9-10 a.m. Sri A. Sreeramulu:—The Minister has stated that standards are relative. Do the standards vary depending upon the discretion of the Technical Officer who uses this material?

శ్రీ జి. రాజారాం :—సర్వీస్ కనెక్షన్స్‌బట్టి వుంటాయి.

శ్రీ డి. వెంకటేశం :—వెంకటయ్యగారు చెప్పింది నిర్ణీత పరిమాణంగల స్టాండర్డ్స్ అయితే 9 లక్షల 44 వేలు సేవింగ్ అయివుండేది అని కాని వారు లాస్ అని చెప్పలేదు. సక్రమమైన స్పెసిఫికేషన్స్‌ను పర్చేజ్ చేయలేదు, నాన్ స్టాండర్డ్స్‌ను పర్చేజ్ చేయడంవల్ల ఎక్కువ ఖర్చు అయిందని వారి అభిప్రాయం మంత్రిగారు లాస్ రాలేదని సమాధానం చెప్పారు. యాజ్ పరు స్పెసిఫికేషన్స్ కొన్నారా, లేక నాన్ స్టాండర్డ్స్ కొన్నారా? టెండర్స్ వచ్చాయా?

శ్రీ జి. రాజారాం :—స్పెసిఫికేషన్స్ ప్రకారం టెండర్స్ పిలువబడ్డాయి. సేవింగ్స్ కాని లాస్ లేదని మనవి చేస్తున్నాను.

## DECISIONS TAKEN IN THE CONFERENCE OF MINISTERS FOR URBAN DEVELOPMENT AND MUNICIPAL ADMINISTRATION

777—

* 3838 Q.—Sri C. V. K. Rao:—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether a meeting of the Ministers from different States in the country in-charge of Urban Development and Municipal Administration was held at New Delhi on January 5th and 'q19 1974;

(b) if so, whether the Minister for Municipal Administration of Andhra Pradesh has participated in that meeting; and

(c) what are the decisions taken in the Conference?

*The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu):—(a) Yes, Sir. The State Ministers' Conference on development of urban and rural compost 'Gobargas' and sewage utilisation programmes was held at New Delhi on 4-1-1974.

(b) Yes, Sir.

(c) It has been decided that various steps should be taken to increase indigenious production of fertilisers, to exploit local manurial resources utilising urban waste and sewage, and to set up compost plants. Steps also should be taken for production of rural compost in all the villages of the country, besides giving training to the farmers in the composting.

Sri C. V. K. Rao:—The hon. Minister is talking about rural compost. Is that all rural compost only that was discussed in the meeting of the Ministers of Urban Development and Municipal Administration? Is it not a miserable failure of its being made use of?

Sri Challa Subbarayudu:—That conference was called by the Minister for Agriculture in consultation with the Housing Ministry. It was the Agricultural Department that was called for and such they were interested in utilisation of 'garbage' and indigenous production and this manure is confined not only to Urban but even to rural areas also.

### RAISING THE INCOME LIMIT FROM RS. 3,600 TO RS. 6,000 FOR GRANT OF EDUCATIONAL CONCESSIONS TO GOVERNMENT EMPLOYEES

778—

*4093 Q.—Sri V. Srikrishna:—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there is any proposal to raise the income limit from Rs. 3,600 P. A. to Rs. 6,000 for grant of Educational concession to the Government employees; and

(b) if so, when will the Government announce its decision?

The Minister for Education (Sri M.V. Krishna Rao):—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ వి శ్రీకృష్ణ :—కాస్టు ఆఫ్ లివింగ్ పెరిగిందని అందరూ ఒప్పుకొంటున్నారు. ఫెసిలిటీస్ ఎక్కువ పొందటానికి ఇంక్లూడింగ్ మినిష్టర్సు అందరూ ప్రయత్నిస్తున్నారు. ఎప్పుడో వున్న దానిని ఇన్‌ఫ్లేషనరి ట్రెండ్స్ పెరిగిన ఈ పరిస్థితుల్లో ఎందుకు మార్చటానికి ప్రయత్నించరు?

శ్రీ యం. వి. కృష్ణారావు :—గవర్నమెంట్ సర్వెంట్స్‌లో ఎన్. జి. వో.లకు కన్సెషన్ ఇవ్వడం జరిగింది. 3,6000 రూపాయలు లిమిట్‌ను పెంచాలనే ఆలోచనలో ప్రభుత్వం వుంది. ఎంతవరకూ పెంచాలనేది ఆలోచిస్తున్నాము. గవర్నమెంట్ సర్వీసుబట్టి కాకుండా ఇన్‌కమ్ లిమిట్ పెంచాలని ఆలోచిస్తున్నాము.

Mr. Speaker :—Does this limit apply to N. G. Os. also.

శ్రీ యం. వి కృష్ణారావు :—అది అందరికీ ఎప్లయి అవుతుంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) : —ముందు ముందు ప్రపోజల్ లేదన్నారు సప్లిమెంటరి అడిగినప్పుడు అలోచనలో వుందన్నారు. 3,600 ఫిక్స్ చేసి పది సంవత్సరములు అయింది. రివిజన్ చాలా అవసరం కనుక ఇదే సంవత్సరం నుండి ఎప్లయి చేయటానికి ఆలోచిస్తారా ?

శ్రీ యం. వి కృష్ణారావు :—గవర్నమెంటు ఉద్యోగులను గురించి అడిగితే నో సర్, డస్, నాట్ ఎరైజ్ అని చెప్పాను. జనరల్‌గా మేము అలోచిస్తున్నామని చెప్పాను.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :—ఏ లిమిట్‌వరకు పెంచుతారో అంత వరకు ఇవ్వటానికి ఎలాట్‌మెంట్ వుంటుందా లేక 150 రూపాయల ఆదాయం, వంద రూపాయల ఆదాయం వుంటేనే రావడానికి అవకాశం వుంటుందా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—3,600 రూపాయలను 4 800 చేయవచ్చు, 5,400 చేయవచ్చు, 6,000, చేయవచ్చుఅప్పుడు ఆ ఆదాయంలోపు వున్నవారికి ఆ కన్సెషన్ వుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—కన్సెషన్ వుంటుంది కాని డబ్బు వుంటుందో లేదో చెప్ప లేము.

శ్రీ కె. నారాయణస్వామి :— వంద రూపాయల లోపు ఆదాయం అంటే దొంగ సర్టిఫికెట్స్ సంపాదించి పొందుతూ వుంటారు. అది జరుగకుండా చేయాలి.

శ్రీ యం. వి. కృష్ణారావు :—దొంగ సర్టిఫికెట్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారంటే అలా జరగకుండా చూడాలి.

గౌ. సభ్యుడు :— ఈ కన్సెషన్ ఎక్కువగా షెడ్యూల్డు కాస్టు, బ్యాక్‌వర్డు పీపుల్‌కు, ఎకనమికల్లీ బ్యాక్‌వర్డు పీపుల్‌కు ఎక్కువగా సహాయ పడుతుంది కనుక ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ లిమిట్‌ను పెంచటానికి త్వరగా చర్య తీసుకుంటారా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఎంతవరకు పెంచాలనేది పరిశీలిస్తున్నాము.

శ్రీ సి. వి కె రావు :– కాలేజీలు తెరుస్తున్నారు. అప్లికేషన్స్ పెట్టుకోవాలి. ఇంకా ఆలోచన అంటే ఎంత కాలం పడుతుందో. కనుక గవర్నమెంటు తొందరగా నిర్ణయం తీసుకొని ఆ లిమిట్‌ను పెంపడానికి పూనుకుంటరా ?

శ్రీ యం వి. కృష్ణారావు :— జ్యూనియర్ కాలేజీలు ఓపెన్ చేశారు. పెద్ద కాలేజీలు ఓపెన్ చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎంతవరకు చేస్తామో చెప్పలేను కాని తప్పనిసరిగా పరిశీలనలో వుందని చెప్పగలను

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—కేవలం గవర్నమెంట్ ఎన్ జి. వో. లకే అంటున్నారు. ఎన్ జి వోస్ చిల్డ్రన్‌ను డెఫినెట్‌గా ఇర్రిస్పెక్టివ్ ఆఫ్ ఇన్‌కమ్ లిమిట్ ·ఈ స్కాలర్ షిప్స్ వస్తాయా ? సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి

సంవత్సరానికి వంద రూపాయలు ఆదాయం వున్నవారికే ఫండ్స్ చాలడంలేదు అందువల్ల ఆదాయంతో నిమిత్తం లేకుండా ఆల్ ది ఎన్. జి. వోస్ చిల్డ్రన్ విల్ గెట్ ది స్కాలర్ షిప్స్ అని చెప్పగలరా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఆ దృష్టితోనే పరిశీలన చేస్తున్నాము.

శ్రీ సి. వి. కె. రావు :—ఆర్థికంగా బాధ పడుతున్నారు. ఈ సంవత్సరం చూడను అంటే ఎలా ? వారికి మేలు చేసినవారు అవుతారు, ఈ సంవత్సరం చూడండి

శ్రీ యం. వి. కృష్ణారావు :—అదే ఆలోచిస్తున్నాము. చేయగల్గితే ఈ సంవత్సరం చేస్తాము లేకపోతే వచ్చే సంవత్సరం చేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—దొంగ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతున్నది కనుక అలా దొంగ సర్టిఫికెట్స్ ఇచ్చిన వారిని సీవియర్‌గా పనిష్ చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—తప్పనిసరిగా ప్రయత్నిస్తాము.

శ్రీ డి. వెంకటేశం :—ఇప్పుడున్న ధరల పెరుగుదల బట్టి కనీసం 5,000 రూపాయల ఆదాయం వచ్చే వారందకూ ఇది వర్తింపచేయటానికి నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—అందరకూ వర్తింపచేసే విధంగా ఎంతవరకు లిమిట్ పెట్టాలనేది పరిశీలిస్తున్నాము.

### TEMPORARY GRADUATE LIBRARIANS IN GOVERNMENT HIGHER SECONDARY SCHOOLS

779—

* 4097 Q.—Sri V. Srikrishna :—Will the hon. Minister for Education be pleased to state :

(a) the number of Graduate Libiarians appointed by the Director of Public Instruction in the Government Higher Secondary Schools continued on temporary basis ;

(b) the number of years from which they are continuing like that ;

(c) whether there was any decision at any level in 1972 to regularise the services of the ex sting Graduate Librarians with diploma or Certified Course qualifications in addition to their Graduation ; and

(d) if so, whether the Government will at least now regularise the services of these Librarians ?

Sri M. V. Krishna Rao : —(a) Andhra 10, Telangana 14.

(b) They were appointed during the years 1964 to 1971 and they are being continued.

(c) & (d) The Andhra Pradesh Civil Services Joint Council or Teachers in its meeting held on 22 8-72 recommended that the interests of the existing incumbents in the posts of Librarians in the

former Higher Secondary schools (now Govt. Junior Colleges) might be safeguarded and their services regularised by relaxing the rules if necessary framing of the Ad hoc Rules for the posts of Librarians in the former Government Higher Secondary schools (now Government Junior College) and Government High schools is under consideration of Government. As soon as the said rules are issued the regularisation of the services of the Librarians working in the said institutions will be taken up.

9-20 a. m.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈ రూల్సు ఎప్పటికి ఫ్రేం చేస్తారు ? టైము లిమిట్ పెడుతారా ?

శ్రీ యం. వి. కృష్ణారావు : —రూల్సు యిప్పుడు ఫ్రేం చేస్తున్నారు. త్వరలోనే యిస్యూ చేస్తారు.

L. A. Q. Postponed from 22-7-74 to 26-7-74 for further Supplimentaries

S. L. No. 835 [*4238-(V) Q] Allegations against the trustees of Siva Temple at Venkanapalem.

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు .— అధ్యక్షా, నేను 22 వ తేదీని విపులంగా సమాధానము చెప్పినప్పటికి కొన్ని ప్రశ్నలు వేశారు. తిరిగి మళ్లీ మనవి చేస్తాను అని చెప్పాను, చెబుతున్నాను. 100 ఎకరాల భూమి 60 ఎకరాల భూమి ప్రత్యేకంగా వున్నదని చెప్పి వారు వాదించారు. కాని రిటన్‌గా ఎక్కడా లేదు. ఎవరైతే పిటిషన్ పెట్టారో వారి వద్దకు వెళ్లి అఫీసర్లు అడిగారు, వారు, మాకు రెండు నెలలు టైము యిస్తే చెబుతాం అన్నారు, విల్లు వ్రాశారంటున్నారు తప్ప అదిఅన్ రిజిస్టర్డు అది ఎక్కడ వుందోఏమో తెలియదు. నేను ఏమి అనుకుంటున్నానంటే వారునిజంగా వృత్తములుగాబట్టి యీ 16 ఎకరాల భూమి యిచ్చారు గాని అంతా తినివేసి యిది తినివేయడా ? విల్లు దాచుకుని లేక చించివేసి—అందుచేత వారు సవ్యంగా సక్రమంగా జరిపారని నా నమ్మకం. ఇంతకన్నా విపులంగా మనవి చేయనక్కర లేదనుకుంటాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఆ ఎలిగేషన్స్ ఎప్పటిలోగా విచారణ చేయిస్తారు ? ఎవరిని ఎంక్వయిరీకి వేస్తున్నారు ?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—అసిస్టెంటు కమీషనరు ఎంక్వయిరీ చేశారు. డిప్యూటీ కమీషనరును పంపించమని చెప్పాను, వెళ్ళారు వెళ్లితే ఎవరైతే పిటిషను పెట్టారో విధాన సభ్యుడు అని చెప్పారు చూశారా వారే స్టేటుమెంటు యిచ్చారు. మాకు రెండు నెలల టైము యిస్తే దాని భోగట్టా చెబుతామని. అసలు రిజిస్ట్రేషన్ కాగితం లేదు, మున్సబు దగ్గర కరణం దగ్గర వున్నవి సరైనవి కావు అంటున్నారు, 10 (1) లెక్క ప్రకారము చూడడం తప్ప మరొక విధంగా లేదు, అందుచేత వారిని యిదివరకే సస్పెండు చేయడం జరిగింది, వారు హైకోర్టుకు వెళ్లి రిట్ పిటిషన్ పెట్టి స్టే ఆర్డర్సు తెచ్చుకోవడం జరిగింది. అది తేలిన తరువాత గాని ఏమీ చేయడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి వి. కె. రావు :—. ఈ విషయములో మాకు టెలిగ్రామ్సు వచ్చాయి. పిటిషనుదారుల నుండి 60 ఎకరాలు, వంద ఎకరాలు లేవన్నది అసత్యం. ఉన్నవి యివ్వడం జరిగింది. ఆ విషయములో స్పెషల్ ఆఫీసరును పెట్టి విచారణ జరిపించమని కోరండి స్పీకరు గారికి చెప్పండి అని టెలిగ్రామ్సు వచ్చాయి, మీకు కాపీ

వచ్చిందో లేదో తెలియదు, కాని మా అందరికి వచ్చాయి. ఈ విషయములో తమరు ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేయడం మంచిది. మంత్రిగారి యిన్ఫర్మేషన్ సరిగా లేదు. న్యాయం జరుగాలంటే హౌస్ కమిటీని వేయాలి. మంత్రిగారు యీ విషయములో చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—అధ్యక్షా, టెలిగ్రాము అంటున్నారు. టెలిగ్రాము ఎవరు యిచ్చారో తెలియదుగాని వారి పేరుమీద నాకు వచ్చింది. ఆఫీసరు స్టేటుమెంటు యిచ్చారు, చదువుమంటే చదువుతాను. మాకు రెండు నెలల టైము యిస్తే దాని వ్యవహారము పూర్తిచేసి చెబుతామని టెలిగ్రాము నమ్మి ఇలాంటి ప్రశ్నలువేస్తే. కోపంగా మాట్లాడాను. పారిపోయాను అని మీరు చెప్పే అలవాటు తప్పు. నాదిమాత్రం సరైనది అని న్యాయంగా పద్ధతి ప్రకారముగా మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ఆయన వాగ్దానము బాగానేవుంది. టెలిగ్రాం వచ్చింది అంటున్నారు. ఎవరు యిచ్చారో తెలియదు అంటున్నారు, నాకు అర్థముగాదు, పేరు చదువుమనండి. దానిలో ఏమి వుందో హౌస్ ముందు పెట్టడం మంచిది. మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. కాబట్టి దయచేసి ఆజ్ఞాపించండి.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— శ్రీనివాసులురెడ్డిగారు యిక్కడ ఆడిగారు, ఆ ప్రశ్నకు జవాబు పేపర్సులో చదివి ఆయన టెలిగ్రాం యిచ్చివుంటాడు.

శ్రీ సి. వి. కె. రావు :—ప్రజలు అంటే గౌరవంలేదు ... ...మాకు పేచీకోరు మంత్రిని తెచ్చిపెట్టారు. ఆ టెలిగ్రాం చదువుమనండి.

మిస్టర్ స్పీకర్ :—ఆ టెలిగ్రాం వుందా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఇప్పుడులేదు.

శ్రీ సి. వి. కె. రావు :—తనకువస్తే తెచ్చుకోవాలిగదా.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఆయన సంతకముతో స్టేటుమెంటు ఇచ్చిన తరువాత యీ టెలిగ్రాం నమ్మవలసిన అవసరంలేదు అని వదిలివేశాను.

మిస్టర్ స్పీకర్ :—ఎవరు టెలిగ్రాం యిచ్చారు ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—పేపర్సులో చూచి యిచ్చివుంటారు. ఎవరు టెలిగ్రాం యిచ్చారంటే ఏమి చెప్పగలము ?

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆ టెలిగ్రాంలో ఏమివుంది ?

మిస్టర్ స్పీకర్ :—అది మంత్రివర్గ పరిశీలనలో వుంది.

Sri Sagi Suryanarayana Raju :—

Nellore 23 42. Commissioner.

Endowment Department, Hyderabad.

16 Acre Property Venkatayyapalem Temple Incorrect it is 60 Wet and 100 Dry-Appoint Special Officer-Ascertain Truth-Srinivasulu Reddy Correctly Explained Assembly

Speach-Avoid Dinners-Waste of Trust....'' వీరి తాలూకు ఉపన్యాసము వినేగడా వారు టెలిగ్రాం యిచ్చారు. మీదానిలో ఏమైనా వుందా? నాదానిలో ఏమిలేదు. ఎప్పుడో టెలిగ్రాం ఎవరు యిచ్చారో తెలియదుగాని ఆ రోజు మా ఆఫీసర్లు వెళ్ళారు. ఆయన సంతకముతో స్టేటుమెంటు యివ్వడం దానిపైన మరో నలుగురు యితరులు సంతకం పెట్టడం, వారుకూడా మాకు తెలియదు, తెలుసుకొని చెబుతాం అన్న తరువాత వారు రెండు నెలల టైము అడిగారట. విల్లు అన్‌రిజిస్టర్డు అని వారేచెప్పారు. 60 సంవత్సరాల క్రితం వ్రాసింది, అన్‌రిజిస్టర్డు, ఎక్కడ దొరుకుతుంది. దొరికితే చూస్తాము. ఇదివరకే ఆఫీసర్లు వెళ్ళారు వారిమీద యాక్షన్ తీసుకున్నారు, తీసుకోబట్టే వారు హైకోర్టుకు వెళ్ళారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా, దొంగసారా త్రాగి 23, 24వ తేదీలలో ఆరుగురు చనిపోయారని పోలీసు వారి సమాచారము 9 మంది చనిపోయారని మాకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది అది కరెక్టు అని చెప్పడం లేదు. మొదటి రోజున విఠల్‌రెడ్డి అన్‌కాన్‌షెస్‌గా ఉంటే అతనిని హాస్పిటలుకు తీసుకొని వెళ్లగా అక్కడ చనిపోయాడు. మిగిలినవాళ్లు ఇళ్లలో చనిపోయారు. నిన్న ఒక ఆడమనిషి కూడా చనిపోయింది. ఆ తరువాత ఈ లిక్కర్ శాంపిల్సు కెమికల్ ఎగ్జామినేషన్‌కు పంపించాము అన్నారు. ఆ రిపోర్టు ఏమి వచ్చింది? సూర్యాపేటలో జరిగినటువంటి సంఘటన అందరికీ తెలుసు. ఆ కైములో కొంత మంది ఆఫీసర్సును సస్పెండు చేసారు. వారిని తిరిగి రీఇన్‌స్టేట్ చేసారు. రావుసాహెబ్ కృష్ణస్వామి గారి రిపోర్టు ఉన్నది అడల్ట్రేషను విషయంలో దానిని ఎంతవరకు అమలు చేసారు? మంగళగిరిలో కూడా ఇటువంటి సంఘటన జరిగింది. ఇటువంటి సంఘటనలపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటే వీరికి భయం ఉంటుంది. దీనిపైన ఎంత మంది ఎక్సైజు ఆఫీసర్సును సస్పెండు చేసారు. సస్పెండు అయిన వారిని తిరిగి రీఇన్‌స్టేట్ చేస్తూ ఉండడం వల్ల వారికి భయం లేకుండా పోయింది. కల్తీ సారా అమ్ముతున్నవారిని ఎక్కడ శిక్షిస్తున్నారు? పోలీసు డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది. ఇటువంటి సంధర్భాలలో గట్టి చర్యలు తీసుకోవాలని చెబుతూ దీనిపైన ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ బి రామశర్మ :—అధ్యక్షా, కల్తీసారా అనే విషయం గత సంవత్సరం నుంచి మన రాష్ట్రంలో వేధిస్తున్నది. సూర్యాపేటలో సుమారు 100 మంది చనిపోయారు ఈ మధ్యన మంగళగిరిలో కొంత మంది చనిపోయారు నిన్న హకీంపేటలో 6గురు చనిపోయిన వార్తవచ్చింది. ప్రభుత్వం ఒక వైపున కల్తీని అరికడతాము, కల్తీలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేస్తున్నారు కాని ఫలితం లేకుండా పోతున్నది. ఈ విధంగా కల్తీ జరిగి వందలాది మంది ప్రాణాలు బలి అయిపోతున్న సంధర్భంలో ప్రభుత్వం ఈ కల్తీని అరికట్టడానికి ఏమి చేస్తున్నది? ఈ మధ్యన ముఖ్య మంత్రిగారికి కాంట్రాక్టర్సు ఒక మెమోరాండం సబ్‌మిట్ చేసారనే విషయం మన హౌసుముందుకు వచ్చింది.

లంచాల బెడద ఫలితంగా కాంట్రాక్టర్లు [illegible] తీ చేసి అమ్ముతున్నారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? ఇంకముందైనా ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తున్నదా? [illegible] ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల బయట [illegible]లో ఎలాంటి [illegible] ఉంటుంది? కాబట్టి దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమైనా [illegible] ఆలోచిస్తుందో ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, హైదరాబాదులో [illegible] పోలీసు స్టేషనుకు సంబంధించిన ఏరియాలో జరిగిన ఘోరమైన [illegible] డెక్కన్ క్రానికల్ లోను హిందూ పేపరులోను వచ్చింది. [illegible] టెలిఫోన్ వచ్చింది, నిన్న ఉదయం నలుగురు చనిపోయారు [illegible] వీరిని చంపడానికి ప్రభుత్వం, అధికారులు [illegible] అందరూ కలిసికట్టుగా పని చేస్తున్నారా అని అనుకోవలసి [illegible] రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం [illegible] అంటే అధికారులు ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో తెలుస్తున్నది. 2½ కోట్ల రూపాయలు ప్రభుత్వం ఈ లిక్కర్ల మీద [illegible] ప్రజల విషయంలో ఏమాత్రమూ లక్ష్యం చేయడం లేదు. మేము సరైన ఆర్డర్సు ఇచ్చాము, చెప్పాము, వాళ్లందరిని భయపెడుతున్నాము అంటారు [illegible] ఈ చనిపోయిన వారి కుటుంబాల పరిస్థితి ఏం కావాలి అనే సంగతి మాత్రం ఆలోచించడం లేదు. గ్రామాలలో ఇటువంటి దుర్ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. అవి సిటీకి సమీపంలో లేకపోవడంవల్ల వాళ్లు ఆ విషయాలు ఏమీ చెప్పలేక పోతున్నారు. సిటీకి సమీపంగా ఉన్న విషయాలు కాబట్టి ఈ మాత్రం అయినా మన దృష్టికి వస్తున్నాయి. వీటికి త్వరలోనే మళ్లీ ఆక్షన్సు జరుగబోతున్నాయి. ఇకముందైనా ఇలాంటివి జరుగకుండా కఠినమైన నిబంధనలు పెట్టి ఆ ఏరియాకు సంబంధించిన ఆఫీసర్సు సక్రమంగా పని చేసేటట్టు చూడాలి. ఆ ఆఫీసర్సు అశ్రద్ధ చేస్తే దయాదాక్షిణ్యాలు లేకుండా డిస్మిస్ చేయాలి. ఇటువంటి కల్తీ చేసే కాంట్రాక్టర్సును జైళ్లలో పెట్టి శిక్షించాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఏమాత్రమూ ఉదాసీనత వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ విధమైనటువంటి హామీ ఇవ్వాలని, చచ్చిపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారం ప్రభుత్వం కాని కాంట్రాక్టర్సుద్వారా ప్రభుత్వం కాని చెల్లించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, సారా వ్యాపారం పేరుతో ప్రభుత్వం, కాన్ట్రాక్టర్లు చావుల వ్యాపారం చేస్తున్నారు అని చెప్పవలసి వస్తున్నది. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటివరకు పత్రికలలో వచ్చిన ప్రకటనలు చూసినా కొన్ని వందల మంది చనిపోయారు. డబ్బే ప్రధానంగా పెట్టుకున్న ఈ కాన్ట్రాక్టర్లు ఈనాడు ఎక్సైజు డిపార్టుమెంటుతో లాలూచీ [illegible] ఎక్సైజు డిపార్టుమెంటు రెవిన్యూ డిపార్టుమెంటుతో లాలూచీ అయి ప్రజల ప్రాణాలను అపహరించే విధానంగా తెచ్చారు. ఇటువంటి ఇన్ని డెత్సు భారత దేశంలో ఎక్కడా జరుగలేదు. మన పత్రికలలో రిపోర్ట్సు కూడా వచ్చాయి. కాకినాడ నుంచి నాకు రిపోర్టు వచ్చింది. అక్కడ కల్తీసారా త్రాగినందువల్ల ఒక మనిషి చచ్చిపోయాడని రిపోర్టు వచ్చింది.

చచ్చిపోయిన వాళ్లను పరిపాలించడానికా ఉన్నది. ఈ విషయంలో తగినటువంటిచర్య తీసుకోవాలి. ఈ విషయంలో నేను ఒక ఎడ్జెరన్ మెంటు మోషను ఇచ్చాను. తమరు దీనియొక్క సీరియస్‌నెస్‌ను గమనించి డిస్కషన్‌కు అవకాశం ఇవ్వాలి. 341 అంటే ప్రభుత్వం లైటుగా తీసుకొంటున్నది. సూర్యాపేట రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం చర్చించాలి కదా. ప్రజలయొక్క ప్రాణాలను చులకనగా చూస్తున్నది. తమరు మాకే కాకుండా ప్రజలకు కూడా రక్షణ కల్పించే పరిస్థితి ఏర్పడింది. ఇది పార్లమెంటులోకూడా ప్రతిపాదించవచ్చు ప్రభుత్వం ఢిల్లీ తెరిచే పరిస్థితి రావాలి. కాబట్టి అడ్జెరన్ మెంటు మోషనుకు తగిన గడువు ఇచ్చి అందరూ చర్చించడానికి అవకాశం ఇవ్వాలని, దీనిపై ప్రభుత్వం స్టేట్‌మెంటు చేయాలని కోరుతున్నాను.

Sri L Lakshman Das:—Mr, Speaker, Sir, Yamjal is in Medchal taluk in Hyderabad North district. Sri Balaram is the licensee of the arrack shop at Yamjal village. Sri Ramulu is the authorised servant of the licensee of Balaram. The annual minimum guaranteed quantity is 8,318 litres of 16 U. P. upto the end of June, 1974. He has lifted 7,400 litres. On 21-7-74 there was a Banal festival at Yamjal village. It appears that the arrack shop licensee purchased stocks of illicit liquor and methyl liquor and mixed them with 16 U. P arrack supplied by the Government distillery Narayanguda and contaminated liquor was sold to the consumers on 22-7-74. One bottle of contaminated arrack was purchased by the wife of Sri Ramachander of Yamjal village and out of this bottle she sold some quantity to Vittal Reddy, the Malipatel of Yamjal village.

He consumed the contaminated arrack on 23-7-74 in the morning and became ill. He was taken to Gandhi Medical Hospital 9-50 a.m. in the evening at 11 P.M on the same day for treatment. He died at 1.30 A.M. on 24-7-74. Sri Ankepalli Chitraiah also died on 24-7-74 after consuming the liquor from the licensee shop at Emzal. The following three persons of Pattepalli village purchased the contaminated liquor from Jai Hind and died on 24-7-1974 and 25-7-74:

Sri Jarripothula pochaiah, Kularam, Smt. Sankaramma, wife of Sri Kularam. During the enquiry has come to light that Sri Sathulguda of Emzal is also suspected to have died. He was burried. Orders to exhume this body have been obtained by the Police in order to find out the cause of death. The following persons have been taken into custody for interrogation Sri Ramulu, of Emzal, Sri Jai Hind Pothupalli, an unauthorised seller and Dasarath, brother of Ramachandra. It is alleged that Ramachandra supplied 2 litres of Methyl Alcohol to Emzal licensee. He has been traced out by the excise officials. On interrogation of Sri Ramachandra, it is revealed that he purchased Methyl Alcohol from one Sri Anantaiah of Uma Chemicals, Balanagar Industrial Unit. The person who has supplied illicit liquor to the licensed dealer is also being traced out. A case has been registered by the Alwal Police. On receipt of the information about the liquor tragedy, the District Revenue Officer, Hyderabad, Assistant Collector, Hyderabad, Deputy Commissioner of Excise, Hyderabad Excise Superintendent of Hyderabad North and

other Excise Officials rushed to the spot for enquiry. The Collector, Hyderabad has also visited the spot. 20 liters of contaminated liquor and 195 liters of unadulterated arrack was seized from the Emzal Arrack Shop. The Excise Officials have also seized the arrack from the nearby shops in the village. The cause of death appears to be due to the consumption of the arrack adulterated with Methyl Alcohol. Further investigation is in progress.

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, ఇపుడు మంత్రిగారు గవర్నమెంట్ ఆఫీసర్స్ వ్రాసినదే చదివి వినిపించారు. అందులో ఉన్న విషయాలేమిటో మంత్రిగారికికూడ అర్థం కాలేదు. మేము భవిష్యత్‌లో ఇటువంటివి జరగకుండా ఉండాలని, దీని విషయంలో సరైన యాక్షన్ తీసుకోవాలని కోరుతూ చనిపోయినవారి కుటుంబాలకు సహాయం చేయించాలని కోరాము. ఆ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పలేదు. మేము చెప్పిన సూచనలు గురించి చీప్ మినిస్టర్‌గారు ఏదైనా హామీ ఇస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—జిల్లా కలెక్టర్ చనిపోయినవారి కుటుంబాలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇవ్వటం జరిగింది. మీరు చెప్పినది చాలా సీరియస్ మేటర్. మేము అది ఏదో లైట్‌గా అనుకోవటం లేదు. సూర్యాపేట, జగ్గయ్యపేట, మంగళగిరి ఇన్‌స్టెన్సెస్ దృష్ట్యా గవర్నమెంట్ దీనిని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నది. రాబోయే ఆక్షన్ ప్లైమ్‌కు కృష్ణస్వామి రిపోర్టును దృష్టిలో పెట్టుకొని బాటిల్ సిస్టమ్ పెట్టాలా, ఏమిటి, అన్నది తీవ్రంగా ఆలోచిస్తున్నది. గవర్నమెంట్ ఏ మాత్రం అశ్రద్ధ చేయటంలేదని మనవిచేస్తున్నాను

Sri C. V. K. Rao :—On a point of order. Sir under Rule 341 you have asked us to make a statement and we made a statement and the Minister read a particular piece of information which was already prepared, before we can speak out. We have given some information Is it not the duty of the Minister let him read it, I do not prevent him, afterwards, should he not answer the points we raised and then reply. That, they do not do. My request is, under this you have got to give a ruling. Let him read what he wants to read. He has also got to answer the points we raise. Then we have got to appeal to him for some kind of clarification. Therefore, we are a little handicapped Sir.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా. ఇపుడు ఆ కల్తీ సారా ఎవరెవరికి అమ్మారో ఆ లిస్టు తీసుకొని—వారు బ్రతికున్నారా. ఏ పరిస్థితిలో ఉన్నారు అన్నది విచారించకపోతే—అసలు ఎంతమంది చనిపోయరో ఆ సంఖ్య మనకు తెలియకుండా పోతుంది. హిందూ పత్రిక ప్రకారం 6 మంది చనిపోయినట్లు ఉన్నది. మంత్రిగారు ఇచ్చిన సమాచారం ప్రకారం ఐదుమందో, ఆరుమందో అర్థం కానిపరిస్థితి ఉన్నది. ఎంతమంది చనిపోయినారు అన్నది ఖచ్చితంగా మనం తేల్చుకోవలసిన అవసరం ఉన్నది. ఎవరెవరికి అమ్మారు, ఎవరెవరు కొనుక్కొని వెళ్లి త్రాగారు—అన్నది తెలుసుకొంటే...

శ్రీ జె. వెంగళరావు :— ఎవరూ పేర్లు లెక్కలు వ్రాసుకొని త్రాగరు. త్రాగే వారంతా లెక్కలు వ్రాసుకొని త్రాగుతురా? రహస్యంగా త్రాగుతారు. ఎవరెవరు త్రాగుతున్నారో ఆ షాప్‌లో లెక్కలు వ్రాయరు. కలెక్టర్ ఆ గ్రామాలలో టామ్ టామ్ వేయించినారు. త్రాగేవారి పేర్లు, ఆ లిక్కర్ కొనుకొని వెళ్లినవారి పేర్లు షాపులో ఉండవు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనవాసులు రెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అంత తేలిగ్గా ఎవరు త్రాగారో ఆ లెక్కలు ఉంటాయా అని చెబుతారేమిటి? త్రాగుబోతుల పేర్లన్నీ మా లిస్టులో ఉంటాయా అని ముఖమంత్రిగారు తేలిగ్గా తీసుకొనీ చెప్పటం చాలా విచార కరమైన విషయం. ఇంత సీరియస్ ఇన్‌స్టెన్స్‌ను-మా దగ్గర లెక్కలు ఉంటాయా- అని తమాషాగా తీసుకొంటే ఎట్లా?

శ్రీ జె. వెంగళరావు :—తమాషా కాదు. చాలా సీరియస్‌గా గవర్నమెంట్ ఆలోచిస్తున్నది. త్రాగేవారు పేర్లు వ్రాసుకొని త్రాగుతారా అన్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, తమరు చెప్పినట్లు 341 క్రింద ఎక్కువ మంది మేము మాట్లాడటానికి వీలులేదు. మంత్రిగారు ఇక్కడ గౌ. సభ్యులు రెయిజ్ చేసిన పాయింట్స్‌కు రిప్లయి చెప్పకుండా-రాసిన స్టేటుమెంట్ చదివారు. ఆ చనిపోయిన వారి కుటుంబాలకు ఏదైనా కాంపెన్‌సేషన్ ఇచ్చారా అని గౌ. సభ్యులు అడిగారు. దానికి మంత్రిగారు జవాబు చెప్పలేదు. మంత్రిగారు అప్‌టుడేట్ ఇన్ ఫర్మేషన్ కాకుండా అవుట్ డేటెడ్ ఇన్‌ఫర్మేషన్ తీసుకు వచ్చి పెడుతున్నారు. మంత్రిగారు అప్‌టుడేట్ ఇన్‌ఫర్మేషన్ లేటెస్ట్ పొజిషన్ చెప్పాలి. అందుకు మీరు కూడ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే ఇక్కడ కొంత టైమ్ సేవ్ అవుతుంది

మిస్టర్ స్పీకర్ :—దానికి ఇన్‌స్ట్రక్షన్ అక్కరలేదు. Strictly if I am to adhere to the Rules, మీరు ఏదైనా ప్రశ్న వేస్తారు. లేదా కాలెటెన్షన్, రు 341 క్రింద, ముఖ్యమైన అంశం ఏదో చెబుతారు. మంత్రిగారు దానికి జవాబు చెబుతారు. అది మీకు తృప్తి కలుగక పోవచ్చును. మీరు రెయిజ్ చేసిన పాయింట్స్ ఆయన కవర్ చేయకపోచ్చును. లేక ఆయనకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఆయన చెప్ప వచ్చును. "మీరు ఫలానా విధంగా చెప్పండి-లేదా-మీరు చెప్పితీరాలి" అనడానికి మన రూల్సు ప్రకారం—How does this Speaker come into the picture. No. 1. వారు పొరపాటు చెప్పారా? పూర్తిగా చెప్పలేక పోయి నారా? లేక అసమర్థత కనపరచినారా? The entire House has to judge and the outside public also will be watching the Proceedings of the House. They are not questioning till now, even when I made some remarks But if we extend this to the logical conclusion, then you will ask 'I have the right to say, under what Rule Sir, have you the right to pull up, ? I am just pointing out my difficulty.

Sri V. Srikrishna :— I appreciate your difficulty, Sir. 10-00 a.m.
ఇక్కడ రెలవెంట్ క్వశ్చన్, దానికి సంబంధించినది కంపెన్‌సేషన్ అడిగారు. ఇన్ ఫర్మేషన్ లేకపోతే చెప్పమని అడగము, చీఫ్‌మినిష్టర్‌గారు లేచి సమాధానం

చెప్పేదాకా మంత్రిగారు యిక్కడ ... ఆ స్టేట్మెంట్ వచ్చినప్పుడు దీనిలో రెయిజ్ చేసినప్పుడు, అసలు మినిష్టరు ఎక్విప్ చేసుకోవడం, ఏమీ చేసుకోకపోవడం ఏది అయి వస్తే ... చీఫ్ మినిష్టర్‌గారికి తెలిసిన పాయింట్ కన్సర్న్డ్ మినిష్టర్ గారికి తెలిసి ఉండాలి. దానికే చదివివిపోతే ఉపయోగం ఏమి? అన్ని నోట్ చేసుకోవి ఇంఫర్మేషన్ కూడ పే చేశారనే మాట చెప్పి ఉంటే బాగా ఉండేది. మేము రెయిజ్ చేసి అడగడం, చీఫ్‌మినిష్టర్‌గారు చేవడం చెప్పడం యివన్నీ అనవసరంగా ఉంటాయి. మీరు దానిమీద ఇన్‌సిస్టు చేసి చెప్పించడానికి యాల్స్ ప్రొవైడ్ చేయమని అడుకోండి.

శ్రీ సి. వి. కె. రావు :— ఒక రిలవంట్ ఇష్యూ రెయిజ్ చేశాను. దానిమీద రెండు మాటలు చెపుతాను. Now, Sir, the Speaker is the umpire and arbiter of the House and his powers are supreme according to the provisions. Here the Government, as the highest executive, are answerable to the House Government would like to dilly dally and it is our impression also. You know pretty well, number of times you had to pull them up and you have done it, not because you bear any ill-will against them. You are pulling them up in order to see that the House functions because it is a sovereign body And therefore, when once we raise a thing and the Government in one way or the other is trying to escape to answer and trying to mislead, the Speaker as the arbiter has got to give necessary direction There is no doubt that the Speaker has got full powers. All these rules are only to facilitate discussions. Rules are not end in themselves. Inspite of the rules, the Speaker at any moment can waive certain rules and do it Therefore, we request you, you have got to come to the rescue of the opposition. The Government is already empowered with full powers and strength, machinery, police and what not. Here you are the only costodian and as such when once the opposition raises an issue, not that we raise anything, out of ill-will, we raise it in the public interest, a matter of urgent public importance, you are fully empowered. That is my point.

Mr. Speaker :—Let us go to the main point.

శ్రీ యల్. లక్ష్మణదాసు : —అధ్యక్షా, 24వ తేదీన జరిగింది. 25న కూడ ఒక డెత్ జరిగింది. ఇవ్వాళ ఉదయమే నాలుగు మెడికల్ టీమ్స్ పంపించాము. సర్జెన్ వారంతా వెళ్ళారు. ఆ విలేజిలో యింకా యిటువంటివి ఏమైనా ఉన్నాయా; ఎందుకంటే ఒక బాడి బరి అయిపోయింది. ఆ బాడిని హాస్పటల్‌కు పంపించాము. ఎన్ని డెత్స్ ఉన్నాయి. ఏవిధంగా జరిగినాయి. అక్కడ తక్కిన ప్రజలకు ఏమైనా ఎఫెక్టు యిచ్చినదా ? నిన్న యిది వచ్చిన వెంటనే యిప్పుడు వచ్చిన యిన్‌ఫర్మేషన్ యివ్వడం జరిగింది దీనిమీద ఫర్‌దర్ యిన్‌ఫర్మేషన్ వచ్చినప్పుడు హౌస్‌కు యివ్వమని, లేకుంటే దీనిమీద ఏమైనా కావాలని సభ్యులు కోరడం న్యాయం. ఇంకా హెచ్చు డెత్స్ ఉన్నాయి, ఇంకా ఎంతమంది త్రాగి ఉన్నారు. చాల మంది తెలియ జేయకపోవచ్చు. ఇంటిలో చచ్చిపోవచ్చు. ఒక మనిషి చచ్చిపోతే పాతేయడం వల్ల ఈ అనుమానాలన్ని బైటకు వస్తున్నాయి కాబట్టి థరో యిన్‌వెస్టిగేషన్ చేయాలని మెడికల్ టీమ్స్ పంపించడం జరిగింది, కమీషనర్ ఆఫ్ ఎక్సైజ్ కూడ

బయలుదేరి వెళ్ళాడు. ఇవన్నీ జూసిన తరువాత ఫుల్ యిన్‌ఫర్మేషన్ వచ్చిన తరువాత హౌస్‌కు తెలియజేసి వారికి ఎటువంటి సదుపాయాలు చేయాలి. లేకపోతే ఏమైనా కాంపెన్‌సేషన్ యివ్వాలా ఏమి చేయాలి ఆ విషయాలన్నీ అప్పుడు చెప్ప దానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఇప్పుడే మినిస్టరుగారు ఎక్సైజు కమీషనర్ గారు వెళ్లారని చెప్పారు అక్కడ కమీషనర్ లేరు. In Excise Department I am sorry to say there is no Excise Commissioner. రెవెన్యూ బోర్డు మెంబరే దానిని చూస్తున్నారు. ఇక్కడే మినిస్టర్స్ ఈ విధంగా వారి రిపోర్టు యిస్తారు అక్కడ కమీషనర్ లేరనే సంగతి బాగా తెలియాలి మినిస్టర్‌కు. దానికే అన్ని అపకతవకలు జరుగుతున్నాయి. మినిస్టర్స్ ఉండి వారు తెలుసుకోకుండా మాకు యిటువంటి రిపోర్ట్సు యిస్తే ఎట్లా ? అన్ని డిపార్టుమెంట్సుకు కమిషనర్ ఉన్నట్లుగా ఈ డిపార్టుమెంట్‌కు కూడ ఒక కమిషనర్ ఉండాలి. ఇక్కడ నుంచి మనకు చాల పెద్ద ఆదాయం వస్తున్నది. కాబట్టి యిక్కడ కమిషనర్ ఉండాలి. నేను ఒక రిలవెంట్ పాయింట్ తీసుకువచ్చాను. కిల్లర్ లిక్కర్ ఉన్నది దానిని కెమికల్ ఎగ్జామినేషన్‌కు పంపించారా ? దాని రిపోర్టు ఏమి యున్నది ? మినిష్టర్‌గారు చదివినది ఏదో చదువుకొన్నారు. తనకే ఏమి తెలిసినదో మాకు అయితే ఏమి తెలియదు. వింటూనే ఉన్నాము. టైమ్ అంతా వేస్టు అయిపోయింది సూర్యాపేట యిన్సిడెంట్‌లో ఒక కమిటీ వేశారు వన్‌మాన్ కమిటీ. ఆ రిపోర్టు కూడ మాకు యివ్వలేదు. దానిని అమలు పెడుతున్నారా లేదా ? ఇంతమట్టుకు ఎంతమంది ఆఫీసర్స్‌ను ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో సస్పెండ్ చేశారు ? సూర్యాపేట దాని విషయంలో కూడ సస్పెండ్ చేశారు. మళ్లీ రీయిన్‌స్టేట్ చేసేస్తారు. ప్రాణాలు పోయినవి ఏవో పోయినాయి. మనం చాల ఈజీగా తీసుకుంటున్నాము. ఒక ప్రాణాన్ని గురించి వాడు ఏమి చేయడు. ప్రపంచంలో దొంగతనానికి కూడ తయారుగా ఉన్నాడు. ఈ సారా అమ్మినది గవర్నమెంటే గదా ? Government is responsible for this. దాని విషయంలో సరైన రిపోర్టు మాకు యివ్వాలి.

శ్రీ జె. వెంగళరావు :— ఈశ్వరీబాయిగారు చెప్పినట్లుగా రెవెన్యూ బోర్డు మెంబరే కమిషనర్ అఫ్ ఎక్సైజ్. అందువల్ల ఆయన యాక్షన్ తీసుకుంటున్నారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— విషయాలు తెలుసుకొని కూడ సభ్యురాలు ఆ విధంగా మాట్లాడడం న్యాయంకాదు. ఉన్న రిపోర్టు చదివినప్పుడు సరిగా వినకుండా ఈ రిపోర్టు వేస్టు అని చెపుతున్నది. కమిషనర్ రెవెన్యూ బోర్డు మెంబరుగా ఉండవచ్చు. కాని he is a Commissioner of Excise. అనేది స్పష్టంగా ఉంటే ఆయన కాడు అంటే యిదేమి న్యాయం ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కమిషనర్ లేరు. ప్రత్యేకంగా కమిషనర్‌ను వేయాలి.

Mr. Speaker :—Member, he is designated as the Commissioner of Excise. అనుకుంటాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— మెడికల్ ఎనాలిసిస్ చెప్పలేదు.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— మెడికల్ రిపోర్టు యింకా రాలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— వచ్చిన తరువాత మాకు యివ్వమనండి.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— ఫుల్ డిటెయిల్స్ వచ్చాక హౌస్‌కు తెలియ జేసాను.

## ADJOURNMENT MOTION—SCOPE OF

Mr. Speaker:—Now, Sri C.V.K. Rao mentioned that he has given an adjournment motion on this. First of all. I received the adjournment motion only this morning just before my coming to the seat. This matter was brought to my notice yesterday by a motion under 341, which I admitted and took up in the House. No adjournment motion will arise; the motion should not anticipate the matter which has been previously appointed for consideration. That is the rule and practice that is followed in the Lok Sabha also.

I am dealing with the adjournmet motion on the same matter which Mr. C.V.K. Rao gave me this morning. Since this matter has come up even yesterday and it is posted to-day' for discussion, the question of adjournment motion does not arise at this stage, because there is no question anticipating the thing that has already been put on the agenda.

Sri C. V. K. Rao :—I would like to draw your attention to one point. We should also go into the genesis of this. Rule 341 has been introduced as an alternative for zero hour. Previously, there was zero hour and in zero hour any matter can be raised without giving any kind of notice. It is not a discussion. It is only to facilitate a Member....

Mr. Speaker :--What is it that we are doing in practice?

Sri C.V.K. Rao :—That is because you are liberal. But, what is the provision of it. The provision of it is not for discussion.

Mr. Speaker :—Whatever it be, no matter brought in the House under any rule, 341, Call Attention or a question or anything which has already been discussed should form part of an adjournment motion.

10-10 a.m. Sri C. V. K. Rao :—As a matter of fact, a matter of urgent public importance may not be a matter of urgent public importance and it may be only a matter to facilitate the Speaker to give necessary opportunity to the Members to ventilate a particular opinion Any Member can raise any issue and in order to give him an opportunity he can permit the Member. I would also like to draw your attention to the Rules of Procedure in regard to Adjournment Motion.

Mr. Speaker :—You discuss with me in my Chambers and if you convince me, I will certainly see to it.

Sri C.V.K. Rao :—Yes Sir.

## MATTERS UNDER RULE 341

### re : POWER SHORTAGE IN MAHABOOBNAGAR DISTRICT.

Sri S. Jaipal Reddy :—I would like to draw your attention to the acute power shortage in Kalvakurthy in particular and Mahaboobnagar District in general. Power shortage is not peculiar to Mahaboonagar district but so far as the feeders for Mahaboobnagar district from Hyderabad District are concerned, there is something wrong. I do not know what are the exact reasons for the power shortage particulary in my district. Proof of pudding is in the eating. In my Taluk, nurseries have already dried up. Standing crop is on the point of withering away. In my village, during the last season more then 100 electric motors were burnt. Even in regard to the original and required quota allotted, 50% cut is being applied to agricultural sector. I would like to find out from the Minister the reasons for this. Hyderabad City has a vast industrial complex, huge commercial establishments and intensive domestic consumption. There are certain elements in the Electricity Board and certain industrialists are trying to get more power to them. If the Government is prepared to appoint an Enquiry Commission, I am prepared to show specific cases wherein certain commercial establishments like Hotels and Theatres are getting additional power. Theatres are in a position to run 4 shows. As I said earlier, it is not a peculiar problem to Mahaboobnagar District alone. A time has come that for the entire State of Andhra Pradesh, a right order of priorities has to be formulated. If it is felt necessary, power cut in industry should be there to save the standing crops. If proper steps are not taken, farmers in my area in Mahaboobnagar district will be compelled to resort to Satyagraha.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, శ్రీశైలం నుంచి వచ్చేటప్పుడు మహబూబ్ నగర్ జిల్లాలో నున్న అచ్చంపేట, కల్వకుర్తి తాలూకాలు చూసివచ్చాము. కల్వకుర్తిలో ఆగాము కూడా. పంచాయితీ సమితి ప్రెసిడెంటును కూడా కలుసుకున్నాము. మొత్తం మన పవర్ షార్టేజ్ పర్సెంటేజ్ ఎంతవుందో చూస్తే- డిస్ ప్రపోర్షనేట్‌గా ఆ ఏరియాలో కట్ చేశారనే కంప్లైయింట్స్ వున్నాయి. సీడ్ బెడ్స్ వేశారు. కొన్ని చోట్ల క్రాప్ వున్నది. టు అవర్స్ యిస్తున్నారు. అదికూడా వేస్టు అవుతున్నది. బోదెలు త్రవ్వడానికి సరిపోతుంది. కల్వకుర్తి తాలూకాలో, ఆ ఏరియాలో 11 వేల పంప్ సెట్స్—బావులు—వున్నాయి. మొత్తం యీ విధంగా నష్టమైతే, అసలే ఫామిన్ స్ట్రికెన్ ఏరియా, బాక్‌వర్డ్ ఏరియా, యీ కొంస్త కూడా పండకపోతే చాలా అవస్థ అవుతుంది. హార్రిబుల్ సిట్యుయేషన్. ఆ సీడ్‌బెడ్స్‌కు నష్టం జరుగకుండా చేయాలి. అక్కడ పంట పండేట్లు చూడాలి. ఇప్పుడు సినిమాల వారు జనరేటర్స్ కొని పెడుతున్నారు. వారు దాని మెయిన్‌టెనెన్స్ ఎక్కువ అవుతుంది అంటున్నప్పటికి, వారికి వచ్చే దానిలో రాదని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు సమాధానం

చెబుతున్నారు కాబట్టి. అట్లా వచ్చినప్పటికి, వారు జనరేటర్సును వుపయోగించుకుని యీ అగ్రికల్చరల్ పర్పసెస్ కొరకు, ప్రొడక్షన్ ఎక్కువ చేయడానికి దీనిని యిచ్చేటట్లు, మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించి, వారికి హెల్ప్ చేయాలని నేను కోరుతున్నాను.

Sri G. Rajaram :—Mr. Speaker, Sir, the Mahaboobnagar district and a part of Nalgonda District are fed through 132 KV Services Station located at Mahaboobnagar. This Seavice Station gets feeding from Chandrayanagutta Service Station situated in Hyderabad connecting to Nagarjunasagar Service Station through 132 KV Line. Feeders are taking from Mahaboobnagar Service Station and branches are Kalvakurthy, Amangal and Kondamamallareddypalli. But on account of scheduled interruptions and unscheduled interruptions due to generation limitations, supply is normally effected. Supply is normally interruped from 8 to 12 hours on the feeder and there is no total failures in the Kalvakurthy taluk but for scheduled and unscheduled interruptions. Against scheduled quota of 40,000 units a day on the feeder, an average power is in the order of 50,000 to 60,000 units a day throughout the week ending upto 23-7-1974. There have been certain additional intetruptions on account of difficulties in generation which has been resulted in unscheduled interruptions. Even on the worst day i. e. 22-7-1974, supply was ensured for 12 hours on the feeder with 6280 units a day. It is inevitable under the present conditions of power shortage to supply the possible power. The Board is making every effort to improve the situation. But the delay in monsoon has a great limitation on the efforts.

అధ్యక్షా, ఒక విషయం మనవిచేస్తాను. అన్నిటికంటె దుర దృష్టకరమైన విషయం యీ జులై నెలలో అగ్రికల్చర్ లోడ్ దాదాపు నిల్ వుండవలసినది వర్షాపాతం వుంటే. అగ్రికల్చర్ లోడ్ వుండనేవుండదు, 5 పర్సెంట్ 10 పర్సెంట్ వుండేది. వర్షాలు లేక 100 పర్సెంట్ వారు వాడుతుంటే మన జెనరేషన్ పరిస్థితి మనకు తెలుసు అందువల్ల యీ యిబ్బందులు వస్తున్నవి. లేకపోతే లేదు.

Sri S. Jaipal Reddy :—The hon. Minister tried to give a rosy picture. We know better because we are at the receiving end. As I said the proof of pudding is in its eating. We do not know about these difficulties.

10-20 a.m. Will the Minister see that the supply is uninterrupted at least during day time. Secondly will the Minister consider the proposal for applying cut to industries because of the dry spell through which we are passing.

Sri G. Raja Ram:—Sir, the Board has considered various alternatives to augment the supply of power. We will have to take a decision as to where there should be a total cut for the industry–will it be in the interest of the State and the State's economy· There are

continuous process industries and it is not possible to apply cent per-cent cut in the industries. Only industries which are not essential and such others have to be brought under cut. We are taking various steps and we will see how far it is possible that we can.

(Some members rose up)

Mr. Speaker:—I have closed that matter.

STATEMENT (BY MINISTER FOR P.W.D )

re: Power traction of railway line between Vijayawada and Madras

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—వెంకటరావు స్టేటుమెంటు చేస్తానన్నారు.

శ్రీ సి.హెచ్. వెంకటరావు:—విజయవాడ మదరాసు రైల్వే విషయం–సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజరునూ, సదరన్ రైల్వే మేనేజరునూ కాంటాక్టు చేసి నేను మొన్న సమాచారం యిచ్చాను. ఢిల్లీలోని మన స్పెషల్ కమిషనరు రైల్వే బోర్డును కూడా కాంటాక్టు చేసి మెస్సేజ్ పంపించారు. రైల్వే బోర్డు వారుకూడా అటువంటి సమాచారం లేదు. అటువంటి ఆలోచన లేదు అని చెప్పినట్లుగా వచ్చింది 1974-75 బడ్జటు ప్రొవిజన్సు వున్నవి వున్నట్లుగా కంటిన్యూ అవుతాయని చెప్పారు.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker:—Before taking up the Call Attentions, I would like to mention that a request hes been made by the Members. As you know, yesterday the Demands were moved and a large number of them related to three or four Ministries. To-day the request made by the members is that the Non-Official work which we should take up from 11-30 to 1-30 may be utilised for the discussion of the demands upto 1 30 p.m. I hope the House is in favour of this.

శ్రీ వి జనార్ధనరెడ్డి (కమలాపుర్):—అనధికారదినం ఉన్నదే వారానికొక్క రోజు అది కూడా ఫోర్లో అయితే ఎట్లా ?

Mr. Speaker:—That is left to you.

Smt. J. Eswari Bai:—Only one day for non-official day, that too from 11-30 to 1-30. Why should we forego?

Mr. Speaker:—You should forego for this reason. Non-official days will come on every Friday. Demands for discussion won't come till the next Budget (Laughter)

Sri A. Sreeramulu:—We entirely agree with the suggestion. Some 7 or 8 important Demands were put up yesterday Many members have given their names but they did not get the opportunity to speak yesterday and it is obsolutely essential that this house should get full opportunity to discuss these demands. We can have the no-official day next Friday.

Sri C.V.K. Rao:—What I feel is, and as you also observed. Non-Official day does not come every day. It is a prerogative particularly of the Oppsition, and some members should have got the liberty on the side of the Ruling Party who give certain notices of matters like Bills and all that. If that is lost, the significance would be lost. Therefore the question is we have to gain time. We can accommodate

both. I would suggest that some of the Bills to be discussed may be put off and the introduction of the new Bill can be done and the Resolution can be moved and then the rest of the besiness can be taken up.

Mr. Speaker:—I don't understand what you point out.

Sri C.V.K. Rao:—There are certain Non-official Bills Resolutions are also there. They can be introduced or moved, and discussion can be left.

Mr. Speaker:—Then we have to interrupt the discussion and then again resume and all that.

శ్రీ సి. వి. కె. రావు: — తీర్మానాలు యింట్రడ్యూస్ చేసాము. డిస్కషను ఉండదు.

Mr. Speaker:—If that is so I will close the discution on Demands by 1-15 p. m. Then we will have 10 Minutes before we adjourn instead of interrupting now. If you so desire, at the end, I will allow. I hope the House agrees for this change.

Sri V. Sreekrishna :—I have consulted all the members yesterday. I don't know whether my information is wrong. If they raise the point here, who have accepted yesterday, it is very difficult for me and they should not raise it.

Mr. Speaker :—It is for the convenience of the House and to facilitate the members also to participate in the discussion, a request is made and I am mentioning that to the House. It is a healthy convention also. After all, you are not losing non-official day or anything. As requested, we will introduce them and take up discussion next time.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఛైరు నుంచి రిక్వెస్టు చేస్తున్నారు కాబట్టి మేము ఒప్పుకొంటున్నాము.

Sri A. Sreeramulu :—We discussed yesterday and we came to a certain agreement and it is absolutely essential that we stick on to our own commitments and agreements. Otherwise, it is difficult either for Mr. Srikrishna or for us. In regard to the business of the House there should be some standard. This discution can go on. It is unanimous opinion of all the groups.

Mr. Speaker :—Now the discussion will be upto 1-30. Then I will call the Ministers to reply. They will try to close 10 minutes before 1-30. Then I will allow for the introduction.

Sri C. V. K. Rao :—Resolutions also.

Mr. Speaker :—Whatever it may be.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### (i) re: Appointment of Conductors in R. T. C.

శ్రీ ఎం. ఒంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, ఇటీవల ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. వారు ఒక ఉత్తరువు యిచ్చారు. కండక్టర్సు ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థులకు ఉండవలసిన అర్హతలు ఎస్. ఎస్. సి., ఎస్. ఎస్. ఎల్. సి, హెచ్, ఎస్. సి. లేక

దానితో సమానమైన యితర విద్యార్హతలు కలిగి అందులో 55 పర్సెంటు మార్కులు వచ్చి ఉండాలి. అటువంటివారికి మాత్రమే కండక్టరు ఉద్యోగాలు యివ్వబడతాయి. అని జనవరి 20వ తేదీ, 1974 నుంచి అమలులోకి వచ్చేటట్లుగా ఆ ఉత్తరువు వేశారు. ఈ ఉత్తరువు రాకముందు వున్న పరిస్థితి ఏమంటే-8 వ తరగతిలో ఉత్తీర్ణత సరిపోతుందని, కండక్టరు ట్రైనింగు పొంది లైసెన్సు తీసుకొని ఉండాలని వున్నది. 1968 అంతకుపూర్వం నుంచీ కూడా యీ విధంగా ఎనిమిదవ తరగతి, తొమ్మిదవ తరగతి, హెచ్. ఎస్. సి. వంటివి చదివి ట్రైనింగు పొంది కండక్టర్సు లైసెన్సు తీసుకొని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో రిజిష్టరైన కాండిడేట్సు కొన్ని వేలమంది ఉన్నారు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో యిప్పటివరకూ సీనియారిటీ ప్రకారం కాల్స్ పంపించకుండా ఎవరు డబ్బు యిస్తే వారిని పంపించడం-ఎప్పాయింటు చేసేవారికి, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీవారికి ఎగ్రిమెంట్సు వుండడం మూలంగా-68వ సంవత్సరం నుంచి కూడా కండక్టర్సు లైసెన్సు పొందిన అభ్యర్థులు రిజిష్టరై ఉన్నారు. కానీ వారంతా యీ క్రొత్త ఆర్డరు ప్రకారం అనర్హులై పోతారు. అందు వల్ల నా విజ్ఞప్తి ఏమంటే-ఈ ఉత్తరువుకు ముందు అమలులో వున్న రూల్సు ప్రకారం ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో నమోదు అయివున్నవారందరికి మొట్టమొదట ఉద్యోగాలు యివ్వాలి. తరువాత యీనాటినుంచి క్రొత్తగా యివ్వబోయేవారికి ప్రభుత్వానికి యిష్టం వచ్చిన రూల్సు పెట్టుకోవచ్చు. ఈ సందర్భంలో మంత్రిగారు యింకొక విషయం కూడ గమనించాలి. అసలు యీ పరీక్షలలో 55 పర్సెంటు మార్కులు వచ్చేవారు మన రాష్ట్రంలో వున్నారా ? ఉస్మానియా యూనివర్సిటీవారు గ్రాడ్యుయేషన్ పాసైనవారికి-పోస్టు గ్రాడ్యుయేటు ఎంట్రెన్సు ఎగ్జామినేషనుకే 45 పర్సెంటు మార్కులంటె ఎక్కువ పెట్టడం లేదు అటువంటప్పుడు పొమ్మనలేక పొగపెట్టినట్లున్నది యీ ఉత్తరువు. 54 పర్సెంటు మార్కులు రావాలంటే ఒకరిద్దరి కంటే ఎక్కువమంది ఉండరు. ఉద్యోగాలివ్వదలచుకోలేక, యిచ్చే అవకాశం లేక యిట్లా చేస్తే యిది పెట్టకుండా నాకుపాపం, తినకుంటే నీకు పాపం అన్నట్లుగా వున్నది. ఇది దారుణమైన విషయం ఇప్పుడు లైసెన్సులుపొంది ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో రిజిష్టరై వున్నవారికి ఉద్యోగాలిచ్చి, కావాలంటే క్రొత్తవారికి రూల్సు మార్చుకుంటే పరవాలేదు. అట్లా మార్చినప్పుడు కూడా 55 పర్సెంటు మార్కులు కావాలంటే దారుణం అవుతుంది. దీనిని కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు :- అధ్యక్షా, కార్పొరేషన్‌లో ఉద్యోగాలకు ఉన్నత స్థాయి వ్యక్తులను సంపాదించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ ప్రస్తుతం ఉన్న ఉద్యోగ అర్హతలను పరిశీలించి, అవసరమైన మార్పులను సూచించేందుకు బోర్డు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ చేసిన సిఫారసులను అనుసరించి, కార్పొరేషన్, ఫిబ్రవరి, 1974 లో కండక్టరు ఉద్యోగానికి కావలసిన అర్హతలను మార్చింది. కార్పొరేషన్ ఎస్. ఎస్. సి. పరీక్షలో కాని అందుకు సమానమైన ఇతర పరీక్షలలో కాని కనీసం 55 శాతం మార్కులతో అభ్యర్థులు ఉత్తీర్ణులై ఉండాలని నిర్ణయించింది. ఐతే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన అభ్యర్థులకు మాత్రం వారికి ప్రత్యేకించిన కోటా ఖాళీలమేరకు

మాత్రం 45 శాతం మార్కులు ఉంటే చాలని కూడా కార్పొరేషన్ నిర్ణయించింది. ఇందువల్ల ఈ అభ్యర్థులకు అవసరమైన రక్షణను కార్పొరేషను కలిగించింది. విద్యార్హతను పెంచినందువల్ల కండక్టరు లైసెన్సు పొందిన వారికి కార్పొరేషన్‌లో కండక్టర్లుగా నియమింపబడే అవకాశం పూర్తిగా పోయిందనడం వాస్తవం కాదు. కేవలం కండక్టరు లైసెన్సు ఉన్నంతమాత్రంచేత కార్పొరేషనులో కండక్టరుగా నియమింపబడే హక్కు రాదు దానితోపాటు కార్పొరేషన్ నిర్ణయించిన విద్యార్హతలు కూడా అభ్యర్థులు కలిగి ఉండాలి. కార్పొరేషన్ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ. తన అవసరములకు అనుగుణమైన ఉద్యోగ అర్హతలను నిర్ణయించేందుకు, ఆ అర్హతలు కలిగిన వారిని నియమించేందుకు స్వేచ్ఛ. అధికారం, కార్పొరేషన్‌కు ఉండడం అవసరం. అందుచేత ఇప్పుడున్న విద్యాప్రమాణాలను తగ్గించవలసిన అవసరం లేదు. అధ్యక్షా, ఓంకార్‌గారు 55 శాతం మార్కులు వచ్చినవారు చాలా తక్కువ అని
10.30 a.m. అన్నారు. ఒక పోస్టు ఉంటే 10, 15 మంది ఇంటర్‌వ్యూలకు వస్తున్నారు. ఈ నియమం ఏర్పాటుచేసిన తరువాత రెండు చోట్ల ఇంటర్‌వ్యూ పెట్టడం జరిగింది. అభ్యర్థులు చాలమంది వస్తున్నారు.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఆర్. టి. సి. స్వతంత్ర ప్రతిపత్తి కల సంస్థ కావచ్చును. కాని మంత్రిగారు చెప్పిన దానిలో ఒక అవాస్తవికమైన విషయం చెప్పారు. ఈ ఆర్డరు ఇదివరకే రిజిస్టర్ చేసుకొన్న అభ్యర్థుల ప్రయోజనాలను దెబ్బ తీయదనే రీతిగా మంత్రిగారు చెప్పారు. అది తప్పు. ఈ క్రొత్త ఉత్తరువు అందరికి వర్తిస్తుంది. వీరందరూ అనర్హులు అవుతారు. కండక్టరు లైసెన్స్ అనేది కండక్టరు కావలసినవాడు విధిగా తీసుకోవలసిన చర్య. ఆ అవకాశం 8వ తరగతి పాసైన వారికి యిచ్చారు. ఆ ప్రకారం లైసెన్స్ తీసుకుని రిజిస్టర్ చేసుకున్నారు. వారికి గ్యారంటీ లేకుండా, వారి హక్కులను భంగపరచే క్రొత్త నిర్ణయానికి మినహాయింపు ఖచ్చితంగా చేసి సూచనలు ఇవ్వండి. ఏ ఉద్యోగానికైనా సీనియార్టీ కూడా చూస్తారుకదా. విద్యార్హతలు, ఓరల్ టెస్టుతో వీటితోబాటుగా. 1968 నుంచి ఉన్న వారని చెబుతున్నాను. పేర్లు కూడా నా వద్ద ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:—వారికి ఉద్యోగం ఇవ్వలేము కదా. లైసెన్స్ మాత్రం పొందారు.

శ్రీ ఎమ్. ఓంకార్:—ఉద్యోగం పొందడానికి ఉండవలసిన అర్హతలలో ఒక అర్హత కండక్టరు లైసెన్స్ పొంది ఉండడం. అది చాలా చిక్కులతో కూడినది. ట్రైనింగ్ మాత్రమే కాకుండా వందల డబ్బులు ఖర్చు చేసి తెచ్చుకొన్నది. వారు చాలా ఆశతో ఉన్నారు.

శ్రీ జె. చొక్కారావు:— కార్పొరేషన్ తన ఉద్యోగులకు ఏ క్వాలిఫికేషన్ ఉండాలి, ఏ స్థాయిలో ఉండాలి అనేది నిర్ణయం చేసుకుంటుంది. నియమాలలో 8వ తరగతి అని ఉన్నా, రెండు సంవత్సరాలుగా హెచ్. ఎస్. సి. పాసైన వారే కండక్టర్లుగా వస్తున్నారు.

మిష్టర్ స్పీకర్:— అది కాదు వాయంటు. ఇదివరకే లైసెన్సు పొందినవారు కదా. ఇప్పుడు ఈ క్వాలిఫికేషన్సు మార్చి వారిని ఎందుకు బార్ చేస్తున్నారు అని.

శ్రీ. జె. చొక్కారావు: – ఈ క్వాలిఫికేషను ఉండి లైసెన్స్ పొందిన వారికి ఇంటర్వ్యూ వస్తుంది.

మిష్టర్ స్పీకర్ :— ఏ క్వాలిఫికేషన్ ?

శ్రీ జె. చొక్కారావు :— ఎస్. ఎస్. సి. అంతకంటె తక్కువ వారు లైసెన్సు పొందవచ్చును. అందులో కష్టాలున్నాయని వారే చెబుతున్నారు. లైసెన్సుతో బాటు ఈ క్వాలిఫికేషన్ కూడా ఉండాలి. ఉద్యోగ నియామకాలలో అక్రమాలు జరుగకుండా స్టాండర్డు క్వాలిఫికేషన్ పెట్టి ఇంటర్వ్యూ చేసి సరైన వారికి సెలక్షన్ జరగాలి.

మిష్టర్ స్పీకర్ :— వారు ఇదివరకే లైసెన్సు పొందారు. సెలక్షన్ చేసుకునే అధికారం మీకు ఉంది కదా. సెలక్షన్‌కు అపియర్ కావడానికి కూడా వారిని అనర్హులుగా ఎందుకు చేస్తారు ? ఇదివరకే పాట్లు పడి తెచ్చుకున్నారు. ఇకముందు తెచ్చుకోలేరు. ఇప్పుడున్నంతవరకు సెలక్షన్‌కు రావడానికి పర్మిషన్ ఇచ్చి సెలక్షన్‌లో మీ ఇష్టం వచ్చినట్లు చేయండి. ఎక్కువ మార్కులు వచ్చినవారు టెస్ట్ బాగా ఆన్సర్ చేయవచ్చును.

శ్రీ జె. చొక్కారావు : – ఉద్యోగాలు లేనప్పుడు అంత కష్టతరమైన లైసెన్సు పొందడం ఎందుకు ? వారికి ఆశ ఎందుకు ఉండాలి ? మరే ఇతర ఉద్యోగానికైనా వారు పోవచ్చును. కార్పొరేషన్ ఈ నియమాలు పెట్టింది. వారిని ప్రయివేటు ఆపరేటర్లు తీసుకోవచ్చును. ఒక సందర్భంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి వారు కండక్టరు లైసెన్సు పొందిన వారినే ఎందుకు పిలుస్తారని ఆక్షేపణ చేసారు. కార్పొరేషన్ రెండు సంవత్సరాలు ఆలోచించి ఒక సబ్ కమిటీని వేసి అంతా పరిశీలన చేసిన తరువాత నిర్ణయం తీసుకోడం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్ :— మేము అడుగవలసింది మా సౌలభ్యం కోసం తమరు అడిగారు.

మిష్టర్ స్పీకర్ :— అడిగినా ఒప్పుకొనలేదు కదా.

శ్రీ ఎమ్. ఓంకార్ :— క్రొత్తగా వచ్చే వారి సంగతి ఎట్లా ఉన్నా, ఇదివరకు రిజిష్టర్ చేసుకున్న వారి గతి ఏమిటి ? ఇదివరకు ఉన్న నియమాల ప్రకారం తీసుకుంటారా ? కొన్ని వేలమంది ఉన్నారు.

శ్రీ జె. చొక్కారావు :— ఎందుకు ఉన్నారు ?

శ్రీ ఎమ్. ఓంకార్ :— అదేమి మాట ? దేశంలో ఎందుకు పుట్టాలి అన్నట్లు ఉంది. ఉద్యోగం కొరకు. ఎన్నికల సమయంలో ప్రతి వోటరుకు ఉద్యోగం ఇస్తామని అన్నారు కదా.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :— 55 శాతం కంటె ఎక్కువ వచ్చిన ఎస్.ఎస్. సి. వారు దీనికి రారు.

మిస్టర్ స్పీకర్ :— ఆ పాయింట్ వచ్చేసింది. 55 శాతం పెట్టినా చాలా మంది, కావలసిన దానికంటె ఎక్కువమంది. వస్తున్నారని అంటున్నారు.

శ్రీ బి. ఎల్లారెడ్డి :— ఎట్లా అంటున్నారో తెలియదు కాని కండక్టరు ఉద్యోగానికి రానేరారు. పై చదువులకు పోతారు, టెక్నికల్ చదువులకు పోతారు. 55 శాతం కంటె తక్కువ వచ్చినవారు ఏమి కావాలి? వారిని ఎందుకు పాస్ చేశారు. దీనికి కూడా పనికిరాకపోతే? 55 శాతమని కాకుండా పాసైతే చాలునని పెట్టండి.

(ii) *re*: SUPER SPECIALISTS POSTS.

10.40 a.m. శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, ఇది రూల్సు, రూల్సు, రూల్సు అని చెబుతున్నటువంటి ప్రభుత్వం రూల్సుకు విరుద్ధముగా ప్రవర్తించిన వ్యవహారానికి సంబంధించినటువంటిది. ఎం. బి. బి. ఎస్ పాసైన తరువాత మూడు సంవత్సరాలు శిక్షణ పొంది ఎం. ఎస్. ఎం. డి. డిగ్రీలు పొందిన తరువాత మళ్లా రెండు సంవత్సరాలు ట్రయినింగు పొందిన తరువాత సూపర్ స్పెషలిస్టుగా పరిగణించబడతాడు. వారిని గురించి ప్రభుత్వం చాలా నిరాదరణ చూపుతున్నది. ఆ విషయంలో డాక్టర్సు ఆరోగ్యశాఖ మంత్రిగారికి మెమొరాండం సమర్పించుకున్నారు. దాని గురించి ఏమంటారో తెలియదు కాని వారి డిమాండ్సు ఇక్కడ పెట్టే సందర్భంలో తమద్వారా ఆ డిమాండు కాపీ అదే శాఖకు ఇంకొక కాపీ కూడా తమ ద్వారా మంత్రిగారికి అందచేయడం కూడా జరిగింది. మొత్తం మీద మనరాష్ట్రంలో యిప్పుడు యిలాంటి సూపర్ స్పెషలిస్టు 27 మంది ఉన్నారు. అయితే వారు ప్రత్యేకంగా శిక్షణ పొందిన వారిని ప్రభుత్వం జి.ఓ. 1306 అనుసరించి వారికి ప్రమోషన్సు యివ్వకుండా వారి జి ఓ.కు విరుద్ధముగా కొందరికి ప్రమోషన్సు యిచ్చారు, థొరాసిక్ సర్జరీ, పెడియాట్రిక్ సర్జరీ, న్యూరో జెనిటో సర్జరీ అనే వాటికి సూపర్ స్పెషలిస్టులు ఉన్నారు. ఉన్నప్పటికీ ప్రమోషన్సు యివ్వకుండా జనరల్ హాస్పిటల్స్‌లో ఉన్నవారిని వారు అమెరికా ఇంగ్లండు వెళ్ళి వచ్చినంత మాత్రంచేత, 9 నెలలో సంవత్సరమో వెళ్ళి రావడంవల్ల వారి మామగారు, తండ్రులు పెద్దపొజిషన్‌లో ఉన్నందువల్ల డి.ఎం.ఎస్. మంత్రులు వారికి అవకాశాలు యిచ్చి, కష్టపడి చదివిన వారిని శిక్షణ పొందిన వారిని నెగ్లెటు చేసి నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు. రూల్సు అన్నీ చెబుతున్నటువంటి ప్రభుత్వమే తమ రూలు జి. ఓ. 1306 డేటెడ్ 14–5–68 అనుసరించి దానిని సక్రమంగా అమలు పెట్టవలసినదని మాత్రం కోరుతున్నాను. జి.ఓ. 1830 డేటెడ్ 22-11–71 లో అమెండుమెంటు తెచ్చారు. తెచ్చిన దానిని అంగీకరిస్తూ ఆ రకంగా అమలుపరిస్తే చాలు. రూల్సుకు విరుద్ధముగా పోము, అనుసరించి చేస్తామంటున్నారు. అదే రూల్సు ప్రకారం చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ విధముగా నిర్దాక్షిణ్యంగా చూడడంవల్ల ఇప్పటికి మన రాష్ట్రానికి తీరని నష్టం ఏర్పడింది అయిదారుగురు సూపర్ స్పెషలిస్టులు మన రాష్ట్రాన్ని దేశాన్ని వదలి వెళ్ళిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. కొందరు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి అక్కడ ఉద్యోగాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కొక్క డాక్టరు మీద మనం ప్రజల డబ్బు 15 లక్షలు ఖర్చు పెడుతున్నాం. మళ్లా ప్రత్యేక శిక్షణ పొందడానికి కొంత డబ్బు ఖర్చవుతుంది. సక్రమంగా ప్రమోషను ఇవ్వకపోవడం ద్వారా విసిగి వేసారి వెళ్ళడం జరుగుతుంది.

అటువంటి దుస్థితి కలుగచేయకుండా ఇక్కడనే ప్రజలకోసం ఉపచారం చేయించుకోవలసిందవి కోరుతున్నాను. ఆ స్పెషలిస్టులు ఇక్కడ సక్రమంగా వేయని కారణాన వేలూరు, మదరాసు, బొంబాయి పోవలసిన పరిస్థితి ఏర్పడింది. మంత్రులకు శక్రటరీలకు అలాంటివారికి జబ్బులు వస్తే అక్కడకు వెళ్ళి చేయించుకోడానికి వీలౌతుంది కాని సామాన్య ప్రజలకు వస్తే వెళ్ళి చేయించుకోడం చాలా కష్టం. సూపర్ స్పెషలిస్టులు ఉండగా వారికి సరియైన చార్జీ యిచ్చి ప్రమోషన్సు ఇచ్చి సక్రమంగా నడిపించాలి. మోమోటాలకు అవకాశం ఇచ్చి కొందరిని సంతృప్తిపరచడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని ఉదాహరణలు సభ వారి దృష్టికి తెస్తున్నాను. కర్నూలులో కార్డియాలజీ, థొరాక్స్ సర్జరీ, ఈ రెండింటికి సూపర్ స్పెషలిస్టులు కాని వారిని వేశారు. వైజాగులో కార్డియాలిజీలో అలాగే ఉంచారు, వరంగల్లులో న్యూరో సర్జన్‌ను అలాగే ఉంచారు. ఉస్మానియాలో నలుగురిని ఉంచారు. క్వాలిఫైడ్ హోండర్సుకు ప్రమోషన్సు యివ్వకుండా అన్-క్వాలిఫైడ్ మనుష్యులకు ఈ విధముగా ఇచ్చి నష్టం చేయడం న్యాయం కాదు ఈ విషయములో మీరు ఏ జి. ఓ. లను ఇస్యూ చేశారో వాటి ప్రకారం అమలు చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతూ స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను.

Sri Ch. Parasurama Naidu :—Sir, without making any incenuation, I just want to bring to the notice of the Hon'ble Minister that there is a failure in implementing the very G. O. which the Government has issued. They have prescribed qualifications for the purpose of promotion of these Medical Teachers. Clause 2 of the G. O. 1306 dated 14-5-1968 clearly prescribes experience in a Medical College recognised for a period of not less than 3 years after obtaining Post Graduate qualification or must possess teaching experience for a period not exceeding 5 years of which atleast 2 years should be for Postgraduates.

(2) Preference should be given to those who satisfy the condition (2) (a).

What is meant by special is also defined Sir, specially trained—the subject for which the provision is created. So the grievance of these people to be considered. They are appointing persons who are merely Postgraduates having teaching experience, for a period of 3 years and 2 years subsequent postgraduate course. But they have ignored what is laid down in the note "preference will be given to those who satisfied the conditions in 2 (a)." Similarly there are persons available who satisfied the conditions in 2 (a).

They shall be given preference.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఎ. జీ. ఓ. అయినా సరే ప్రభుత్వం ఏ విధముగా చేయదలచుకుంటే ఆ విధముగా చేసుకోడానికి అనుకూలాలుంటాయి. ఆ విధముగా కాకుండా జి. ఓ. ఉద్దేశ్యం ఏమిటి, ఏ విధముగా యింప్లిమెంటు చేయాలనే ధోరణిలో పోవాలి గాని ఏ సెంటెన్సు అనుకూలంగా ఉందో దానిని యిన్‌వోక్ చేసుకొనడానికి ప్రయత్నం చేస్తే సమంజసం కాదు. సూపర్ స్పెషలిస్టుల విషయంలో పోస్టు గ్రాడ్యుయేట్సు అయిన తరువాత యితర రాష్ట్రాలకు పోయి, ఎం. సి. హెచ్, డి. ఎం. చదువుకుని వచ్చారు. అనేక కష్టాలకు ఓర్చి ఎం.సి.హెచ్. డి. ఎం. అయిన తరువాత యితర రాష్ట్రాలకు పోయి వచ్చిన తరువాత వారికి

యిన్‌సెంటివ్స్ క్రియేట్ చేయడంలేదు. ఇగ్నోర్ చేశారు అడుగుతున్నారు. ఈ విధముగా చేయడంవల్ల [illegible] ప్రాబ్లంలో ఉండిపోయినారు ప్రభుత్వ సర్వీసును వదులుకోవడానికి [illegible] ప్రభుత్వం ప్రోత్సహించడం లేదు కనుక సూపర్ స్పెషలిస్టులు ప్రభుత్వ సర్వీసు నుంచి వదులుకోవడం అంటే ప్రభుత్వం [illegible] యిబ్బంది [illegible] జరుగుతుందనే విషయం విస్మరించకూడదు. [illegible] ప్రమోటు చేసి యివ్వవలసిన అవసరం ఉంది [illegible] అయినా సరే వీరి స్థానాలు వీరికి యివ్వడం [illegible] ప్రకటన చేయాలని కోరుతున్నాను

శ్రీ పి జనార్ధనరెడ్డి —అధ్యక్షా [illegible] పోస్టులు [illegible] ప్రదేశ్‌లో గేస్ట్రో ఎంటెరిటీసుకి కూడా క్రియేటు చేయడం [illegible] డిపార్టుమెంట్ మాత్రం ఉండాలి [illegible] చేయలేదు [illegible] లేక కాదు గవర్నమెంటు [illegible] పోస్టు చేయడంలేదు. అట్లానే మెడికల్ కాలేజీలు ఉన్నాయి [illegible] హాస్పటల్సులో స్పెషలిస్టులను ప్రకటన చేసి చేయడం [illegible] సంఖ్యలో నేర్చుకోవాలి. మెడికల్ కాలేజీలున్న చోట [illegible] ఫిల్ అప్ చేయాలని నా ఉద్దేశ్యం.

Sri K. Rajamallu: As already stated in my note on the demands for grants for Medical and Health Services, 1974 75, the intention of the Government is that by the end of the 5th Plan we should have in each of the three regions, Telangana, Rayalaseema and Circars at least one Hospital of a standard which is adequate to take care of even the complicated cases. With this object in view, the Government propose to set up in the city of Hyderabad a number of major hospitals which will be equipped to give specialist treatment in specified fields of Medicine like Orthopaedic, Cardiac and Neuro-Surgery etc. For this purpose an amount of Rs. 1 00 crore is being allotted from out of the special financial assistance by the Government of India to the State In the other two regions it is proposed to take up the improvement of King George Hospital, Visakhapatnam and the Government General Hospital, Kurnool so that these Hospitals can be brought on par with teaching Hospitals in other major cities of India with all the specialities required for the purpose. గౌరవ సభ్యులు చెప్పినట్లు సూపర్ స్పెషలిస్టులు ఏ పద్ధతుల్లో వుండాలో అట్లా వుండలేకపోయారనే దానికి గతములో అనేక కారణాలు చెప్పబడినవి అయినప్పటికి ఎంతో మంది ఫారిన్ పోతున్నారనేది నిజము కాదు. మేము పోనివ్వడము లేదు. యమ్.బి.బి.యస్. పాస్ అయినవారు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు గురించి చాలమంది పోవడానికి ప్రయత్నము చేస్తున్నారు వారికి అనుమతి యిస్తున్నాము సూపర్ స్పెషలిస్టులు పోతూవుంటే స్టేటులోనే [illegible] హాస్పిటల్సుని ఇంకా ఇంప్రూవ్ చేయబోతున్నామని, జిల్లా హాస్పిటల్సుని ఇంప్రూవ్ చేయబోతున్నామని చెప్ప బలరంతాన ఆపినప్పటికీ పోవడము జరుగుతున్నది [illegible] కొన్ని పేర్లు చెబుతాను. స్పెషలిస్టులు ఎంత మంది అయితే వున్నారో వారికి అన్ని బ్రాంచెస్‌కి

సంబంధించిన వారికి ఉద్యోగాలు ఇప్పుడు వున్నవి డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్స్‌లో ఆర్డినరీ యమ్.బి.బి.యస్. లను వేయడము లేదు. పోస్టు గ్రాడ్యుయేట్స్ వున్నారు కాబట్టి అన్ని బ్రాంచెస్‌కి సంబంధించిన వారు వున్నారు కాబట్టి వారికి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో వేయబోతున్నాము 5వ ప్లాను మొదటి సంవత్సరంలో ఎక్కడైతే అప్‌గ్రేడ్ చేస్తున్నామో అక్కడ స్పెషలిస్టులను వేయబోతున్నాము. ఉద్యోగాలకు కొరత లేదు. ఆలస్యము ఎందుకు అయినదనే దానికి పదే పదే చెప్పడం జరుగుతున్నది. 6 సూత్రాల పథకము సందర్భములో ఆగడము అయినది. I am prepared to fill up almost all the posts in the State, but that is coming in my way. I have taken care to see that all the specialists are given proper postings.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, పిడుగుకు బియ్యానికి ఒకటే మంత్రము అన్నట్లు 6 సూత్రాల పథకమును అమలుపరిచేది లేదు, అయ్యేది లేదు. 257 మంది డాక్టర్సు వారి దగ్గర వున్నారు. వీరిని అడ్జస్టు చేయడానికి 6 సూత్రాల పథకము అడ్డము వచ్చినదంటే చాల కష్టము. ఇప్పుడున్న ఆర్డరు ప్రకారము న్యాయము చేయాలంటున్నాము. క్వాలిఫైడ్ హేండ్స్ వుండగా అన్‌క్వాలిఫైడ్ హేండ్స్‌ని పెట్టారు. వారిని ప్రక్కకు పెట్టి క్వాలిఫైడ్ హేండ్స్‌ని పెట్టడానికి 6 సూత్రాల పథకము అడ్డము వచ్చినట్లు చెబుతున్నారు. ఏమి అడ్డము వచ్చినదో చెబుతారా ?

శ్రీ కె రాజమల్లు :—గతములో సూపర్ స్పెషలిస్టులు వుండగా అన్ క్వాలిఫైడ్ వారిని వేయడం జరిగిందని చెప్పాను కదా.

## MASSAGES

## (FROM HON'BLE CHAIRMAN, LEGISLATIVE COUNCIL)

Mr. Speaker:—I have received the following messages from Hon'ble Chairman, Legislative Council :

1. "In accordance with Rule 129 of the Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Gaming Bill, 1974 (L.C. Bill No 4 of 1974) as passed by the Legislative Council on 25th July, 1974 and signed by me for the concurrence of Legislative Assembly."

2. "In accordance with Rule 129 of the Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1974 (L.C. Bill No. 5 of 1974) as passed by the Legislative Council on 25th July, 1974, and signed by me for the concurrence of the Legislative Assembly."

## PAPERS PLACED ON THE TABLE

Sri J. Vengala Rao :—Sir, I beg to place a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 24th July, 1974.

Mr. Speaker :— Report Placed.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 24th July, 1974 in regard to the Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 29-7-1974 (Monday) | (1) Voting on Demands for Excess Grants for the years 1968-69 and 1969-70.<br>(2) The Andhra Pradesh Contingency Fund (Amendment) Bill, 1974.<br>(3) Short Discussion on the rise in prices. |
| 30-7-1974 (Tuesday) | (1) Appropriation Bill (Excess Grants).<br>(2) The Registration (Andhra Pradesh Amendment) Bill, 1974. |
| 31-7-1974 (Wednesday) | (1) The Andhra Pradesh (Andhra area) Town Planing (Amendment) Bill, 1972.<br>(2) The Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1972. |
| 1-8-1974 (Thursday) | (1) The Andhra Pradesh Factories and Establishments (National Festival and other Holidays) Bill, 1974.<br>(2) The Andhra Pradesh Re-enacting and Repealing Bill, 1974. |
| 2-8-1974 (Friday)<br>3-8-1974 (Saturday)<br>4-8-1974 Sunday) | No sittings. |
| 5-8-1974 (Monday) | (1) The Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Bill, 1974.<br>(2) The Andhra Pradesh Escheats and Bona Vacantia Bill, 1974. |
| 6-8-1974 (Tuesday) & 7-8-1974 (Wednesday) | Consideration of the Bills passed by the Legislative Council. |

## DEMANDS FOR EXCESS GRANTS FOR 1968-69 AND 1969-70

Sri J. Vengal Rao:— Sir, I beg to present the Demands for Excess Grants for the years 1968-69 and 1969-70.*

Mr. Speaker:—Demands for Excess grants presented.

* See Appendix for Demands for Excess Grants.

Sri C.V.K. Rao:—Sir, Rule 333 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly says:

RULE 333: TREATMENT OF PAPERS LAID ON THE TABLE.

"A paper or document laid on the Table shall be duly authenticated by the Member presenting it."

Now, the Chief Minister has presented these papers or Demand for Excess Grant for the year 1968-69 and 1969-70. They have not been authenticated by the Minister presenting it. Time and again it has been brought to the notice of the Treasury Benches that they have got to honour the rules. I think you have to remind them. We can not do justice if you permit the Government to ignore rules.

These grants or Demands for excess expenditure that is being presented by the Honourble Chief Minister under Rule 333 are in the nature of a 'Paper' or a 'document' laid on the Table; and therefore should be authenticated by the Member presenting it. But it has not been done by the member; but only the name of the Secretary, Legislature finds place. It is a Demand to be granted. There is a spacific Rule to authenticate Papers.

Mr. Speaker:—We have to draw a distinction between Papers laid on the Table and circulated.

Sri C.V.K. Rao:—It is clear, "anything that is placed on the Table." It is a technical thing. They have to authenticate it. It is the usual practice. Time and again they have been reminded of these lapses. They are responsible for it.

Mr. Speaker:—Now the Question House is over. There will be discussion on Demands till 12-15 p.m. I will call one speaker to wind up; then the Minister will speak.

Voting of Demands for 1974-75:

| | |
|---|---|
| Demand No. I | State Legislature. |
| Demand No. II | Governor and Council of Ministers. |
| Demand No. IV | Elections. |
| Demand No. V | General Administrative Services: |
| Demand No. VI | District Administration. |
| Demand No. IX | Excise Administration. |
| Demand No. XII | Treasury and Accounts Administration. |
| Demand No. XVIII | Pensions. |

| | |
|---|---|
| Demand No. XIX | Political and other pensions. |
| Demand No XXX | Relief on account of natural calamities. |
| Demand No. L | Compensations and assignments to Local Bodies and Panchayati Raj Institutions. |
| Demand No LI | Other general economic services |
| Demand No. LII | Loans to Government servants and other miscellaneous loans. |

Demand No XXIV Information and publicity

Demand No XLIX Tourism.

శ్రీ పి. వెంకటరమణ (అనకాపల్లి) :—అధ్యక్షా, నేను ఈ డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను శాసన సభకు సంబంధించినంతవరకు అన్ని విషయాల్లోను పూర్తి స్వతంత్ర్య ప్రతిపత్తిని కలిగివుండకపోవడము అనేక కష్టనష్టాలకు గురి కావడము జరుగుతున్నది. వాటిని పరిగణనలోకి తీసుకొని మార్పు చేసుకొనవలసిన అవసరము ఎంతైనా వుందని మనవిచేస్తున్నాను మైసూరులో కాని, మధ్య ప్రదేశ్‌లో కాని, రాజస్థాన్‌లో కాని మినిస్టర్ ఫర్ పార్లమెంటరీ ఎఫైర్స్ అనే వారు లెజిస్లేచరు కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతున్నది కాని మన రాష్ట్రములో చీఫ్ విప్‌కి ఏ బాధ్యతలు వున్నవో అర్థము కావడము లేదు ఇక్కడ చీఫ్ విప్ అని క్రియేట్ చేశారు. వారికి వున్న బాధ్యతలు, హక్కులు ఎమిటి అనేది డిఫైన్ చేయబడలేదు అనుకొంటున్నాను ఇతర రాష్ట్రాలలో వారికి మినిస్టర్ స్టేటస్ యిచ్చి లెజిస్లేచరు ఎఫైర్స్ చీఫ్ విప్‌కి అప్పగించడం జరిగింది చీఫ్ విప్స్ సమావేశాలు 8 జరిగినవి ప్రతి సమావేశము అయిన తరువాత మన ప్రభుత్వానికి రాతీదులు పంపుతున్నది కేంద్ర ప్రభుత్వము వ్రాస్తున్నది. కొన్ని రాష్ట్రాలు అమలు చేసినా మన రాష్ట్రములో అమలుచేయడం జరగలేదు. దానిని దృష్టిలో వుంచుకొన్నప్పుడు ఈ నాటి విధానాలు
11-00 a.m చెప్పనక్కరలేదు. నిన్న మాట్లాడిన మిత్రులు లెజిస్లేచర్ సెక్రటేరియట్ గురించి చెబుతూ హౌస్ యొక్క విధానాలు, పూర్తి అ కారాలు లేవని స్పష్టంగా చెప్పారు. అది కావాలనుకుంటే మనం కూడా మినిస్టర్ ఫర్ పార్లమెంటరీ ఎఫయిర్స్ అనేపోస్టు క్రియేట్ చేయాలి, అది చీఫ్ విప్‌కు ఇస్తారో, లేక మినిస్టర్ కేడర్ ఇస్తారో అది ఆలోచించాలని కోరు తున్నాను.

(Mr Deputy Speaker in the Chair)

ఇక ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటి, టూరిజం విషయం వుంది. ఫిలిమ్ ఇండస్ట్రీ హైదరాబాదులో ప్రారంభం అయి కొన్ని కారణాంతరాలవల్ల వెనుకబడినా ఇప్పుడు వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ఆ ఇండస్ట్రీని పునరుద్ధరించాలనే ఉద్దేశంతో 50 వేలు ఇచ్చే సబ్సిడిని లక్షరూపాయలకు పెంచారు. ఈనాటి పరిస్థితులు

ఖర్చులు చూస్తే లక్ష కాదు రెండు లక్షలు ఇచ్చినా మద్రాసు నుంచి ఇక్కడకు వచ్చి సినిమా తీయడం కష్టమే ఇక్కడ స్టూడియో నిర్మిస్తే 5 లక్షలు అప్పు ఇస్తామన్నారు. అది చాలదేమో, అంతకంటే హెచ్చు అవకాశాలు కలుగచేయాలని కోరుతున్నాను. ఆర్టిస్టు, టెక్నిషియన్స్, డైరెక్టర్స్, స్క్రిప్టురైటర్స్‌గా తయారు కావడానికి మద్రాసులో, పూనాలో వున్న మాదిరి ఇక్కడ కూడా ఒక ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ పెట్టబోతున్నారని తెలుస్తున్నది కాని దానిగురించి పూర్తి సమాచారం తెలియడం లేదు. అటువంటి ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఇక్కడ కూడా ప్రారంభించాలని కోరుతున్నాను. వచ్చే సంవత్సరం టెలివిజన్ ప్రారంభించబోతున్నాము. షుమారు 6 వేల గ్రామాల వరకూ ఎక్స్‌టెండ్ కాబోతుందనుకుంటాను. అందుకు ఆర్టిస్టు, అండ్ టెక్నిషియన్స్ కావలసిన అవసరం ఎంతయినా వుంది. మన రాష్ట్రంలో టెక్నిషియన్సును తయారుచేయకపోతే వారంతా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అవకాశం వుంది. కనుక మన రాష్ట్రంలోని వారికి ఉద్యోగాలు రావాలంటే మన రాష్ట్రంలోనే ఒక ఇన్‌స్టిట్యూట్ ప్రారంభించవలసి వుంది, కనుక అటువంటి దానిని స్థాపించటానికి పూనుకోవాలని కోరుతున్నాను.

ఇక, పెన్షన్స్ విషయంలో ఇతర రాష్ట్రాలలోని విధానాన్ని గుణపాఠంగా తీసుకుంటే ఇక్కడ ఏమి మార్పులు తేవాలో అర్థమవుతుంది. ఈనాడు రిటైర్ అయిన వ్యక్తికి పెన్షన్ రావాలంటే అతను చనిపోయిన ఆరు నెలలకు కూడా రాని పరిస్థితులు వున్నాయి. కేరళలో ఒక నిర్ణయం తీసుకొన్నారు. రిటైర్ కావడానికి నెలా, రెండు నెలల ముందు అప్లికేషన్ పెట్టుకుంటే రిటైర్ అయే రోజుకు పెన్షన్ ఆర్డర్స్, చేతిలో వుండాలిఅని, అది కేరళలో అమలులో వుంది. అలా ఇక్కడ కూడా ఎందుకు అమలు జరపలేమో ఆలోచించాలి.

ప్రభుత్వం డ్రాట్ రిలీఫ్ అని, సైక్లోన్ రిలీఫ్ అని ఇవ్వడం జరుగుతున్నది. ఆ రిలీఫ్ ఇచ్చేటప్పుడు ప్రొడక్టివ్ స్కీమ్స్ టేకప్ చేసే పద్ధతి సాగటం లేదు. ఇది వరకు డ్రౌట్ వచ్చినప్పుడు పరిస్థితులు చూశాము. మాజిల్లాలో 20.30 లక్షలు ఇస్తే కన్‌స్ట్రక్షన్ వర్క్సుకు, సిమెంట్ వర్క్సుకు డామ్ కట్టటానికి ఖర్చు పెట్టటం వల్ల డబ్బు ఖర్చు పెట్టింది కన్పించలేదు. ఎర్త్ వర్క్సుకు, కాలువలు త్రవ్వించడం చెరువులు త్రవ్వించడం, బావులు బాగు చేయించడం వంటి పనులకు, ప్రొడక్టివ్ స్కీమ్స్‌కు ఉపయోగిస్తే పేద ప్రజలకు ఉపయోగ పడుతుంది. నేను మొన్న 20వ తేది విశాఖపట్టణం వెళ్లాను. అక్కడ మూడు రిగ్స్ పని చేస్తున్నా అవి చాలని పరిస్థితి వుంది. నార్మల్‌గా వుండే వర్షాలు ఇప్పుడు వన్ థర్డ్ కూడా లేవు. లక్ష ఏభయి వేలు సాగు అయ్యేది ఈనాడు 20 వేల ఎకరాలలో మాత్రమే సాగు అయింది. ప్రశ్నకు సమధానం చెబుతూ మంత్రిగారు వర్షాలు పడ్డాయి, రిలీఫ్ గ్రాంట్ కేంద్రం నుండి వచ్చింది అయింది, ఆపేశాము అన్నారు. అది న్యాయం కాదు. అక్కడ వర్షాలు లేవు. కలెక్టరు నుండి రిపోర్టు తెప్పించి దానిపై ఆధారపడి చర్య తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Ch. Parasuram Naidu :—Mr. Speaker, Sir, at the outset I want to point out that is a matter of serious injustice to the very subjects that are under debate to-day. Many subjects which are of 11-00 a.m.

utmost importance have been lumped together General Administration District Administration, Elections, Excise, etc. how can all these, subjects brought together and discussed? All of them have been lumped together and a debate of 1/2 days only has been allowed actually. This is not doing justice either to the Legislature or to the adminis-tration. So, Sir, first of all I request that this sort of procedure may not be continued hereafter and that the subjects may be split up and sufficient time may be given. After all we are going to be here for another 20 days. Where is the hurry? I therefore lodge my protest on this sort of clubbing of the many important subjects.

Now we have committed ourselves to an expenditure of hundreds of crores of rupees. But past experience tells me that there is no assurance whatever that this expenditure, that these hundreds of crores that are committed into the hands of the bureaucracy and executive would be properly spent. After all in another 10 days all this money having been placed in their hands, the Legislature walks out of the scene. The legislator then becomes relegated to the same status as the citizen to watch with a heavy heart the unending stream of wrongs and lapses of this administration; we make representations in vain and without any response. Why? It is known the administration is manned by highly educated men, by persons who are considered specialists, by I.A.S. officers, by persons who claim to be extraordinarily intelligent over and above the normal level of humanity and in spite of the hundreds of crores of rupees we wring out from the public and after 25 years of Swaraj administration what is our experience? What is it that we see except a total dissatisfaction among the public? Is this not a ground for us to retrospect, to review, understand and appreciate and if necessary to revolutionise our attitude towards public problems. After so much of provision made and after so much of expenditure on the administration the public are so thoroughly dissatisfied that if only a Minister has the good opportunity of trave-lling in cognito in a bus or train he will have the hilarity of knowing what the public feel. It is not a matter of mutual recrimination; it is not a matter of fault-finding. It is a matter for all of us to under-stand. To-day we are here in the opposition; tomorrow the members on the treasury benches may come to the opposition; in a democracy the responsibilities are mutual and complementary. Therefore the first thing when a Minister answers a question is to see that the approach to problems is one of understanding, one of remedy and setting right a grievance and not obdurately and obstinately defending the wrong that an official has done. We are here colleagues and comrades for the purpose of rendering service to the people whom we represent but the greatest difficulty lies in the administration. First of all, the services have to appreciate even more than the ministry that we are in the midst of an economic crisis, that the result of all the 25 years of

administration, that the result of spending of thousands of crores of rupees during the last 25 years is rising prices, and agitation and violence everywhere. Is it not our responsibility and is this not an occasion for us to search our hearts and find a remedy? What are we to do? Should we feel helpless. If that is so, better the Government resigns and allow the bureaucracy to run the Government. Why should there be any talk of democracy? In a democracy the people's will should previal in order to bring satisfaction for all in respect of welfare activities, but the unfortunate thing is that we have a bureaucracy which is not committed to service. Karl Marx has said and many revolutionaries have said that if new society is to be ushered in we have to have new ideals and the bureaucracy shall be dismantled; that is no doubt the way of the violent revolution, but still the theme and the spirit of it will have to be grasped. These services shall be committed services, not committed to the ideology of any party, not committed to the themes of the existing party or any party, but committed to the service of the people within the compass of the Constitution. There we find serious lapses and the Tottenham system of file-processing is one of the greatest evils that we have. It is the delaying process of the system that is the mother of all corruption and the father of all mischief. The file must move within 24 hours of reaching the table. Unfortunately the file does not move; sometimes the file cannot be found. To-day, even a paper that we hand over to the Minister cannot be found unless we go and search for it; a search warrant has to be issued to find but where it lies and how it is. That is the unfortunate position; if that is so, what is our position and what is the position of public? There must be a reform cf administration. There is a proposal to bring in a State carde of service. It is all right. The I.A.S. officers although they have not the brilliance of the I.C.S. officers nor the ability, capacity and experience of the I.C.S. officer, they claim to be descendants of I.C.S. The I.A.S. officer is the head of engineering administration, medical adminisiration, technical administration. I do not know wnat is the position of one being a Jack of all trades. He is a super-human being descended from Heavens. I had occasion to come in conflict with them and also to meet them and have a discussion about these problems. There is nothing like a super-human intelligence vested in them and the sooner we get rid of this notion, the better for the people of India and the people of Andhra Pradesh.

With regard to District Administration, the present districts have become units for large areas. There is the District Collector and P.A. to Collector, the D.R.O. and R.D.Os and so many other officers. Every district can be divided into two and that facilitates easy administration and closer supervision. The R.D.Os are third wheels which are simply

clogs in the administration and they serve absolutely no purpose. Now, regarding Tahsildar-there is the regular Tahsildar, there is the B.D.O., there is the Cattle Tahsildar. Sheep Tahsildar and so many of them are there. There is a Dupty Tahsildar in charge of sub-taluk and so the administration without further expenditure can be made more compact and more human. There can be better relation between the public and the officer.

11-10 a.m. శ్రీమతి జి. కమాలాదేవి (పామరు) :—అధక్షా, ముఖ్యమంత్రిగారు టూరిజం మినిస్టరుగారు ప్రవేశ పెట్టినటువంటి డిమాండ్సును ఆమోదిస్తూ కొన్ని వివరాలు సభా దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్‌లో జిల్లా అధికారులు సమర్థవంతులు అయితే పరిపాలన బాగా జరుగుతుంది. అసమర్థులుగా వుంటే తొందరగా అభివృద్ధి కార్యక్రమాలు సాగవు. అందువల్ల అటువంటి వారిపైన తగు చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను నెలకు ఒకసారి జిల్లాలో తహసిల్దారులను శాసన సభ్యులను సమావేశ పరిచి వారి వారి నియోజక వర్గాలలో వున్నటువంటి కార్యక్రమాలు చూచుకునే దానిమీద చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. అనేక చోట్ల చాలా ఎత్తున చట్టా వ్యాపారము జరుగుతున్నది. దానిని నిర్మూలించాలి. జిల్లా అధికారులు ఎమ్యూజ్‌మెంట్ పార్కులకు లైసెన్సు యిచ్చి జూదాన్ని ఎంకరేజ్ చేస్తున్నారు. అటువంటి వాటికి లైసెన్సెస్ యివ్వకుండా వుండాలని మనవి చేస్తున్నాను. కొన్ని లాడ్జింగులు జూదగృహాలుగా వ్యభిచార కేంద్రాలుగా పరిగణింపబడుతున్నవి. అటువంటి వాటి మీద అధికారులు తగు శ్రద్ధ తీసుకునేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

11-20 a.m. ఇక ఎక్సైజు డిపార్టుమెంటులో అవినీతి ఎక్కువగా ఉంది. అధికారులకు వ్యాపారులకు మధ్య అండర్‌స్టాండింగు ఉంది. వారికి నెలవారీ మామూళ్లు ఉన్నాయి. ఈ విషయంలో గట్టిగా చర్యలు తీసుకోవాలి తరువాత పెన్షనులు సకాలములో రావడం లేదు. అవసరమయిన ప్రొసిజరును తొలగించి టైములో పెన్షను వచ్చేట్లుగా చూడాలి. తరువాత రాజకీయ బాధితులకు కూడా పెన్షను మంజూరు చేయాలని కోరుతున్నాను. తరువాత రిలీఫ్ ఆన్ అకౌంట్ ఆఫ్ నేచురల్ కెలామిటీస్ నిమిత్తము ప్రభుత్వంవారు లక్షల రూపాయలు ఇస్తున్నారు. కాని ఆ డబ్బు వారికి అందడం లేదు. అధికారులు ఆ డబ్బు వారికి పూర్తిగా అందకుండా చేస్తున్నారు. ఈ విషయంలో గట్టిగా చర్యలు తీసుకోవాలి. ఆ ఇచ్చే డబ్బుకూడా చాలా మీగర్ ఎమౌంట్. అది పెంచాలని కోరుతున్నాను. ఆ ఇచ్చేది డబ్బు రూపంలో కాకుండా ఇన్ కైండ్ ఇవ్వాలి. ఫైరు ఆక్సిడెంట్సు వస్తే ఆ ఫైర్ విక్టిమ్స్‌కు ఇళ్లు కట్టుకోవడానికి వస్తు రూపములో సహాయం చేయాలి. తరువాత ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిసిటి డిపార్టుమెంటు విషయంసూస్తే ఆ శాఖ పనులు చాలా అసంతృప్తిగా ఉన్నాయి. మంత్రులు కాని ఇతర వి.ఐ.పి.లు వచ్చినప్పుడు కాని వారి వెంట తిరగడంతప్పితే మరింకేమీ చేయరు. ప్రజల సామ్యవాద సిద్ధాంతాల విషయం కాని బలహీన వర్గాల వారి కార్యక్రమాలు కాని ఏమీ ప్రజల్లో పబ్లిసిటీ చేయడంలేదు. ప్రజలలో ప్రభుత్వకార్యక్రమాలు పబ్లిసిటి సెట్టుగా చూడాలని కోరుతూ శలవు తీసుకొంటున్నారు.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, చివరిదశగా 15 డిమాండులు కృష్ణపక్షంలో. మాదిరిగా ప్రవేశపెట్టారు. ప్రత్యేకంగా ఇందులో ఎక్సైజు డిమాండుకూడా ఉంది

ఈ డిమాండుగురించి యీ శాఖ గురించి ఎన్నో విషయాలులామారులు కాల్ ఎటెన్షను మోషను రైటింలో చెప్పడం జరిగింది. ఈ శాఖలో విపరీతమయిన అవినీతి పేరుకుని పోయింది. అంతేకాకుండా ప్రజల ప్రాణాలుకూడా తీసే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయంలో ఎన్ని కమీషనులు వేసినప్పటికి రిపోర్టులు ఇచ్చినా అవేమీ అమలుకావడం లేదు. ఊరికే జేబులలో పైసలు నింపుకుంటూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. రసీసము ఇకముందయినా ప్రభుత్వంవారు ఇలాంటివి జరుగకుండా చూడాలి. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు అలాంటి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఒక వేళ అలాంటి చర్యలు తీసుకుంటె మనం 17 ఆగస్టు వరకూ ఇక్కడ ఉంటాము కనుక అప్పటివరకు శాసనసభ ఉంటుంది. కాబట్టి వారు తీసుకున్న చర్యలు ఏమిటో శాసన సభ దృష్టికి తీసుకుని వచ్చి సభ్యుల సలహాలు కూడా తీసుకుని నిర్ణయాలు చేయాలని కోరుతున్నాను నిజంగా 24 కోట్ల రూపాయలు యీ ఎక్సయిజు శాఖమీద తెస్తున్నారు. చెట్ల ద్వారా వచ్చిన కల్లు అమ్మడం జరుగడంలేదు. మందుకలిపి అమ్ముతున్నారు. దుకాణాలలో పదవ వంతు నిజమయిన కల్లు అమ్మడం జరగడంలేదు సరయిన కల్లు అమ్ముతున్నారనే విశ్వాసం మాకు మాత్రంలేదు. మీరు చర్యలు తీసుకుంటా మంటే అసలు చెట్లనుంచి వచ్చిన కల్లు అమ్మకపోతుంటే చర్యలు ఏమి తీసుకుంటారు? కాబట్టి లిక్కర్లు కాని కల్లు కాని కల్తీ లేకుండా అమ్మించడానికి ప్రభుత్వం పూనుకుంటే ఆ విషయం శాసన సభ దృష్టికి తీసుకుని రావాలి.

ఇక జిల్లా పాలన, తాలూకా పాలన గురించి చెప్పాలంటె ఎన్ని రోజులయినా చెప్పవచ్చు. జిల్లా పాలన గురించి చెప్పాలంటె ఒక కాగితము డిస్ట్రిక్టు నుంచి కదలాలంటె సుమారు ఒక సంవత్సరం పడుతుంది. ఇక తాలూకా లెవెలులో చూస్తె ఒక అప్లికేషను క్లర్కు చూచి అది తహశీలుదారుకు వెళ్లాలంటె డబ్బు చెల్లించాలి. ఆ కాగితము పయిన బరువు అంటే నోట్ల కట్టలు పెడితే కాని తహశీలుదారుగారు చర్యలు తీసుకోరు. ఇదంతా తెలియదా అంటె మంత్రులకు వారు మంత్రులు కాకముందు వారికి తెలుసు. మంత్రులు అయిన తరువాత వారికి తెలియ కుండా ఉంటుంది. వారు తమ క్రింది ఉద్యోగులు కదా అని కళ్లు లేనట్లుగా చూడనట్లుగా వారిని సమర్థిస్తారు. అది వారి కర్తవ్యంగా కూడా భావిస్తారు. డిస్ట్రిక్టు లెవెలులోను, తాలూకా లెవెలులోను ప్రజలగోడు ఎవరూ వినరు. ఏదో సౌకర్యాలు చేస్తాము సోషలిజము స్థాపిస్తాము అంటూ మంత్రాలు వల్లిస్తారు ఆ మంత్రాలకు చింతకాయలు రాలవు. 50 రూ.రు తక్కావి క్రింద ఇస్తె 25 రూపాయలు అధికారులు తిని మిగిలిన 25 రూపాయలు పేదలకు ఇస్తారు గడ్డి పశువులకు కొనడాని 50 రూపాయలు తక్కావి క్రింద ఇస్తె 25 రూ.లు అధికారులు తిని మిగిలిన 25 రూ.లు పేదలకు ఇస్తారు. అంటె అధికారులు తిన్న 25 రూ.ల గడ్డికి పశువులు తిన్న 25 రూ.లు గడ్డికి మొత్తం 50 రూపాయలకు పేదలు వడ్డి చెల్లించు కోవాలి. ఆ వడ్డి పేదలు ఇంట్లో పుస్తెలు అమ్ముకుని చెల్లించుకునే పరిస్థితి ఉంది. యీ విషయం చాలా మారులు చెప్పాను. చాలా గట్టిగా చెబుతారు. చట్టరీత్యా చర్యలు తీసుకుందాము, సస్పెండ్ చేస్తాము, డిస్మిస్ చేస్తాము అంటారు. స్పెసిఫిక్ కేసు చెప్పమంటారు. ఫిబ్రవరి నెలలో మూడు నాలుగు స్పెసిఫిక్ కేసులు చెప్పాను. రైటింగులో కూడా ఇచ్చాము. కొల్లాపురం తహశీలుదారుగురించి చెప్పాను. ప్రజలకు అందనీయకుండా చక్కెర

సిమెంటు బ్లాకు మార్కెటులో అమ్ముకుంటున్నారని చెప్పాను. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని చెబితే ముఖ్యమంత్రిగారు ఆర్డరు కూడా వేశారు. ఇంకా రిపోర్టు రాలేదు క్లీన్ అడ్మినిస్ట్రేషను ఇలాగ ఉంది. 1974 ఫిబ్రవరిలో చెప్పితే కలక్టరు గారికి వ్రాసి ముఖ్య మంత్రిగారు పంపిస్తే యీ నాటికి రిపోర్టు రాలేదు. టైములో విచారణ జరిపించాలంటె ముఖ్యమంత్రిగారు ఇంకా కలక్టరు నుంచి రిపోర్టు రాలేదంటారు. ఇప్పుడు జూలై ఆఖరులో మనం ఉన్నాము. ఇది ఫిబ్రవరిలో చెప్పిన వ్యవహారము క్లీన్ అడ్మినిస్ట్రేషను అని అనగానే సరిపోదు. మీ అసమర్థత కప్పిపుచుకోవడానికి ఎందుకని క్లీన్ అడ్మినిస్ట్రేషను అని, స్పెసిఫిక్ కేసులు చెప్పమని అనడము? మీరు బ్రతకడానికి అధికారంలో ఉన్నారు కాని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసము కాదు. ఊరికే మీ అధికారులను డిఫెండు చేస్తున్నారు. తరువాత శక్రటేరియట్ లోకి వెళ్లాలంటె పాస్ సిస్టము ఉంది. ఊరికే అక్కడున్న ఉద్యోగులు నిరుద్యోగ సమస్య నిర్మూలించడానికి ఆ సిస్టము పెట్టినట్లుగా ఉంది. అక్కడకూడా ఇదే గొడవ. యం. యల్. ఎ. లు వెళ్లి అసిస్టెంటు శక్రటరి స్థాయితోనూ ఇంకా పై అధికారుల స్థాయితోనూ వయిరవి చేస్తేకాని ఫైలు ఎక్కడుందో తెలియదు. కలక్టరు వద్ద ఫైలు సంవత్సరాలు పడితే ఆ విషయం శక్రటేరియట్ లో ఉన శక్రటరి దృష్టికి రాదు. అక్కడ స్థానిక పరిస్థితులను బట్టి, మిస్ ఎప్రోప్రియేషను దృష్టిలో పెట్టుకొని అక్కడ డబ్బును దుర్వినియోగం చేసారని కొంతమంది సమితి ప్రెసిడెంట్సు వారిని రిమూవ్ చేయవలసిందిగా చెబితే కలెక్టరు రికమెండు చేసి సెక్రటేరియట్ కు పంపితే—2 సంవత్సరాలైనా ఇంతవరకు చర్య తీసుకోలేదు అంటే – ఇదేనా క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్. 10 మంది లెజిస్లేటర్సు వెళ్ళి విచారించారు ఇంకా ఫార్మాలిటీసు పూర్తి కాలేదు అంటారు. అయిన ఫార్మాలిటీసు సెక్రటరీనుంచి వెనుకకు వస్తూ ఉంటాయి. ఈ రకంగా విలంబన జరుగుతూ ఉంటే, మీరు పరిపాలన క్లీన్‌గా చేస్తామని అంటే మాకు పిచ్చిపట్టి ఈ శాసనసభలో కూర్చుని క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ నడిపిస్తున్నారని అనుకోవాలా? ఇదేనా క్లీన్ అడ్మినిస్ట్రేషన్. మిలిటరీ ప్రభుత్వం వచ్చి మనలను క్లీన్ చేయివలసిందే కాని అంతకంటె క్లీన్ అడ్మినిస్ట్రేషను ఇంకొకటి మనం చూడము. ఇటువంటి విలంబనను అరికట్టడానికి ఎందుకు ప్రయత్నం చేయరు? వారిని ఎందుకు సపోర్టు చేస్తారు? ఇప్పుడు టూరిజం శాఖామాత్యులు సభలో లేరు. లక్ష్మణదాసు గారు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకొని రావాలి. మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలో పరహాబాద్ అని ఒక ప్రదేశం ఉన్నది. సర్ అక్బర్ హైదరీగారి టైములో అక్కడ వేసవి నివాసంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కొంత డెవలప్ చేసి పెట్టారు. వారి వ్యవహారం అంతటితో ముగిసిపోయింది కాబట్టి అది అట్లాగే పడిపోయింది. అది చల్లని ప్రదేశం. గత ఫిబ్రవరిలో ఆ విషయాన్ని సభా దృష్టికి తీసుకోని వచ్చాను. అక్కడ వీలైతే కాఫీ, తేయాకు తోటలు వేస్తే బాగుంటుందని, కృష్ణానది చాలా సమీపంలో ఉంది కాబట్టి అక్కడ నుంచి వాటర్ తీసుకోవచ్చని చెప్పాను. ఆ వాటర్ ద్వారా కమర్షియల్ క్రాప్సును మనం డెవలప్ చేసుకుంటే బాగుంటుందని ఒక సూచనచేస్తే అప్పుడు ఫైనాన్స్ మినిస్టరుగారు కాఫీ బోర్డు చైర్మన్ గారిని పిలిపించి పరిశీలన చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చినటువంటి హామీలు 1000 కన్నా తక్కువ లేవు. అయినా అది మళ్లీ వారి

దృష్టికి తెస్తున్నాను. అది చాలా మంచి ప్రదేశం వేసవి కాలంలో నీలగిరి, బెంగుళూరు పోవడంకంటె మనరాష్ట్రంలో ఉన్నటువంటిదానిని డెవలప్ చేస్తే బాగుంటుందని టూరిజం శాఖా మాత్యులకు తెలియజేస్తున్నాను సమాచార కేంద్రాలు చూసిన తరువాత శ్రీ ఇబ్రహీం అలి అన్సారిగారికి చాలా సంతోషం అయిందట. సమాచారం ఎక్కడనో ఆ కేంద్రాలు ఎక్కడనో, వారిసంతోషం ఏమిటో నాకు అర్థం కాదు. మనంసంతోషపడుతున్నాము వర్షం లేకుండా పోయింది ఇంకాసంతోషపడతాము. వీళ్ల సంతోషాలకు ఇంకా దోహదం చేసేట్లుగా కాలపరిస్థితులు వస్తున్నాయి. సంతోషం యొక్క పరిణామం కోరుతూ ఉంది. కోరకుండా పోదు. బీదలను నిర్లక్ష్యం చేస్తూ, మీ పరిపాలనా విధానం ద్వారా, మీ నిరంకుశ పరిపాలనా ద్వారా, లంచగొండి విధానం ద్వారా ప్రజలను పీల్చి పిప్పిచేసి చులకనగా చూస్తూ మీరు చెప్పినట్లు సాగుతుందని ఏదైతే అనుకొంటున్నారో ఆ మొండి పట్టును విడనాడకపోతే త్వరలోనే మీరంతట మీరు ఒక విప్లవాన్ని తెచ్చి ఈ ప్రభుత్వాన్ని తుడిచిపెట్టుకొనే పరిస్థితి తీసుకొని పరిస్థితి తీసుకొని వస్తారని తమద్వారా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. చెన్నయ్య (రేపల్లె) :—అధ్యక్షా, ఈ దినం ప్రవేశపెట్టినటువంటి డిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలు అయినది. బ్రిటిష్‌వాళ్లు పెట్టినటువంటి పరిపాలనా విధానాన్నే మనం అనుసరిస్తూ వస్తున్నాము కాని పెద్ద మార్పులేమీ రాలేదు. మనం చాలామంది ఆఫీసర్లను మాత్రం వేసాము. కాని సామాన్య ప్రజానీకానికి కావలసినటువంటి సౌకర్యాలు జరగడం లేదు మనం ఇక్కడ చేసినటువంటి ఉపన్యాసాలు ఇక్కడే పోతున్నాయి కాని గ్రామీణ ప్రజానీకానికి అవి తెలియడం లేదు. మనం ఇక్కడ మాట్లాడిన విషయాలన్నీ డిపార్టుమెంట్సు ద్వారా గ్రామాలకు అందజేస్తేనే ఆ ప్రసంగాలు పనికి వస్తాయి ఏవైనా ఎలిగేషన్సు మొదలైనవి చేసినప్పుడు ఆఫీసర్సు వచ్చి డిపార్టుమెంటు వారిని పిలచి ఎంక్వయిరీ చేయడం తప్ప స్థానికంగా ఉన్నటువంటి ఎమ్. ఎల్. ఎలను కాని సమితి ప్రెసిడెంట్సును కాని పిలవడం లేదు. వారికి ఏమీ తెలియకుండా జరుగుతున్నాయి. మనం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము. సమాచార శాఖ సమితులవారికి ఇచ్చాము. ఆ సమితి ప్రెసిడెంటు ఎమ్. ఎల్. ఎకు వ్యతిరేకమైతే కనీసం జరిగేటటువంటి ప్రోగ్రాములు కూడా పంపించరు. కాబట్టి అది పరిశీలించాలని మనవి చేస్తున్నాను విలేజి డెవలప్ మెంటు ఆఫీసరు, సమితి ప్రెసిడెంటు, ఎమ్. ఎల్. ఎలు అంతా కలసి గ్రామాలకు వెళ్లి మనం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి వారికి వివరిస్తే బాగుంటుంది. అప్పుడు గ్రామ ప్రజలకు అన్ని సంగతులు తెలుస్తాయి. ఈనాడు సామాన్య ప్రజలందరిని గౌరవంగా చూడాలి. ఆఫీసర్సు పెద్ద వాళ్లకు మర్యాద ఇచ్చి చిన్న వాళ్లకు మర్యాద ఇవ్వకపోవడం మంచిది కాదు. మనకు ప్రొహిబిషను తీసివేయడంవల్ల ఎన్నో కోట్ల రూపాయిలు రావలసి ఉంది. కాని ప్రభుత్వానికి అందులో సగం మాత్రమే వస్తున్నది. మిగిలినది ఆఫీసర్సు మామూళ్ల క్రింద పోతున్నది. అలాగే సెల్సు టాక్సు ఉన్నది.

కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను, తమరు ఉ అవకాశం ఇచ్చి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు మన మంత్రులు ఎక్కువ మంది కేవలం ప్రయివేటు సెక్రటరీల మీద, పెర్సనల్ అసిస్టెంట్సు మీద ఆధార పడడం జరుగుతున్నది. ఫైల్సు వారు చదవడానికి కూడా ఓపిక ఉండడం లేదు, తీరిక ఉండడం లేదు, కాలమూ ఉండడం లేదు. అందువల్ల ప్రయివేటు సెక్రటరీ గారు చీటీ వ్రాసి పెడతారు ఈ ఫైలుమీద ఇది వ్రాయాలని. వెంటనే ఫైలు తీసు కొనడం ఆ చీటీ చూసి వ్రాసి వేయడం జరుగుతున్నది. చదవడం కాని జరగడం లేదు. This is the Government of the private secretaries by the private secretaries and for the private secretaries అనేటటువంటి అపోహకు దారి తీస్తున్నది. ఇప్పటికైనా ఫైల్సు పూర్తిగా, క్షుణ్ణంగా ప్రజా ప్రతినిధులైన మంత్రులు చదువు కొని తమ స్వంత అభిప్రాయాలు ఫైల్సు మీద వ్రాస్తే బాగుంటుంది. కేవలం ప్రయివేటు సెక్రటరీల మీద, పెర్సనల్ అసిస్టెంట్సు మీద ఆధారపడకండని మీ వెల్ విషర్‌గా సలహా ఇస్తున్నాను. ముఖ్యమంత్రిగారి చేతులలో 41 పోర్టుఫోలి యోలు పెట్టుకొన్నారు. ఇది ప్రజాస్వామ్యం అవుతుందా అని నేను అడుగుతున్నాను. అప్పుడే 7 నెలలు అయిపోంది. రాజ్యసభ ఎలక్షన్సు అయిన తరువాత ఎక్స్‌పాన్షను ఉంటుందని అంటారు. తరువాత కౌన్సిలు ఎలక్షను అయిన తరువాత ఎక్స్‌పాన్షను ఉంటుందని అంటారు. మళ్లీ ఇప్పుడు ప్రెసిడెంటు ఎలక్షను రాబోతున్నది. అది అయిన తరువాత సమితుల ఎలక్షన్సు, మళ్లీ లోక్‌సభ ఎలక్షన్సు తరువాత అసెంబ్లీ ఎలక్షన్సు రానే వస్తాయి. 41 పోర్టుఫోలియోలు ఒకరు పెట్టుకొనునడం ఉచితం కాదు. డిసిడెంట్సు తప్పకుండా కొంతమంది ఉంటారు. ఈ నాడు కాకపోయినా ఇంకొకనాడు ఎక్స్‌పాండు చేసిన తరువాత కొంతమంది అసంతృప్తి వాదులు ఉంటారు అసంతృప్తి వాదులు బయటకు వొస్తారేమో అనే ఉద్దేశంతో ఎక్స్‌పాండు చేయకుండా ఉడండం అంటే ప్రజలను మనం దెబ్బ కొట్టిన వ్యక్తులం అవుతాము. ప్రజలకు అందుబాటులో లేనటువంటి వ్యక్తులం అవుతాము. కాబట్టి వెంటనే ఎక్స్‌పాండు చేస్తే ఎంతైనా సమంజసంగా ఉంటుందని నేను మ న వి చేస్తున్నాను.
11-40 a.m. టూరిజం విషయంలో ఒక మాట చెప్పవలసిఉంది. ఇక్కడ టూరిస్టు హోటల్స్ కట్టేవారికి, టూరిస్టు సెంటర్స్ కట్టేవారికి మనం కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువగా లోన్ తీసుకవచ్చి—వారికి ఇప్పిస్తే మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి టూరిస్టు సెంటర్స్ అభివృద్ధి కావటానికి అవకాశం ఉంటుంది. విదేశస్థులు ఇక్కడకు వచ్చి నప్పుడు మనం వారికి సరైన సదుపాయాలు కలుగజేయలేక పోతున్నాము. కాబట్టి దీనిని ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహించాలి. కేంద్రప్రభుత్వం నుండి ఎక్కువగా ఇండివిడ్యువల్స్‌కు లోన్స్ ఇప్పించే మార్గం చూడాలని కోరుతున్నాను. అన్ని రాష్ట్రాలకన్నా మన రాష్ట్రము సినిమా పరిశ్రమలో చాలా వెనుకబడిఉన్నది: మనం సినిమా పరిశ్రమలో వెనుకబడి ఉన్నాము. మన రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభి వృద్ధి చేసుకొనటానికి కావలసిన సదుపాయాలు ఉన్నవి. తిరుపతి కొండమీదతిరుమలై లో టి. టి. డి. గాని, ప్రభుత్వం గాని స్టూడియోలు ఎందుకు నిర్మించకూడదని అడుగు తున్నాను. అక్కడ స్టూడియోలు నిర్మిస్తే మన సినిమా పరిశ్రమ అక్కడ బ్రహ్మాండ

ముగా అభివృద్ధి చెందుతుంది. హైదరాబాద్‌లో బ్రహ్మానందచిత్రపురి ప్రారంభించారు. స్టూడియో కట్టడం మధ్యలో ఆగిపోయింది ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లేదు. అది అసంపూర్తిగా నిలిచిపోయింది. తిరుమలైలో స్టూడియో నిర్మిస్తే చాలా సౌకర్యంగా వుంటుంది భాగ్యనగరంలో నిర్మించే స్టూడియోలే కాకుండా తిరుపతి కొండమీద తిరుమలైలో టి. టి. డి.ని ప్రోత్సహించిగాని లేక ప్రభుత్వము స్వంతంగా గాని స్టూడియో నిర్మించినట్లయితే మద్రాసు నుండి నిర్మాతలు వచ్చి అక్కడ చిత్రాలు నిర్మించటానికి ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్రపరిశ్రమ అభివృద్ధి కావటానికి వీలవుతుందని ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమ అభివృద్ధి కావటానికి తిరుమలై అనువైన స్థలమని చెబుతున్నాను. ప్రభుత్వము ప్రభుత్వ ఎంప్లాయీస్‌కు సైకిల్ లోను హవుస్ లోన్ ఇవ్వటానికి చాలా జాప్యం చేస్తున్నది. వారి జీతాలనుండి ఆ లోన్ రాబట్టుకొనే అవకాశం ఉన్నది కాని వారికి ఆ లోన్స్ ఇచ్చే విషయంలో అనవసరమైన కాలాయాపన జరుగుతున్నది. ఎట్లాగూ వారి జీతంలోనుండి ఆ లోన్ ఎమౌంట్ కట్ చేసుకొంటారు వారికి జాప్యం లేకుం— లోన్ దొరికే ఏర్పాటుచెయ్యాలి. ఎవరైనా లోన్ కొరకు అప్లికేషన్ పెట్టుకొంటే–ఆ ఎస్టాబ్లిష్‌మెంట్ వారే లోన్ శాంక్షన్ చేయటానికి ఆ ఎన్ జి. ఒ, లనే డబ్బు అడిగే పరిస్థితి ఉన్నది. ఉద్యోగుల దగ్గరే డబ్బు తీసుకోవడం చాలా ఘోరమైన విషయము. డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అరుణాచలంగారు సీనియర్ మెంబర్ కాదు. వారికంటె సీనియారిటీ ఉన్న వ్యక్తులను ఇగ్నోర్ చేసి వారికి ఇచ్చారు. వారు రాష్ట్రమంతటా పర్యటిస్తున్నారు. వారు ఏ కోరికతో జిల్లా కేంద్రాలన్నీ పర్యటిస్తున్నారో తెలుసుకోవలసిఉంది. అక్కడ ఏమి గోల్‌మాల్ జరుగుతోందో–అది సి ఐ డి. కి సి. బి. ఐ. కిఅప్పగించి వారిపై నిఘా పెట్టాలని కోరుతున్నాను సర్‌సిల్క్ ఫ్యాక్టరీ–అది కోటీశ్వరుల ఫ్యాక్టరీ. వారికి మన ప్రభుత్వం 63 లక్షల లీటర్స్ ఆల్కహాల్ ఇస్తున్నది. వారికి 4 అణాలకు ఇస్తున్నది వారు అదంతా బ్లాక్‌మార్కెట్‌లో అమ్మేస్తున్నారు. కాదంటారా ? 4 సం. ల క్రిందట వారు పట్టుబడ్డారు. మీరు ఏమి చేశారు ? ఈ 4 సం. ల నుండి ఆ ఫైల్ ఏమయినది ? దానిమీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు ? ఆ ఫైల్ సెక్రెటేరియట్‌లో మాయమైనది. అది యదార్థం కాదా ? ఇక్కడ ఉన్నటువంటి ఆల్కహాల్ చాలక ఉత్తరప్రదేశ్‌నుండి మనం ఆల్కహాల్ దిగుమతి చేసుకొంటున్నాము. ఉత్తరప్రదేశ్‌నుండి ఆ సరుకు తెచ్చుకోటానికి యీ సర్‌సిల్క్‌కు పర్మిట్ ఇవ్వకుండా, మీరు ఉత్తరప్రదేశ్‌నుండి దిగుమతి చేసుకొంటున్న సరుకును వారికి ఇస్తున్నారు మీరు ఎందుకు రిస్క్ తీసుకొంటున్నారు ? మనమే ఒకప్రక్క ఇంపోర్టు చేసుకొంటున్నప్పటు–వారికి ఇంపోర్టు చేసుకొనటానికి లైసెన్సు ఇస్తే పోతుందికదా. రిస్క్ తీసుకొని, ప్రభుత్వం ఇంటర్ మీడియరీగా వ్యవహరించి యీ కోటీశ్వరుల కొరకు బ్లాక్ మార్కెటీర్స్ కొరకు ఎందుకు పాటు పడాలి? జిల్లా అడ్మినిస్ట్రేషన్‌లో కలెక్టర్ మోనార్క్‌గా ఉన్నారు. వారు సర్వాధికారి, ప్రతి డిపార్ట్‌మెంట్‌మీద వారికి కంట్రోలు పెట్టారు. ఒకప్రక్క అధికార వికేంద్రీకరణ చేస్తామని నినాదం చేస్తూ మరొక ప్రక్క అధికార కేంద్రీకరణ చేస్తున్నారు అది మంచిది కాదు ఐ ఎ ఎస్. ఆఫీసర్స్ దేశానికి రాజులు మాదిరిగా తయారైనారు. అట్లాంటిది లేకుండా అధికార వికేంద్రీకరణ జరిపి అన్ని డిపార్టుమెంట్స్‌కు స్వేచ్ఛ ఇవ్వాలని కోరుతున్నాను. మార్కెట్టు సెంటర్స్‌కు వెళ్లటానికి మనం రోడ్స్ నిర్మాణం చేయాలి ఇలిసిట్ లిక్కర్‌ను మనం కంట్రోలు చేయక

పోతే ప్రతి రోజు యీ శాసనసభలో అనేకమంది ప్రమాదాల వార్తలు వినవలసిన ఖర్మ ఏర్పడుతున్నది. ఫైర్ యాక్సిడెంట్స్ జరిగినపుడు మనం రిలీఫ్ సకాలంలో అందించాలి. ఇపుడు అలస్యం చేస్తున్నాము. ఆ జాప్యాన్ని నివారించాలని కోరుతున్నాను.

శ్రీ పి. కిషన్‌రావు (చేవెళ్ల) :— అధ్యక్షా మహాశయా, హైదరాబాద్ జిల్లా తొమ్మిది తాలూకాలలో కూడుకొని ఉన్నది. హైదరాబాద్ సిటీని ఒక జిల్లాగా, మిగతా ఆ 6 తొమ్మిది తాలూకాలను వేరే జిల్లాగా చేయాలని కోరుతున్నాను. ఆ 9 తాలూకాల జనాభా 13 లక్షలు ఉన్నది. కాబట్టి హైదరాబాద్ సిటీని వేరే జిల్లాగా చేసి ఇపుడు మునిసిపల్ కమీషనర్‌గా ఉన్న ఐ. ఎ. ఎస్. ఆఫీసర్‌ను రెవిన్యూ కలెక్టర్ కమ్ కమీషనర్‌గా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇపుడు హైదరాబాద్ జిల్లాలో — జిలా కోఆపరేటివ్ ఆఫీసర్, సిటీ కోఆపరేటివ్ ఆఫీసర్ అలాగే హైద్రాబాద్ జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్, హైదరాబాద్ సిటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉన్నారు. అలాగే రెవిన్యూ కలెక్టరేట్‌నుకూడ సిటీకొరకు రూరల్ తాలూకాలకొరకు వేరువేరుగా చేసి రూరల్ తాలూకాలకు వేరే కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పూర్వము హైదరాబాద్ నిజామ్ కాలములో సుబేదారు పద్ధతివలె మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌ను 5 డివిజన్స్ చేసి, డైరక్టరేట్స్‌ను బోర్డు ఆఫ్ రెవిన్యూను రద్దుచేసి డిసెంట్రలైజ్ చేసి డివిజనల్ అధికారికి ఎక్కువ అధికారాలు పవర్స్ బాధ్యతలు యిస్తే పరిపాలన సక్రమంగా నడుస్తుంది. ఐదు డివిజన్స్‌చేస్తే — ఇంకో ఐదు పట్టణాలు అభివృద్ధి కావటానికి అవకాశం ఉంటుంది. ఇపుడు ఒక్కొక్క డైరక్టరేట్‌లో అసిస్టెంట్ డైరక్టర్స్ జాయింట్ డైరక్టర్స్ రాష్ట్రమంతటా తిరగటానికి చాలా పెట్రోలు ఖర్చవుతున్నది. ఒక్కొక్క డైరెక్టరేట్‌లో 4, 5 అసిస్టెంట్ డైరక్టర్స్, 2, 3 జాయింట్ డైరక్టర్స్ ఉంటున్నారు. వారిని కమీషనర్స్ అని పేరుపెట్టి ప్రతి డివిజన్‌కు వేసినట్లయితే, వారు ఆ డివిజన్‌లో ఉన్న జిల్లాలే టూర్ చేసి అడ్మినిస్ట్రేషన్ మీద సరైన నిఘా ఉంచగలుగుతారు. పెట్రోలు తక్కువగా ఉన్న ఈ సమయంలో పెట్రోలు వాడకంకూడ కొంత తగ్గుతుంది. ఎకనామిక్ పాయింట్ ఆఫ్ వ్యూ దృష్ట్యా కూడ యీ డివిజన్స్ ఏర్పాటుచేయటం అవసరం. హైదరాబాద్ సిటీతోబాటు వేరే జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కూడ డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌గా అభివృద్ధి కావటానికి అవకాశం ఉంటుంది. క్లీన్ అడ్మినిస్ట్రేషన్ కావాలంటే మన రాష్ట్రాన్ని ఐదు డివిజన్స్‌గా చేయటం చాలా అవసరము. మేము ఎం. ఎల్. ఏ.లము, మంత్రులకు, ఐ. ఎ. ఎస్. ఆఫీసర్స్‌కు లెటర్స్ వ్రాస్తే ఎక్‌నాలెడ్జ్ చేయటంతప్ప సమాధానం రాదు. మేము ఏదైనా సమస్య వారి దృష్టికి తెచ్చినపుడు ఎక్‌నాలెడ్జ్ చేసిన మూడు మాసాలలోపల విచారణచేసి, ఆరు నెలలలోపల ఆ సమస్య పరిష్కారం చేసేటట్లు ఉంటే చాలా సక్రమంగా ఉంటుంది. నేను రెండు సంవత్సరాల క్రిందట లెటర్ వ్రాస్తే దానికి పరిష్కారం ఇంతవరకు కాని యిటువంటి సమస్యలు ఎన్నో ఉన్నవి. అది అవుతుంది—లేదా—కాదు—అని నిక్కచ్చిగా చెబితే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు) :—అధ్యక్షా, నేను మొదటినుండి మనవి చేసుకొంటున్నాను. మన ప్రజాస్వామికం సుస్థిరంగా ఉండాలంటే-ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జ్యూడిషియరీ—యీ మూడు కూడ సమంగా ఉండాలి. ఇప్పటికీ-ఎగ్జిక్యూటివ్ యీ లెజిస్లేచర్ మీద, జ్యూడిషియరీమీద పెత్తనం చేయటం మానలేదు. ఇవాళ డిమాండ్ లెజిస్లేచర్ డిమాండ్, దాదాపు-Legislature has become the slave of the executive. మన లెజిస్లేచర్‌లో ఆ ఎగ్జిక్యూటివ్ ఏదైనా చెయతలిస్తే ఉంది, లేంపోతే లేదు. ఆ పద్ధతిలో మన లెజిస్లేచర్ తయారైనది. లెజిస్లేచర్ ఇపుడు ఇండిపెండెంట్ అని ఏదో రాజకీయ ప్రపంచకోసం చెబుతున్నా—it is purely dependent on the executive. It must be truly independent of the executive. అది చాలా అవసరము. ఇపుడు ఉన్నటువంటి డబ్బు ఎగ్జిక్యూటివ్ చేతిలో ఉండటంవల్ల—వారు గుటకాయస్వాహా చేస్తూ—లెజిస్లేచర్‌ను చిన్నచూపు చూస్తున్నారు. లెజిస్లేచర్‌లో వర్క్ చేస్తున్న స్టాఫ్‌కు ప్రతి స్టేటులో లెజిస్లేచర్ సిట్టింగ్స్ ఉన్నప్పుడు వారికి అదనంగా అలవెన్స్‌గాని, నెలకు 35 రూ॥ లు అదనంగా గాని యిస్తున్నారు. మన లెజిస్లేచర్‌లో ఇంతవరకు అది ఇవ్వటంలేదు. దానికి కారణం-మన లెజిస్లేచర్‌పై ఎగ్జిక్యూటివ్‌వారి పెత్తనం ఎక్కువ అయినది కాబట్టి ఈ లెజిస్లేచర్‌లో ట్రూలీ డెమాక్రటిక్ ప్రాసెస్ ఎక్కువగా జరుగుతుందికాబట్టి ఇక్కడి స్టాఫ్‌కు ఎక్కువగా అలవెన్స్ ఇవ్వవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇక్కడ పెట్టిన డిమాండ్స్‌లో దండుగమారి డిమాండ్స్ చాలాఉన్నవి. ఇందులో చాలా డిమాండ్స్‌లో డబ్బు రెడ్యూస్ చేయవలసిన అవసరం కనబడు తున్నది మనకు రెండు డిపార్ట్‌మెంట్స్ ఉన్నవి. ఒకటి, జి. ఎ డి. జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ రెండు-డి ఎ.డి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్. ఈ రెండూ జి. ఎ డి. డిపార్టుమెంట్స్. వీటిని ఎంతైనా తగ్గించవలసిన అవసరం ఉంది. ఇవాళ పొలిటికల్ పెన్షన్స్ తీసుకొనేవారు చాలామంది పొలిటిక్స్‌లో బాగుపడినవారుతప్ప పొలిటిక్స్‌లో బాధపడినవారులేరు. ఇవాళ —Political pensioners are actually the political profiteers· ఇవాళ వారికి ఇంకా అదనంగా పెన్షన్స్ యిస్తున్నారు స్వాతంత్ర్యంకోసం ఉన్నదంతా పాడుచేసుకొన్న వారికి పెన్షన్ ఇవ్వవలసినదే. వారికి అంతో ఇంతో ఇచ్చినా ఫరవాలేదు. కాని మనం ఎవరికి యిస్తున్నాము ? రాజకీయాలను వాహనంగా చేసుకొని బాగుపడిన వారికి ఇస్తున్నాము. ఆ పద్ధతి మారాలని మనవి చేస్తున్నాను.

ఈ విధంగా పంచాయితీరాజ్ డిపార్టుమెంటు యున్నది. పంచాయితీరాజ్ 11-50 a.m.
డిపార్టుమెంటులో నూటికి 80 వంతులు దుర్వినియోగం తప్ప ఉపయోగం లేదు. ఇన్‌ఫర్మేషన్, పబ్లిసిటి, టూరిజం వీటి సంగతి ఎంత తక్కువ చెపితే అంత మంచిది. ఇవి దాదాపు అవసరం లేని డిపార్టుమెంట్సు. వీటివల్ల స్టేట్‌కు జరిగే ప్రయోజనం లేదు ఇవి పూర్తిగా తీసివేసినా ఫరవాలేదు. చాల తగ్గిస్తే మంచిది. మా లెక్కల ప్రకారం 10 11, కోట్ల రూపాయలు వీటిలో నుంచి తగ్గించే ఆస్కారం యున్నది. తీసివేసిన డబ్బుతో మరి కొన్ని యింప్రూవ్ చేయవలసిన డిపార్టుమెంట్సు ఉన్నాయి. లెజిస్లేచర్‌ను యిండిపెండెంట్‌గా చేయాలి. లా డిపార్టుమెంటు సెక్రటేరియట్‌లో యున్నది. లా డిపార్టుమెంటు అని పేరుతప్ప

It is most illegal department వారు చూసేది లేదు సరైన యాక్షన్ యిచ్చేది లేదు. లా డిపార్టుమెంటును హైకోర్టుకు ఎటాచ్ చేసి డ్రాఫ్టింగ్ అంతా హైకోర్టు నుంచి తెప్పించుకున్నట్లయితే మనకు యిన్ని బాధలు లేకుండా ఉంటాయి. Law Department of the Secretariat has become more bureaucratic than the other departments. ఎక్సైజు డిపార్టుమెంటు నుంచి మనకు 35 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. కాని దీనికి పెట్టే ఖర్చు మాత్రం 289 లక్షల రూపాయలే. దమ్మిడి యిన్‌కం కానటువంటి పోలీసు డిపార్టుమెంటు మీద 22 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. 35 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఎక్సైజ్ డిపార్టుమెంటు మీద రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామంటే యిది పోలీసు రాజ్యమా తమరే ఆలోచించండి. ఎక్సైజ్ డిపార్టుమెంటు చాల రిస్కీగా ఉన్నటువంటి డిపార్టుమెంటు. కాంట్రాక్టర్స్, బూట్ లెగ్గర్స్ వీరు ఈ నాడు రాజ్యం చేస్తున్నది. ఈ నాడు మన ప్రభుత్వం ఏది చేస్తున్నా కూడ Excise contractors and bootleggers are the only people now ruling the entire State. వీళ్ల మీద అజమాయిషి చేయాలంటే చాల రిస్కుతో కూడినటువంటిది. చాల ఉదహరణలు మనకు తెలుసు. దాని చెకింగ్‌కు వెళ్లేటట్లయితే కత్తులతో, తుపాకులతో దాడి చేసిన ఉదహరణలు మనకు చాల తెలుసు. వారికి ప్రొటెక్షన్ లేదు. వీరు లో పేయిడ్ ఎంప్లాయీస్. వెహికల్స్ లేవు. ఆర్మ్స్ లేవు. ప్రొటెక్షన్ లేదు. వీటివల్ల చాల నిరుపయోగం అయిపోతున్నది. ఒక ఉదాహరణ తీసుకోండి. ఆల్కహాల్ చాల తక్కువగా యున్నది. ఇతర రాష్ట్రాల నుంచి మనం తెచ్చుకోవాలని అనుకుంటున్నాము వైడ్ లేక్ కంపెని యున్నది. మనకు తెలుసు. ఆ విషయమై 341 కూడ వచ్చినది. ఒక డాక్టర్‌ను హింసపెట్టడం విషయం చర్చకు వచ్చినది. అందులో 50,000 litres of Alcohol is found to be deficit. దానిమీద విచారణ ఏమి జరిగింది ? ఏమి విచారణ జరగడం లేదు. స్టేట్ బ్రూవరీస్ వీరంతా చేస్తున్నటువంటిది తప్పు తలిపూ వారికి యిందులో ఏమి ఆస్కారం లేదని మనవిచేస్తున్నాను. పెన్షన్ ఇచ్చేటటువంటి ఆఫీసర్స్ కొంతమంది ఉన్నారు. పెద్ద స్టేట్స్‌తో పోల్చి చూసుకున్నట్లయితే మనం గవర్నమెంట్ సర్వెంట్స్‌కు యిచ్చేటటువంటిది చాల పూర్ పెన్షన్. దానిని యింక్రీజ్ చేయవలసిన అవసరం యున్నది. గవర్నమెంట్ సర్వెంట్స్ అంటే అంతా గవర్నమెంట్ సర్వెంట్సే. గవర్నమెంట్ సర్వీస్ నుంచే బైటకు వచ్చేటప్పటికి లక్షలు గడించిన గవర్నమెంట్ సర్వెంట్స్ ఉన్నారు. తినడానికి తిండిలేనటువంటి గవర్నమెంట్ సర్వెంట్స్ ఉన్నారు. ఆ రకమైన కాటగరైజ్ చేసి ఎవరైతే ఏమి లేకుండా మిగిలిపోయారో వారి పెన్షన్స్ యింక్రీజ్ చేయవలసిన అవసరం యున్నది. నాచురల్ కెలమటీస్‌లో సహాయం చేసే నిమిత్తం కొంత అమౌంట్ చేశారు. మనకు నేచురల్ కెలామిటీస్ చాల వస్తున్నాయి. మనకు సౌత్‌వెస్టు మాన్‌సూన్ ఫెయిల్ అయింది. ప్రతిచోట ఫామిన్ కండిషన్స్ మొదలు అయ్యే సూచన యిప్పుడిప్పుడే కనపడుతున్నది. ఇటువంటి వాటికి చాల యింక్రీజ్ చేయవలసిన అవసరం యున్నది. అది యింక్రీజ్ చేయాలి. లోన్స్ టు గవర్నమెంట్ సర్వెంట్స్. ఈ లోన్స్ కూడ అంతే. ప్రతిదీ కూడ ఎక్జిక్యూటివ్‌లో హైక్లాస్‌గా ఉన్నటువంటి పెద్ద పెద్ద ఆఫీసర్స్

ఏమి లాభాలు వచ్చినప్పటికి ఉపయోగపడుతున్నారు తప్ప లో పెయిడ్ ఎంప్లాయీస్‌కు ఏవిధంగాను రావడం లేదు. లోన్స్ యింక్రీజ్ చేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. ప్రకాశం (అద్దంకి) :— అధ్యక్షా, మినిష్టర్‌గారు ప్రవేశపెట్టిన 15 డిమాండ్స్ ఏకగ్రీవంగా అడ్మిట్ చేస్తూ నాకు అవసరమైన విషయాలలో ఎన్న చిన్న మార్పులు చేస్తే బాగా ఉంటుందని చెప్పదలచుకొన్నాను. మొదట టూరిజం డిపార్ట్‌మెంట్ విషయంలో చెప్పదలచుకొన్నాను. చీఫ్ మినిస్టరుగారు టూరిజం డిపార్ట్‌మెంట్ మినిష్టర్‌ను చాలా గొప్పగా సెలక్ట్ చేశారు. వారు చాలా సార్లు ప్రపంచ యాత్ర చేసి వచ్చారు. వారు టూరిజంను సాంగోపాంగంగా చేయగలరని సెలక్ట్ చేశారు. నా కాన్‌స్టిట్యుయన్సిలో చిన్న చిన్న విషయాలు ఉన్నాయి. దేవస్థానాలు అవి. అవి చూడమని చెప్పాను గాని వాటిని దర్శించలేదు. వాటిని ఒకసారి దర్శించి మంచిగా చేయమని కోరుతున్నాను అద్దంకి దగ్గరగా సింగకొండ అని దేవాలయం యున్నది. అక్కడ ప్రతి రెండు రోజులకు పూజలు పునస్కారాలు ఎక్కువగా జరుగుతూ ఉంటాయి. లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం రెండు దగ్గర దగ్గరగా ఉండడంవల్ల ప్రజలు చాలా దూరం నుంచి వస్తూ ఉంటారు. వారికి అక్కడ ఏమి అనుకూలాలు లేవు సత్రం లేదు. రెస్ట్ హౌస్ కూడ లేదు. అక్కడ రెస్ట్ హౌస్ అయినా కట్టించవలసియున్నది. డబ్బు లేదని మినిష్టర్‌గారు చెప్పవచ్చు. డబ్బులేకపోతే బీదవాడు భాగ్యవంతుడి దగ్గర అప్పు తీసుకోవడం సబబుగానే ఉంటుంది. మనం బీదవాళ్లం అయినప్పుడు వెంకటేశ్వరస్వామి భాగ్యవంతుడ గా ఉన్నారు, కాబట్టి వారి దగ్గర కొద్దో గొప్పో బాకీ తీసుకువచ్చి కట్టించడం మంచిదని నా ఉద్దేశ్యం. దాని చుట్టూ భవనాశ చెరువు అని 14 ఎకరాలు యున్నది. ఆ చెరువు ఒడ్డున ఈ దేవాలయం యున్నది. వర్షపాతం ఎక్కువగా వచ్చినప్పుడు భగవంతుడు కొంతవరకు మునిగిపోతాడు ఆంజనేయస్వామి కొద్ది రోజులు నీళ్లలోనే ఉండవలసి వస్తుంది అది మంచి పని గాదు. దానిని రికన్‌స్ట్రక్షన్ చేయడానికి ప్రయత్నం చేయాలని మినిష్టర్‌గారిని కోరుతున్నాను ఇది అద్దంకికి ఒకటి న్నర మైలు దూరంలో యున్నది. దారి కూడ సరిగా లేదు దానికి సరైన రోడ్డు వేసి మమ్ములను, భగవంతుడిని ఉద్ధరించవలసిందని కోరుతున్నాను. క్రొత్త పట్టణం అనే ఊరు ఒంగోలు దగ్గరగా యున్నది అది సముద్రానికి దగ్గరగా యున్నది. అక్కడ ఆదినారాయణస్వామి, రాజగోపాలస్వామి గుడి యున్నవి. అది దివ్యమైన సెంటర్. ఆ సెంటర్‌ను అభివృద్ధి చేయడం పిలిగ్రిమేజ్‌కు చాల బాగా ఉంటుంది. ఒంగోలులో టూరిస్ట్ రెస్ట్ హౌస్ కట్టాలని వారికి యిచ్చారు. గాని చాల విషయాలు కాగితాలు మీదనే ఉన్నాయి. యింప్లిమెంట్ చేయలేదు. వాటిని యింప్లిమెంట్ చేసి ప్రజలకు టూరిస్టు ప్రజానీకానికి మంచి చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలి (ఖమ్మం) :— అధ్యక్షా, జనరల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినంతవరకు కొన్ని పాయింట్స్ నాకు ఉన్న కొద్ది సమయంలో చెప్పదలచుకొన్నాను. అనేక సందర్భాలలో అనేక మంది చెపుతూ వచ్చారు. దీనిని సంస్కరించడానికి గత 13 సంవత్సరాలనుంచి చెప్పుకుంటూ వచ్చాము. కాని దీని సంస్కరణ

మాత్రం కనబడలేదు. ప్రభుత్వానికి తలబరువుగా ఉన్నటువంటి కొన్ని సంస్థలను రద్దు చేయాలని స్పష్టంగా కొన్ని పర్యాయాలు చెప్పుకొన్నాము. మరీ మోయలేనటు వంటి బరువుగా తయారైనది గవర్నరు పదవి. గవర్నరు పదవి తగ్గించమని అనేక పర్యాయాలు, అనేక సందార్భాలలో అనేక డిమాండ్స్‌మీద మనం అప్పుడప్పుడు అను కుంటూనేయున్నాము దానితోపాటు మనకు రెవెన్యూ బోర్డు అనేది చాల తలబరువుగా ఉన్నది. కనీసం దానిని రద్దు చేయడానికి ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను

12-00 noon ఇకపోతే, యీ అధికారులు క్రింది నుంచి పైదాకా అవినీతిని బాగా ప్రోత్సహించు కుంటున్నారు. తమకుతాము, పైవాడికి ఆ పైవాడు ఆ పైవాడికి ఆపైవాడు యీ విధంగా ప్రజాయుతమైన స్కీములను ఇంప్లిమెంటు చేసేటప్పుడు. కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, రాజకీయ వేత్తలు కూడా కలిసి యీ విధంగా చేస్తున్నారు. ఈ దుబారాను, అవినీతిని అరికట్టడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు? స్పష్టంగా వచ్చిన కేసులలో కూడ ఎలాంటి తీవ్రమైన చర్యలు గైకొంటున్నారో అర్థంకాకుండా వుంది. ఈ విషయమై తీవ్రంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా, ప్రభుత్వం యీ నాడు వ్యత్యాసాలను తగ్గించడానికి అనేక పర్యా యాలు, అనేక సందర్భాలలో, అనేక నిర్ణయాలు తీసితీసి చెబుతున్నారు. కాని, పెద్ద జీతాలవారికి మాత్రం పరిమితులు పెట్టకుండా ఆలస్యం చేస్తున్నారు. దీనివలన ప్రభుత్వానికి ఎంత తలబరువు వున్నదో ఆలోచించాలని కోరుతున్నాను అదేవిధంగా, ఇప్పుడు మనకు మంత్రులు పెరిగే సూచన లేదుగాని, సెక్రెటేరియెట్‌లో కూడా కొన్ని భాగాలను రద్దు చేయాలని అనేక పర్యాయాలు అనుకుంటున్నాం. ఇప్పుడే శ్రీనివాసుల్‌రెడ్డిగారు చెప్పినట్లు, ఇంకా ఎక్స్‌పాన్షన్ చేయాలని అంటున్నారు. నిజంగా ప్రజాస్వామ్యయుతంగా మనం వుండాలంటే యిప్పుడు ఏ పోర్టుఫోలియోస్ ఎవరు చూస్తున్నారో అవి అట్లాగేవుంచి, పరిపాలనా సౌలభ్యం కొరకు మంచిదేగాని, ప్రభుత్వం మొయ్యలేనివిధంగా, ప్రజలను పీడించే పద్ధతిలో ప్రజల సొమ్మును దుర్వి నియోగం చేసే పద్ధతిలో యిది పెంచరాదని, యిది మొయ్యరాని విధంగా వుండకూడదని నా అభిప్రాయం. ఈ నాడు లేకపోయినా, భవిష్యత్తులోనయినా యిది ఆలోచించాలని నేను మనవిచేస్తున్నాను.

ఇంకొక విషయం—మన ప్రభుత్వం, మంత్రివర్గం, మనరాష్ట్రానికి రావలసిన, మనరాష్ట్ర అవసరానికి కావలసిన నిధులను రాబట్టడానికి సరియైన రిప్రజెంటేషన్ చేయడం లేదనేది వున్నది. దానిని గురించి ఆలోచించాలి. ఈ విషయమై, యీ సందర్భంలో నేను లోతులికిపోను, వేరే డిమాండ్లుపై వచ్చినప్పుడు మాట్లాడు కోవచ్చు. సరిఅయిన నిధులు రాబట్టకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించలేము. ఆ విధంగా రాబట్టడంలో ఇంకా వైఫల్యం కొనసాగిస్తే మాత్రం ప్రభుత్వంపై అసంతృప్తి తప్పకుండా ఉంటుందని మనవి జేస్తున్నాను.

ఇక, ప్రభుత్వ యంత్రాంగంలో లంచగొండితనం మూర్తీభవించి, నూటికి నూరుపాళ్లు నగ్నంగా తాండవిస్తున్నది. దీనిని అదుపులో వుంచడానికి, లేదా దీనిని సంస్కరించడానికి చేసిన ప్రయత్నాలన్నీ కూడా విఫలమైనవి. ఇకముందయినా, కట్టు దిట్టంగా అదుపు చెయ్యడానికి, అరికట్టడానికి ప్రయత్నం చెయ్యాలి. అట్లా చేయకపోతే లాభంలేదని మనవిజేస్తున్నాను.

ఇంక, నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తున్నది. జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నవి. వాటిని అరికట్టడానికి మేము అనేక ప్రత్యామ్నాయ మార్గాలు సూచించడం జరిగింది. ఆహారధాన్యాల టోకువ్యాపారాన్ని గవర్నమెంటే చేపట్టాలి. ఆరకంగా టేకోవర్ చేయకుండా, యీ సమస్య పరిష్కారం కాదు. మధ్య దళారీలు, డీలర్సు, మిల్లర్సుపై ఆధారపడి ప్రజలడబ్బు కొల్లగొట్టడం, ప్రజలను అనేక బాధలకు గురిచేయడం మంచిది కాదు. ఇది ఆలోచించాలి జిల్లా అధికారులు: జిల్లా పరిపాలనకు సంబంధించినంత వరకు, ఆర్ డి. ఓస్, డిప్యూటీ కలెక్టర్సు పోస్టుసు కంప్లీట్‌గా తీసివేసి, డైరెక్టుగా—ఇప్పుడు బ్లాకు ప్రాతిపదికపై అడ్మినిస్ట్రేషన్ జరుగుచున్నది కాబట్టి బి. డి. ఒస్, తహసిల్దారు హోదాగలిగి వున్నారు కాబట్టి, డైరెక్టుగా కలెక్టరుకే వుంచితే పరిపాలనకు సౌలభ్యంగా ఉంటుందని మనవిజేస్తున్నాను

ఇంక, ఇవాళ ఎక్సైజ్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. చాలా దారుణంగా వున్నది దొంగ వ్యాపారం జరుగుతున్నది, హర్రాజులు, గ్రూప్సు పెట్టి ధనాఢ్యవర్గాలకు లాభం కలిగించే పద్ధతికి స్వస్తి చెప్పాలి.

తరువాత. ఇంత పబ్లిసిటీ డిపార్టుమెంటు వుంది. రోజూ ఒక దైవాన్నిగురించి, ఒక మతాన్ని గురించి చెప్పడం జరుగుతున్నది. ఇది దారుణం. సెక్యులర్ స్టేట్ అని చెబుతూ యింకోవైపున యిది ప్రోత్సహించడం మతాతీతంగా వుండడం కాదు. దీని అరికట్టాలని నేను మనవి జేస్తున్నాను

శ్రీ ఇ. గోపయ్య (సూర్యాపేట) :— అధ్యక్షా, ఈ రోజు డిమాండ్సులో ముఖ్యంగా అబ్కారీ శాఖ గురించి నేను కొన్ని ప్రతిపాదనలు చేయదలచుకొన్నాను. అబ్కారీ శాఖలో వస్తున్న డబ్బంతా కూడా ఎవరి ద్వారా వస్తున్నది ? దీనిని ప్రభుత్వం గాని, అధికారులుగాని ఎవరూ గమనించడం లేదు. మనవిజేస్తాను. అబ్కారీ శాఖకు వస్తున్న ఆదాయానికి కారకులైన గీత కార్మికులను ప్రభుత్వంగాని గుత్తేదార్లుగాని ఇంకా ఎవరూ గమనించే విధానం కనబడడంలేదు. ఒక కంపెనీలో, ఒక మిల్లులో 400 మందిగాని, 500 మందిగాని కార్మికులుంటే వారికి సరియైన రక్షణ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ మొత్తం—ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోనున్న కొన్ని లక్షల మంది గీతా పారిశ్రామికులున్నా, వారికి మాత్రం ఎటువంటి రక్షణ లేదు వారు చెట్టు మీద నుంచి పడినా, చచ్చినా, కాలు చెయ్యి విరిగినా ఏ మాత్రం రక్షణ లేదు. ప్రత్యేకమైన కార్మిక చట్టాల ద్వారా, యీ వికలాంగులయినవారికి, కాలు చెయ్యి విరిగి వృత్తికి పనికిరాకుండాపోయినవారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని తమద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

గీత పారిశ్రామికులను సంఘాలు పెట్టుకుని అభివృద్ధికమ్మని చెబుతున్నారు. ఇపుడరకు గీత పారిశ్రామిక సంఘాలకు యిచ్చాము, ఇకముందు కూడా యిస్తున్నాం గాని, గీత పారిశ్రామిక సంఘాన్ని తీసుకునే సందర్భంలో, 50 సంవత్సరాల నుంచి పై 9వేలు గుత్తేదార్లు వంద రు. లు వున్నదానిని 1100 వరకు పాట పెంచి, గీత పారిశ్రామికులకు స్వల్పమైన లాభం కూడా కలగనివ్వకుండా, ప్రభుత్వానికి నష్టం చేసే విధంగా జరుగుతున్నది. దయచేసి మినిమమ్ ఏర్పాటుచేసి, యీ చెట్లమీద వారికి

యీ రకం అడ్డను తొలగించాలని, లేకపోతే గీత పారిశ్రామికులకు ఎలాంటి లాభం లేదని మనవిజేస్తున్నాను.

ఇంకొక విషయం, ప్రతి సంవత్సరం పంది రూ. లకు అయిదు రూ.లు చొప్పున పెంచే విధానం వుంది దానికి గత సంవత్సరం ప్రభుత్వం మాఫీ యివ్వడం జరిగింది.

ఇంక, యీ తాడిచెట్లు యీతచెట్లు యీ మైరేజీల విషయంలో కమీషనర్ గారికి అధికారం వుంది ఇందులో అన్యాయం జరుగుతున్నది. మైరేజీల విధానాన్ని రద్దుచేసి, శాశ్వతంగా, గీత పారిశ్రామికులు యీ హక్కులు పెట్టుకునే అవకాశం కల్పించాలి పట్టేదారుకు మొదట్లో యిస్తున్నట్లుగా ఇవ్వాలి ఇంకొక విషయం, ఆబ్కారీ శాఖలో ఉద్యోగాలలో హరిజనుల శాతం చాలా తక్కువగా ఉన్నది అన్ని డిపార్టుమెంట్సు లోకంటనే అంతకంటె తక్కువగా యీ డిపార్టులో వుంది. కనుక, ఇప్పుడు కొత్తగా తీసుకునే ఉద్యోగాలలో వీరికి కనీసం 15 శాతం ప్రకారంగా నయినా తీసుకుని అవకాశం కల్పిస్తారని మనవిజేస్తూ నాకు యీ అవకాశం యిచ్చి నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12-10 p.m. శ్రీ ఎల్ నారాయణ (సికింద్రాబాదు): అధ్యక్షా, శ్రీకాకుళం తాలూకాకు సంబంధించిన గత నాలుగైదు సంవత్సరాలనుంచి వరుసగా వర్షాలు లేకపోవడం వల్ల డ్రౌట్ కండిషన్సు ఏర్పడ్డాయి దానివల్ల వ్యవసాయానికి నీరు లేకపోవడమేగాక, ఎండాకాలం వచ్చేటప్పటికి త్రాగడానికి కూడా నీరులేకపోవడం జరుగుతోంది. అండర్ గ్రౌండ్ వాటర్ సోర్సెస్ టాప్‌చేసి—ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని బావులను త్రవ్వించి నట్లయితే మంచినీటి కొరత కొంత తగ్గుతుంది.

ప్రతి సంవత్సరమూ ఫ్లడ్స్ వస్తున్నాయి. వాటివల్ల నష్టం ఏర్పడుతోంది. నష్ట పరిహారం యివ్వడానికి ప్రభుత్వానికి సోమత లేక బాధలు పడుతూవుంటాం. ఫ్లడ్ రిలీఫ్ మెజర్సు బదులు, ఫ్లడ్ కంట్రోలుకే ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్న ట్లయితే ప్రజలకు సహాయకారిగా వుంటుందని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం తాలూ కాకు సంబంధించి 17 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన డ్రైన్ ఛానెలు వున్నది. ఆ ఛానెలులో ప్రతి సంవత్సరం కూడా ఇసుక మేట వేయడం, పంట్లు పొంగి రావడం వల్ల ఓపెన్ హెడ్—ఆ ఛానెలులో నీరు ప్రవహించకపోవడం, ఆ 17 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన ప్రజానీకం నానా అవస్థలు పడడం జరుగుతున్నది. క్రిందటి సంవ త్సరం వరదలవల్ల ఓపెన్ హెడ్ ఛానెలు రెండు ఫర్లాంగులు దూరం మేట వేయడం వల్ల మంచినీటి చుక్క కూడా రాకపోవడం వల్ల 17 వేల ఎకరాలలోవున్న వరి నాట్లు—వేసినమట్టుకు, వర్షాలు పడనిచోట ఎండిపోయాయి. వేయనిచోట్ల అటాగే వున్నాయి. ఈ విషయమై నాలుగేండ్లుగా ఆందోళన జరుపుతున్నప్పటికీ కూడా ఏమీ చేయడం లేదు. క్రిందటి సంవత్సరం ఛీఫ్ ఇంజనీర్లు కూడా వచ్చారు ఎస్టి మేట్సు తయారు చేసినప్పటికి కూడ నిర్మాణం యింతవరకూ కాలేదు. వెంటనే యిసుక మేట తీయించి నీరు వచ్చేటట్లు చూడకపోతే శ్రీకాకుళం తాలూకాలోవున్న ప్రజలంతా కూడా బాధలు పడవలసివుంటుంది అందువల్ల తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి కూడా రిప్రజెంటేషను యిచ్చాము. శ్రీకాకుళంలో

హయత్‌నగర్ గ్రామం ఫైర్ యాక్సిడెంటు వల్ల పూర్తిగా తగులబడింది. టెంపొరరీగా ఒక యింటికి 30 రూపాయల చొప్పున వందరూపాలు చొప్పున రిలీఫ్ కలెక్టరు యిచ్చినప్పటికి అది ఎందుకూ పనికిరాకుండా పోయింది. ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాము. వారులమ డిస్క్రిషనరీ ఫండు నుంచి కొంత యిస్తామని చెప్పారు. ఇంతవరకూ ఆ సహాయం కూడా జరగ లేదు.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్-మన స్టేటులో దీని గతి ఎక్కడవున్నదో, మనం ఎక్కడ వున్నామో తెలియకుండా ఉన్నది.

آکاشی اوپر - زمین نیچے اور ہم بیچ میں ہیں ہیں -

ఈ యిన్‌ఫర్మేషను శాఖ చాలా దిగజారిపోయిన పరిస్థితులలో వున్నదని మనవిచేస్తున్నాను. బ్లాకు లెవెలులో బి.డి.ఓ.లు వున్నారు. సినీ ఆపరేటర్సు ఉన్నారు. వారి పని ఏమిటి ? జీతభత్యాలు లేకుండా—యీ సినీ ఆపరేటర్సును—ఎక్‌టెన్షనుచేస్తున్నారు. వారికి పనిలేదు. పని కల్పించాలని కోరుతున్నాను. రేడియో ఇంజనీర్సుకు తగిన సిబ్బంది వేస్తున్నాము కానీ పబ్లిక్‌రిలేషన్సు ఆఫీసర్సుకు యివ్వడం లేదు.

టూరిజానికి 10 లక్షల 30 వేలిచ్చారు. దీనికి ఒక మంత్రి పదవి. దీనికి ఒక మంత్రిని పెట్టి—టూరిజం అంటే ఏమి చేయాలో అర్థంకావడంలేదు. టూరిజానికి సెంట్రలు గవర్నమెంటు ఎయిడ్ నుంచి తెస్తామంటున్నారు. వెంటనే ఆ పని చేయించాలి. స్పెషల్ కోచెస్ అండ్ గైడ్స్ మెయిన్టెయిన్ చేయవలసిన అవసరమున్నది. ఎక్సయిజు శాఖలో లంచగొండితనం ఎక్కువగా ఉన్నది. టాడీ దుకాణాలలో లిక్కర్ త్రాగి చాలామంది చనిపోతున్నారని రిపోర్ట్సు వచ్చినా దుకాణాల వారిపైన కేసులు కూడా పెట్టలేదు. బీద ప్రజానీకం చనిపోతూ వుంటే ప్రభుత్వం కళ్లుమూసుకొని ఊరుకుంటున్నది. అది ఫుడ్ ఎడల్ట్రేషన్ యాక్టు క్రింద రాదు అంటారు. దీనిని దాని క్రిందకు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, 13 డిమాండ్సు మీద ఒకేసారి మాట్లాడవలసి వచ్చింది. ఇది చాలా కష్టమైనా, మాట్లాడాలి. వీటిమీద చర్చను ప్రారంభిస్తూ శ్రీరాములుగారు—యితర మిత్రులుకూడా చాలా విషయాలు చెప్పారు. కాంగ్రెసు పార్టీ ముందుపెట్టుకున్న లక్ష్యాలు, కాంగ్రెస్ డిక్లేర్ పాలసీలు అమలు చేయాలంటే అన్నిటికంటే ముందు మనం బూజుపట్టిన పాత విధానాల నుంచి, రెలిక్స్ ఆఫ్ ది పాస్టు నుంచి బయటపడాలి. అట్లాకాకుండా ఆ చెడ్డ వారసత్వాన్ని బుజాన్ని వేసుకొని ముందుకుపోలేము. ఇటువంటి విషయాలలో నిర్దాక్షిణ్యంగా ఉండాలి, డెసెసివ్ స్టెప్స్ తీసుకోవాలి. అసలు ముందు గవర్నరుపోస్టు ఉన్నది. ఇది ఒక కాస్ట్లీ లగ్జరీ. కొన్ని లక్షల రూపాయల ఖర్చు దానిమీద. 68 వేల రూపాయలు కేవలం వారు మందులు తినడానికట. దేశంలోజనం ఆకలితో సగం చస్తుంటే —తిండిలేక మంచినీళ్లు లేక చస్తుంటే గవర్నరుగారిమీద డిన్నరులకు, భోజనాలకూ ఖర్చు చేస్తున్నారు. ఈ యుగంలో, మారిన పరిస్థితులలో యిటువంటివి పట్టుకు కూర్చోవడం—రెలిక్స్ ఆఫ్ ది పాస్టును యింకా వదులుకోలేక బాధపడడమే అవుతుంది. కూర్చుని లేపలేనివారిని తీసుకువచ్చి యిక్కడ పెడతారు—రెండు రెక్కలూ పట్టుకొని

తీసుకురావాలి వారిని— ఇటువంటి పోస్టులు ఎందుకు? రెండవది కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్, పాలసీ యింప్లిమెంటు కావాలంటే ఏ లీడర్ ఆఫ్ ది గవర్నమెంట్ అయినా—మన రాష్ట్రంలోనే కాకుండా సెంటరులో కూడా - పాలసీలను యింప్లిమెంటు చేసే కాబినెట్ మొట్టమొదట ఎసెస్ చేసుకోవాలి. కాబినెట్‌లో ఎవరైనా ప్రభుత్వం తీసుకున్న లక్ష్యాలకు భిన్నంగా వుంటే వారిని బయటకు పంపాలి. వారిని కాబినెట్‌లో వుంచడంవల్ల వారి పాలసీలు యింప్లిమెంటు కావని తెలుసుకోవాలి. పేదలకు వ్యతిరేకంగా, భూస్వాముల భూములు పోతాయని బాధ పడేవారూ, యజమానులకూ, కార్మికులకూ వివాదం వస్తే యజమానులపక్షాన కొమ్ము కాసేవారూ వున్నంతకాలం—వారిని పట్టుకున్న బూజు దులిపి మరమ్మతు చేయలేకపోతే కాబినెట్‌లోనే వారిని వుంచుకుంటే అనుకున్న పాలసీలను అమలు చేయడం చాలా కష్టమవుతుంది. డిక్లేర్డు పాలసీలకు కమిటెడ్ అయివున్నవారు కాబినెటులో వుండేటట్లు చేయాలి. అక్కడ యీ మరమ్మతు ప్రారంభిస్తే తప్ప క్రింది డిపార్టుమెంటు లెవెలునుంచీ సరిచేసుకోవడం సాధ్యం కాదని చెబుతున్నాను. మినిస్టర్సుకు పర్సనల్ సెక్రటరీస్ వుండడానికీ—సిబ్బంది ఎక్కువ అయిందని నేను బాధ పడను. ప్రభుత్వానికి వున్న సిబ్బంది ప్రజల సమస్యలపై శ్రద్ధ తీసుకొని, ఫైల్సు కదిలించడంలో కానీ, పని చేయడంలోకానీ లెజిస్లేచర్లకు ఎంతవరకు బాధ్యత వహిస్తున్నారు అనేది సీరియస్‌గా చెకప్ చేసుకోవలసివుంటుంది. ఇక్కడ మంత్రులు చెప్పే సమాధానాలు చూస్తే ఆశ్చర్యకరంగా ఉంటాయి. సాలూరు మునిసిపాలిటీలో మెంబర్సు అంతా ఎన్నికైన తరువాత రెండు గ్రూపులుగా చేరి రెండుచోట్ల సమావేశమై యిద్దరు చైర్మనులను ఎన్నుకొన్నారు. ఆ రెండింటినీ కూడా గెజిటులో నోటిఫై చేశారు. ఎందుకు యిట్లా నోటిఫై చేశారంటే— గెజిటులో నోటిఫై చేస్తే నాకేమి సంబంధంఅన్నారు మంత్రిగారు. వారిని యిక్కడకు తీసుకువచ్చి పెట్టినప్పుడు — ఇట్ యీజ్ ఎ బాచ్ ఆఫ్ యిల్లిటరిట్ పీపుల్ అనే యింప్రెషన్ బయటవారికి కలగకుండా వుండాలి కదా.
20 p.m. ప్రతీది వచ్చింది ఇక్కడ చదివితే, ఏమని ఉంటే, ఇందులో ఇట్లా ఉంది, పన్నేమి చేయమంటావు అంటే, అదే ప్రతికలలో వస్తే, ప్రజలకు అర్థమయేది ఒకటే— సెక్షన్‌లో వ్రాసి పంపినది ఏదో మంత్రిగారు చదువుతున్నారు అనే అభిప్రాయం కలుగుతుంది. ఇటువంటి ఇంప్రెషన్ కలిగించకూడదు. అది హౌస్ మీద కూడా రిఫ్లెక్షన్ అవుతుంది. ఇక మంత్రుల టూర్సు గురించి, మంత్రుల టూర్సు గురించి చెబుతాను. 1952 లో రాజగోపాలాచారి గారి ముఖ్యమంత్రి గా ఉండగా—వారితో మిగతా విషయాలలో అభిప్రాయ బేధం ఉన్నప్పటికి ఈ విషయం చెప్పాలి— కలెక్టరుకు అప్పటికప్పుడు చెబితే తక్షణం చర్య తీసుకునేవారు. జిల్లా కలెక్టరును మీరేమిటి ఈ పని చేయలేదని అడిగితే, ఏమి చేయమంటారు, ఏ మీట నొక్కడానికి మంత్రులు వస్తూనే ఉంటారు, వారితో పాటు డిపార్టుమెంటల్ హెడ్స్ వస్తారు, మా పని గుంజీలు తీయడం అవుతోంది, మా ఫార్టునైట్లీ ప్రోగ్రాములు ఫెయిల్ అవుతున్నాయి అంటున్నారు. అటువంటి పరిస్థితి కలిగించకుండా, పబ్లిక్ ఇంపార్టెన్స్ ఉంటేనే టూర్సు వేసుకునే పద్ధతి ఉండాలి. అప్పుడు జిల్లా లెవెలులో అధికారులు వారు చేయవలసిన పనులు చేయగలుగుతారు. ఈ పద్ధతిని మంత్రులు విధిగాపాటించేట్లు చేయాలి. ఇక్కడ హౌస్ కమిటీలు అనేకం ఉన్నాయి. పబ్లిక్ ఎకౌంట్స్

కమిటీ అనేక రిపోర్టులు ఇచ్చింది. కొన్ని రికమెండేషన్స్ తిరిగి చేస్తుంటారు ఇంప్లిమెంట్ చేయకపోతేనే కదా తిరిగి తిరిగి వ్రాయవలసి వచ్చేది.

(Mr. Speaker in the Chair)

హౌస్ కమిటీ రికమెండేషన్స్ ఉన్నప్పుడు డిపార్టుమెంట్లు ఇంప్లిమెంట్ చేయాలి. దానిపై సమాచారం పంపాలి పి.ఎ.సిలో మాకు కావలసిన సమాచారం రాదు. డిపార్టుమెంట్ హెడ్ రాడు. వేరే వంప మందిని తీసుకవస్తారు. వారుండి చెప్పాలి కదా. వీటిపై జాగ్రత్త వహించి డిపార్టుమెంటల్ ఫంక్షనింగ్ సరిగా జరిగేట్లు చూడాలి. లెజస్లేచర్ స్టాఫ్ విషయం ఒకటి చెప్పాలి. ఇప్పుడు చాలా హెవీ వర్క్ ఉంటుంది అనుకోండి. అది అందరూ అంగీకరిస్తారు. ఎసెంబ్లీ, కౌన్సిలు సమావేశమైనప్పుడు చాలావర్క్ ఉంటుంది. సమావేశాలు లేనప్పుడు వర్క్ ఉండదనే ఒక ఇంప్రెషన్ ఉంది. అదే కారీ చేస్తున్నారు. మనకున్న వాల్యూం ఆఫ్ వర్క్ కాని హౌస్ కమిటీలు, జాయంటు సెలక్టు కమిటీలు, ఇతర ఇంక్వైరి కమిటీలు వీటి వర్క్ అంతా చూసుకోవలసి ఉంటుంది. అంటే ఇతర సమయాలలో కూడా తీరని పరిస్థితులుంటాయనేది దృష్టిలో పెట్టుకుంటే వారికి రిమ్యునరేషన్ స్పెషల్ స్కేల్సు ఏమైనా ఇస్తారో, లేక టెంపరరీ రిలీఫ్ ఏదైనా ఇస్తారో ఆలోచించవలసిన అవసరం ఉంది. వారి డిమాండ్సు, ప్రమోషనల్ యాస్పెక్ట్స్ దృష్టిలో పెట్టుకోవాలి. లెజిస్లేటివ్ కౌన్సిలు గురించి మరల పరిశీలించాలని కోరుతున్నాను. రిలిక్స్ ఆఫ్ ది పాస్టులో ఇది కూడ ఒకటి. కౌన్సిల్సు పెట్టే విషయంలో డా. అంబేద్కర్‌గారు రాజ్యాంగ సభలోనే చెప్పారు—

"Speaking for myself I cannot say I am very strongly presupposed in favour of the Second Chamber. It is like the Carate's egg, good only in parts."

రాజ్యాంగ సభలో ఉండిన టి టి. కృష్ణమాచారి గారు కూడా తమ అభిప్రాయాన్ని ఈ విధంగా చెప్పారు.

"Speaking for myself I am in sympathy with many of those who oppose the idea of the introduction of the Second Chamber in the Provinces."

అందుకే అవసరమైన చోట పెట్టుకోవాలని క్లాజు పెట్టుకున్నారు. మధ్య ప్రదేశ్‌లో లేకుండా చేసుకున్నారు. పశ్చిమ బెంగాలులో మొదట ఉన్నా, తరువాత తీసివేసుకున్నారు. పంజాబులో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనధికార తీర్మానం వచ్చింది కౌన్సిలు ఎత్తివేయడానికి. అధికార తీర్మానం పెడతామని అన్న మీదట దానిని విత్‌డ్రా చేసుకున్నారు. తరువాత అకాలీ దళ్‌లో చీలికలు వచ్చి ప్రభుత్వమే పోయింది అన్ని రాష్ట్రాలలోను కౌన్సిల్సు ఇప్పుడు కూడా లేవు. దీనిని ఎందుకు ఉంచాలని నేను అంటున్నాను. ఇబ్బంది లేదు కదా అనవచ్చును. ఇబ్బంది కూడా ఉంది. ఫ్రెంచి ఎసెంబ్లీలో మాట్లాడుతూ ఎబ్ సయిన్ ఒక మాట చెప్పారు.

"If the Second Chamber dissents from the First, it is mischievous. It if concurs, it is redundant. The law is the will of the people and the people cannot have two wills on the same subject."

ఆ సమస్య మనకు రాలేదు కాని వచ్చే పరిస్థితులుంటాయి. మద్రాసులో డి.ఎమ్.కె. పార్టి గెలిచిన తరువాత ఎసెంబ్లీలో వారు మెజార్టీగా ఉన్నా, కౌన్సిలులో కాంగ్రెసు వారు తిష్ట వేసుకుని కూర్చున్నారు. పశ్చిమ బెంగాలులో యునైటెడ్ ఫ్రంటు

ప్రభుత్వం వచ్చినప్పుడు 1961 లో ఎసెంబ్లీలో 220 స్థానాలలో 180 స్థానాలున్నా, కౌన్సిలులో 16 స్థానాలే ఉండడంవల్ల డెడ్‌లాక్ వచ్చింది. ఏదైనా బిల్లు డిలే అవుతుంది. పంజాబులో కొయలిషన్ వచ్చినప్పుడు కౌన్సిలులో మెజార్టీగా ఉన్నారు. అధికారంలో ఉంటున్న కాంగ్రెసు పార్టీ ఎన్నికలలో ఓడిపోయినా ఈ కౌన్సిలు అనే దానిని సేఫ్టీ వాల్వ్‌గా పెట్టుకున్నారు. దీనిని రద్దు చేయడానికి ప్రభుత్వమే ఒక రకంగా ముందుకు రావాలని చెబుతున్నాను. పశ్చిమ బెంగాలులో తీర్మానం వచ్చినప్పుడు బి.సి. రాయి వద్దు అంటూంటే సిద్ధార్థ శంకర్ రే సరాసరి పోయి మేము బలపరుస్తామని అంగీకారం తెచ్చుకుని యునానిమస్‌గా పాస్ చేయడం జరిగింది. అటువంటిదే ఇక్కడ కూడా చేయాలి. ఓడిపోయిన వారికి ఇది ఒక పాకెట్ కాన్‌స్టిట్యుయెన్సీగా ఉంటున్నది. ఓడిన వారికి ఇక్కడ స్థానం ఇవ్వాలి. "to aid party bosses. to distribute patronage" ఇవన్నీ చెప్పడం వచ్చిన తరువాత దీనిని జాగ్రత్తగా పరిశీలించి వెంటనే చేయడం అవసరమని చెప్పదలచుకున్నాను. ఎడ్మినిస్ట్రేటివ్ మెషినరీ గురించి శ్రీరాములు గారు చాలా విషయాలు చెప్పారు. 1957 లో ఒక ఎకానమీ కమిటీని వేసారు. వారు కొన్ని రికమెండేషన్స్ చేసారు. 1960 లో ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీని వేసారు. దాని రికమెండేషన్స్ ఉన్నాయి. 1962లో స్టాండింగ్ ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ అని పర్మనెంటుగా పెట్టారు. చీఫ్ సెక్రటరీ ఇద్దరు సీనియర్ ఆఫీసర్లు అందులో సభ్యులుగా ఉంటారు. 1964 ఏప్రెలులో తిరిగి ఒక ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీని వేసాము రికమెండేషన్స్ వస్తున్నాయి. వీటిని సీరియస్‌గా తీసుకుని, ఇతర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, వీటిని ఎట్లా ఇంప్లిమెంట్ చేయాలనే దానిపై సభకు రిపోర్టు ఇచ్చి ప్రభుత్వ అభిప్రాయాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తే ఏమైనా చెప్పగలుగుతాము. ఇంతవరకు అది లేదు. 1964 ఏప్రెలులో ఎందుకు వేసారు? ఇప్పుడుండే యంత్రాంగానికి వెల్ఫేర్ స్టేటుకు డెమాక్రెటిక్ సిస్టంకు సరిపోయే ఎడక్వెసీ ఉందా లేదా రివ్యూ చేయాలి అన్నారు. ఫంక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ ఎట్లా ఉండాలి, ఇప్పుడు ఉన్నది సైంటిఫిక్‌గా ఉందా, లేక అర్కాయిక్‌గా ఉందా పరిశీలించి సూచనలు ఇవ్వాలి అన్నారు. అన్ని లెవెల్సులోను రెస్పాన్సిబిలిటీ: ఇనిషియేటివ్ ఎంకరేజి చేయడానికి సూచనలు ఇవ్వాలి అన్నారు. ఇదంతా టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చెప్పారు. అంతేకాదు. ఇంటర్ డిపార్టుమెంటల్ కోఆర్డినేషన్ ఎట్లా ఉండాలి, అది లేకపోవడం వల్ల ఇస్యూలు పెరిగిపోరాయి, డిలే పెరిగిపోతుంది. వీటిని కూడా పరిశీలించాలని టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య ఉండవలసిన సంబంధం, పబ్లిక్ రిలేషన్స్ విషయం కూడా చెప్పాలి అన్నారు. ఫైల్సు డిస్పోజల్ ఎట్లా ఉండాలి, కంప్లయింట్స్ వచ్చినప్పుడు ఎట్లా తొందరగా డిస్పోజల్ ఇవ్వాలి, వీటిపై కూడా సలహాలు ఇవ్వాలి అన్నారు. కరప్షన్ అరికట్టడానికి మార్గాలు చెప్పాలి అన్నారు. వీటినన్నింటిని బాగా పరిశీలించి వారు రిపోర్టు ఇచ్చారు. అనేక అభిప్రాయాలుండవచ్చును. వెనుక ఉన్న అభిప్రాయాలు ఈ నాడు మారి ఉండవచ్చును. వారు కామెంట్ చేసింది ఏమిటంటే—"Our machinery is not adequate for the realisation of ideals" ఈ విధంగా వారు చెప్పిన తరువాత ఎడెక్వెసీ రావడానికి ఏ రికమెండేషన్స్ ఇంప్లిమెంట్ చేయాలనే విషయమై శాసన సభకు అవగాహన ఉండాలా, లేదా? ప్రభుత్వం వేయాలని అంటేనే వేసిన కమిటీ ఇది. ప్రజలలో చాలా అసంతృప్తి

ఉందని అన్నారు. దీనిపై స్టెప్స్ తీసుకోవాలంటే పరిశీలించి చేయాలా, అక్కర లేదా అంటున్నాను. దీనికి ఒక మెకానిజం సృష్టించి స్టెప్స్ తీసుకోవాలి. మనకు 86 హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్ ఉన్నాయి, వాటిని 60 కు తగ్గించాలని అన్నారు. నా ఉద్దేశంలో వాటిని ఇంకా తగ్గించవచ్చును. ఎందుకు ఈ గురవయ్య సంతానం ? చీట్ల పేకలో పొడి ముక్కల్లా ఉంటున్నాయి ఎందుకింత 12-30 p.m. పెడుతున్నాం ? వీటిని తగ్గించుకుంటే డిలేస్ తగ్గుతాయి. టాప్-హెవీ అడ్మినిస్ట్రేషను ఉండదు. ఎకానమీ జరుగుతుంది. ఎకానమీ అనగానే ఎన్. ఎం. ఆర్.లను తీసివేద్దామనుకుంటారు. ఖాళీలను ఫిల్ అప్ చేయికూడదంటారు. ఒక కమిటీ రికమెండు చేసిన తరువాత వాటిని ఎందుకు తగ్గించకూడదు ? వీటన్నిటికి సైంటిఫిక్ లైన్స్‌మీద రీ-ఆర్గనైజ్ చేయాలి. పబ్లికు హెల్తుకి మునిసిపల్ అడ్మినిస్ట్రేషనుకి సంబంధం ఏమిటి? ఈ రెండు శాఖలకు ఒక మినిస్టరు ఈ పాలిగామి ఎందుకు ? ఒక భార్యకు యిద్దరు మొగుళ్ళా ? ఒక శక్రటరీకి యిద్దరు మినిస్టర్సు ఒక మినిస్టరుకి యిద్దరు శక్రెటరీలు. ఈ రకమైన పద్ధతి లేకుండా సైంటిఫిక్ లైన్స్‌మీద విభజించి తగ్గించి, ఇక్కడ వున్న మినిస్ట్రీకి ఉన్న సంబంధాలలో చాల జాగ్రత్తగా సంబంధం ఉండే పద్ధతిలో చేయాలి. డెడ్‌లాక్స్‌ను క్రియేట్ చేయడానికిప్రయత్నం జరుగుతుంది. ఒక శక్రటరీ యిద్దరు మినిస్టర్సు చెప్పినట్లు చేయడంలో కాన్‌ఫ్లిక్టు వచ్చినప్పుడు చీఫ్ మినిస్టరుగారికి ఇది ఒక ప్రాబ్లముగా తయారౌతుంది. ప్రతి కాబినెట్టులో ఇటువంటి ప్రాబ్లమ్సు వస్తున్నవి. ఇప్పటికైనా రీ ఆర్గనైజు చేయాలి. బోర్డ్ ఆఫ్ రివిన్యూను రద్దు చేయాలని 1957లో ఎకానమీ కమిటీ రికమెండు చేసినది రీ ఆర్గనైజు చేయండి, డివిజను లెవెలులో కమిషనర్సును వేయాలని చెప్పారు. 1964లో రిఫారమ్సు కమిటీ కూడా రికమెండు చేసింది. ఇది 1786లో బ్రిటిషువారి హయాంనుంచి వస్తున్నది. అడ్మినిస్ట్రేషనులో డిలే కాకుండా, ఎఫిషియంటు ఫంక్షనింగు కోసం ఎట్లా చేయాలనేది థరో డిస్కషను చేసిన తరువాత కమిటీ చేసిన రికమెండేషన్సును దృష్టిలో పెట్టుకుని చేయడానికి ప్రయత్నం చేయడం చాలా అవసరం క్రిందికి వెళ్ళేటప్పటికి ఒక రకంగా కాన్‌స్టిట్యుయెన్సీలు ఒక రకంగా రెవిన్యూ ఫిర్కాలు, యింకొక రకంగా ఎక్సైజు డిపార్టుమెంటు ఒక రకంగా అనేక రకాలుగా సంబంధం లేకుండా యూనిట్సు డివైడు చేయడంలో చాలా చిక్కులున్నాయి. మంగళగిరి సమితిలో 5 గ్రామాలను తాడికొండ సమితిలో పెట్టారు. పెదకాకాని తీసుకుపోయి మంగళగిరిలో పెట్టారు. కేవలం పొలిటికల్ రీజన్సుతో పెట్టారు అలా కాకుండా సరియైన పద్ధతిలో డిలిమిటేషను జరగాలి. ప్రజలకు బాధ లేకుండా రివిన్యూ పనులు, రిజిస్ట్రేషను పనులు, సమితి పనులు చేసుకోడానికి ఒకే చోట చేసుకోడానికి వీలుగా రీ ఆర్గనైజు చేయవలసి ఉంది. అసమర్ధత ఎక్కడ ఉంది ? రెండు ఊర్లు మార్చడానికి అవస్థపడుతున్నారు. ఇంత వరకు చేయలేకపోయారు. దీనిని రీ ఆర్గనైజు చేయడానికి వెంటనే ప్రయత్నం చేయాలి. పీపుల్స్ యింటరెస్టులో యిది చాలా అవసరం. డిపార్టుమెంటల్ డిలేస్ గ్రుడ్డి దర్బారుగా ఉన్నవి. వెంగళరావుగారు చాలా సీరియస్‌గా స్టెప్స్ తీసుకోవాలి. తాడిపత్రి మునిసిపాలిటీ కమిషనరు అక్కడ కొంత మంది ఎంప్లాయీస్ విషయం ఒక జీ. ఓ. క్లారిఫికేషన్ గురించి గవర్నమెంటుకు వ్రాస్తే ఇక్కడ ఆరు నెలల

తరువాత కనుక్కుంటె సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీలు, సెక్షను ఆఫీసరును పిలిస్తే మన దగ్గరనే ఉంది ఆ కాగితం అని చెబుతున్నారు. ఆ మాట చెప్పడానికి, తెలుసుకోడానికి ఆరు నెలలు పట్టింది. అప్పుడైనా తేలిగ్గా చెబుతున్నారు. డిపార్టుమెంటల్ డిలేస్ గురించి చెప్పాలంటే చాలా ఉంది. మినిస్టర్సు అర్జంటని వ్రాసినప్పటికి ఆ కాగితం సెక్షన్ ఆఫీసరు దగ్గర పడి ఉంటుంది. శ్రీరాములుగారు చెప్పినట్లు డిఫెండు చేయడం లేదు. సెక్రటరీలు, డిప్యూటీ సెక్రటరీలు, జాయింటు సెక్రటరీలు, అడిషనల్ జాయింటు సెక్రటరీలు అసమర్థులైతే మంత్రులు కూడా అసమర్థులైతే డిఫెండు చేసుకుంటారు. ఆచరణలో తెలుస్తూనే ఉంటుంది. కరప్షన్ విషయం ఎన్. జి. ఓ అసోషియేషను కూడా బాధ్యతతో ధైర్యంగా పని చేయాలంటాను. సర్వే డిపార్టుమెంటులో పనిచేసేవాడే పై ఆఫీసుకి పోయి తన కాగితం బయటపడడానికి డబ్బు ఖర్చు పెడితేగాని కాగితం కదలదు. టీచరు పోయి జిల్లా పరిషత్తులో యిచ్చుకుంటేనేగాని పని జరగదు. ఇలాంటివన్నీ అసోసియేషను కూడా చెక్ చేయాలంటే దానిని కాదన్నారు. గవర్నమెంటు అసమర్థతతో బాధ్యతతమది కాదని తప్పుకొనడానికి ప్రయత్నంచేయకుండా తప్పనిసరిగా యిపన్నీసరి చేసుకోవాలని చెప్పదలచుకున్నాను. రెలిక్స్ ఆఫ్ ది పాస్టును పట్టుకుని కూర్చోకూడదు. ముఖ్యమంత్రిగారి చేతిలో లాండ్ రెవిన్యూ పోర్టుపోలియో ఉంది. విలేజి ఆఫీసర్సు శిస్తు వసూలు చేస్తున్నప్పుడు పక్కా రసీదులు, పుస్తకాలున్నాయో, కౌంటర్ ఫాయిల్స్ యిస్తున్నారా లేదా ఎగ్జామిన్ చేయండి. తెల్ల కాగితం మీద చీటీ వ్రాసి యిస్తున్నారు. సర్వే నంబరు ఉండదు. ఇంత అసమర్థత ఉంది. స్వాతంత్ర్యంవచ్చి 27 సంవత్సరాలైనప్పటికీ ఈ యంత్రాంగంలో సోషలిజం స్థాపన గాని, వెల్ఫేరు స్టేటు నడుపుతామనుకుంటే ఈ యంత్రాంగాన్ని పూర్తిగా మరమ్మత్తు చేయనిదే అది సాధ్యం కాదని నేను ఖచ్చితంగా చెప్పగలను. చాలచోట్ల యిప్పటికి రసీదులు, కౌంటర్‌ఫాయిల్సు లేవు. దానివల్ల ఎంత మిసప్రాప్రియేషన్ జరుగుతుంది, ఎంత మిస్‌చీఫ్ జరుగుతుందో చెప్పడానికి వీలులేదు. పాస్‌బుక్సు యిస్తామని చెప్పి 10 సంవత్సరాలైంది. ఇనెఫిషియన్సీ ఆఫ్ ది గవర్నమెంటుకి సింబాలిక్‌గా 10 సంవత్సరాలనుంచి పాసుబుక్సు యివ్వడానికి చేతగాని గవర్నమెంటు మెషినరీ ఉందంటే సిగ్గుచేటుగా ఉంది కార్డ్సు పంచాలంటే కన్‌ఫ్యూషను, గందరగోళం తప్ప పని ఏమీ కావడం లేదు. అర్బన్ ప్రాపర్టీ సీలింగు సందర్భంలో ఎ. సి. బి. ఉంది, విజిలెన్సు కమిషను ఉంది. డిసిప్లినరీ ట్రిబ్యునలు దొంతర్లు ఉన్నాయి. ఒక ఎసెస్మెంటు నంబర్సు చెప్పి ట్రాన్సాక్షన్సు జరుగుతున్నవి. ఆ నంబరు గల అసెస్మెంట్సు ఉన్నవా లేదా రికార్డ్సు తెప్పించి చూడమంటే చూశారా? చూస్తే ఎంత బూటకమో ఎంత లంచగొండితనమున్నదో తెలుస్తుంది. రిజిస్ట్రేషను డిపార్టుమెంటులో ఏ రోజునైనాసరే రెండుగంటల తరువాత వెళ్లి ఏ రిజిస్ట్రేషను ఆఫీసులోకి వెళ్లి చూసినా కట్టలకుకట్టలు నోట్సు ఉంటాయి. మనసుంటే మార్గం ఉంటుంది. చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ఇండివిడ్యువల్ కేసులు చెప్పమంటారు. మేము చెబితే డిపార్టుమెంటు ఎందుకు డబ్బులు దండుగకు? అర్బన్ ప్రాపర్టీస్ విషయంలో ఎంక్వయిరీ చేయడం రెండు గంటలతరువాత రిజిస్ట్రేషను ఆఫీసులలో గల్లాపెట్టి అకస్మాత్తుగా తనిఖీచేయడం జరగాలి. దానిగురించి ముఖ్యమంత్రిగారు

సమాధానం చెప్పాలి. ప్రత్యేకముగా టూరిజానికి ఒక మంత్రిగారు వున్నారు. 12-40 p.m.
ఈ పోర్టుఫోలియో వున్న మంత్రిగారు జీతానికి తగినంత చాకిరీ చేయాలి. పని చేయాలి. మన రాష్ట్రానికి ఎంతమంది టూరిస్టులు వస్తున్నారు? ప్రోగ్రెస్ ఏమి వుంది అనేది ఏమీ ఈ డిమాండులో లేదు. ఈ డిపార్టుమెంటు అది కదుతోంది, ఇది కడుతోంది అని చెప్పారు. కోటి జనాభా గలిగిన బల్గేరియా దేశమునకు 30 లక్షల టూరిస్టులు వస్తారు. అక్కడ టూరిజం మీద 3 చోట్ల సీ సైడ్ రిజార్టుస్ కట్టారు. ఒక చోట 20 వేలు, ఇంకొక చోట 15 వేలతోను సన్నీ బీచ్ లోను కట్టారు. రేనాల్టు ఫ్యాక్టరీ సహాయముతో కట్టగలిగారు. అంత సీ కోస్టు, అంత రిపోర్టుస్ లేకపోయినా మనకు తగిన పద్ధతులలో మనకు వున్న చారిత్రక స్థలాలలో ప్లాను ప్రకారము డెవలప్ చేసుకొని రాష్ట్రానికి టూరిస్టులు ఎక్కువగా వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. దానికి కాంప్రెహెన్సివ్ స్కీము తయారుచేసుకొని చేయాలి. దానికదే రీసోర్స్‌ఫుల్ గా వుంటుంది. ఎక్కడా డబ్బు తీసుకొనవలసిన అవసరము వుండదు. అందువల్ల ఆ రకముగా చేయాలని మనవిచేస్తున్నాను, ఇన్ఫర్మేషను అండ్ పబ్లిక్ రిలేషన్స్. మన హిస్టరీ, హెరిటేజి రీసెర్చి చేసుకొని బయటకు తీసుకు రావాలి. చీరాలలో నేషనల్ మూవ్‌మెంటు వచ్చింది దాని రోల్ ఏమిటి? పెదనందిపాడు రోల్ ఏమిటి? పల్నాడు హనుమంతు చరిత్ర ఏమిటి? ఎందుకంటె మనము పుట్టకపూర్వము, మనము ఎరగకపూర్వము బ్రిటిష్‌వారిపైన అధిక పన్నులకు వ్యతిరేకముగా పోరాటము జరిపారని, చీరాల పౌరులు 6 మాసాల కాలము ఊరుబయట మకాము పెట్టి పోరాడినట్లు చరిత్ర వుంది. సత్యాగ్రహము చేసినట్లు పార్లమెంటు వచ్చిన గాథ వుంది. పల్నాటి హనుమంతు ఎండు మిరపకాయలు మేపాడని, మంచి నీరు కూడ ముట్టకుండా చేశాడని చెబుతారు. ఈ పోరాటాలన్ని ఎందుకు చేశారు, ఎట్లా చేశారు అని చూసినపుడు ఈనాడు మనము ఎక్కడ వున్నాము. మనము వారి వారసత్వమును పుచ్చుకొన్నామా లేదా అనేది చూడండి. అట్లాగే వరంగల్లులో యాంటీ నైజామ్ ఫ్యూడలిజానికి వ్యతిరేకముగా స్ట్రగుల్ జరిగినది వాటన్నింటిని తీసుకువచ్చి జాగ్రత్త చేయాలి. హిస్టారికల్ బేక్‌గ్రౌండ్ వున్న మన పూర్వీకుల చరిత్రను పెట్టుకొనవలసిన అవసరము మనకు ఎంతైనా వుంది. పల్నాటివీర చరిత్ర బుర్రకథ వింటూ వుంటాము. ఇవాళ వున్న మన ఆబ్జెక్టివ్‌కి అనుగుణముగా వాటిని ఉపయోగించుకొనడానికి ఇన్ఫర్మేషను డిపార్టుమెంటు ప్రయత్నము చేయాలి. మన రాష్ట్రములో వున్న వనరులు, కావలసిన అవసరాలు పార్లమెంటు మెంబర్స్‌కి బ్రీఫ్ చేసి కేంద్ర ప్రభుత్వానికి చెప్పే పరిస్థితి కలుగచేయాలి. మనకు ఢిల్లీలో ఒక ఆఫీసరు వున్నాడు. వారియొక్క పెర్‌ఫార్మెన్స్ ఏమిటి అనేది ఏమీ మనకు యివ్వలేదు. ఆయన ఏమి చేస్తున్నారనే సమాచారము కూడ ఇవ్వలేదు. ఏదైనా రిపోర్టు యిచ్చి వుంటే మనకు మాట్లాడడానికి అవకాశము వుండేది. ఒక ఆఫీసరును మన తరపున పెట్టిన తరువాత మన స్టేటు ఇంటరెస్టుస్ కాపాడుతున్నారా లేదా అనేది చూడవలసిన అవసరము వుంటుంది. ఇక ఎక్సైజ్ డిపార్టుమెంటు 20 కోట్ల రూపాయల ఆదాయమును తీసుకొంటున్నది. ఇల్లిసిట్ డిస్టిలేషను చాల ఎక్కువగా జరుగుతోంది. దానిని సరిచేయడము లేదు. ఒక దాని తరువాత ఇంకొకటి ఇక్కడ చర్చ జరిగిన తరువాత మరల జరుగుతున్నది అంటే దానికి కారణము ఏమిటి

చెబుతారు? మిథిల్ ఆల్కహాలును కల్తీ కలుపుతున్నారు. కొనుక్కుపోతున్నారు. దానిని అమ్మేవారిని అమ్మవద్దని చెప్పామా? 4 సం.లు జైలులో వేస్తున్నామా? దానిని వదిలేయండి. కామారెడ్డి దగ్గర ఒక గ్రామములో సీసాలతో వున్న ఒక మనిషిని సబ్ ఇనస్పెక్టరు చేత పట్టిస్తే కేసు లేకుండా మాఫీ అయిపోయింది. రిప్రజెంటేషను పైన ఆ సబ్ ఇనస్పెక్టరును అక్కడనుంచి ట్రాన్స్ఫర్ చేస్తే సిఫార్సు చేసి మరల అక్కడే వేయిస్తారు. దానికి ఆటల్ట్ అయినపుడు ఆ సబ్ ఇనస్పెక్టరే మరల చంపుతాడు. మంగళగిరిలో ఏ ఆఫీసరుపైన చర్య తీసుకోవాలో వారిపైన చర్య తీసుకొనలేదని సమాచారము వచ్చింది నేను పేరుపై చేసుకోకుండా చెప్పను. బంగారపు వస్తువులు పుచ్చుకొన్నట్లు, పట్టుచీరలు పుచ్చుకొన్నట్లు రికార్డ్లో దొరికితే బయటకు సమాచారము తీయలేదని తెలుస్తున్నది. సీరియస్ యాక్షను తీసుకోవాలి. డిటరెంట్ పనిష్మెంటు యివ్వాలి. చనిపోయే మందులు కలిపితే ఉరితీయాలని అడల్టరేషన్ పైన కేంద్ర ప్రభుత్వము చట్టము చేయబోతున్నది. ఉరి తీయడమే కాదు. నిలువునా కాల్చి చంపినా ఫరవాలేదు. వందల మందిని చంపే ఒకరిని చంపితే మిగతా వారు జాగ్రత్తగా వుంటారు. దేశము బాగుపడుతుంది. డెమక్రసీ, లీగల్ కోర్స్ అనే పరిస్థితి చూడకూడదు. ఇట్లా నలుగురి విషయములో చేస్తే మిగిలినవారు ఒళ్లు దగ్గర పెట్టుకొంటారు. గ్రూప్ ఆక్షన్స్ లేకుండా ఇండివిడ్యువల్కి యివ్వడానికి ప్రయత్నము చేయాలి. ప్రభుత్వము 4, 5 రూ.లకు అమ్ముతూ వుంటే వారు 10 రూ.లకు అమ్ముతున్నారు. రేటు తగ్గిస్తే నీరు కలుపుతున్నారు. విపరీతమైన లాభాలను సంపాదిస్తున్నారు. రేటు ఎక్కువ అయ్యేటప్పటికి ఇల్లిసిట్ డిస్టిలేషనుకు రిసార్ట్ అవుతున్నారు. అందువల్ల ప్రభుత్వము సప్లయి చేసే రేటు తగ్గించాలని కొంతమంది శాసనసభ్యులు ఒక మెమోరాండం యిచ్చారని తెలుస్తున్నది.

శ్రీ జె. వెంగళరావు :—ఏమి మెమోరాండము యిచ్చారు?

శ్రీ వి. శ్రీకృష్ణ :—కొంతమంది శాసనసభ్యులు మెమోరాండం యిస్తారో, యిచ్చారో తెలుసుకొంటాను. పరిశీలన చేయండి. పరిశీలించి రేటు తగ్గిస్తే ఇల్లిసిట్ డిస్టిలేషను వైపుకు పోకుండా వుండేటట్లు అరికట్టడానికి అవకాశం వుంటుంది. మనుష్యుల ప్రాణాలు పోతున్నవనేది దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ఇక జిల్లా కలెక్టర్స్ విషయము. ఈ మధ్య వారికి పూలదండల వ్యామోహము ఎక్కువయినది. వారు కొంచెము తగ్గించుకొనడము మంచిది. మీటింగులు పెట్టి పొగడ్తలతో సరిపోతుంది. అందువల్ల ఎఫిషియెంటు పరిపాలన చేయడానికి అవకాశము వుండేటట్లు చేయాలి. ప్రభుత్వ పాలసీకి అనుగుణ్యముగా వుందా లేదా వారి ఆలోచన అని చూసి ప్రొమోషన్స్ యిస్తే కొంత పరిస్థితి ఇంప్రూవ్ అవడానికి అవకాశము వుంటుంది.. అందువల్ల దానిని దృష్టిలో పెట్టుకొని చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, గౌరవసభ్యులు నిన్న, ఈ రోజు ఈ డిమాండ్సు అన్నింటిమీద మాట్లాడారు. పరిపాలనా యంత్రాంగము పనిచేసే తీరు, దానిని బాగు చేయడానికి ఏమి చేయాలనేదానిపైన ఎక్కువమంది సూచనలు చేశారు. ఇదివరకు జనరల్ డిస్కషన్ టైములోను, పోలీసు డిమాండుపైన మాట్లాడిన మాటలు తిరిగి చెప్పకుండా ఈ నాడు గౌరవసభ్యులు చేసిన మంచి సూచనలు సంబంధించి ప్రభుత్వము ఏమి చేయబోతున్నదనేది మనవిచేస్తాను. శ్రీరాములుగారు చెప్పిన

విషయాలు కొన్ని మంచివే. కొన్ని మాత్రము ప్రజా వ్యతిరేకమైనవి చెప్పారు. నేను వాటిని అంగీకరించను. వారు ఉపన్యాసము గుజరాతు, బీహారులో మొదలు పెట్టారు. మనము అలాంటి అపశకునాలు పలకకుండా వుండడము మంచిది. దేశానికి ప్రజాస్వామ్యానికి మంచిది.

Sri A. Sreeramulu :—I only expressed the same anxiety that it should not happen.

శ్రీ జె. వెంగళరావు :—గత 4,5 సం. లుగా జరిగిన ఉద్యమాలవల్ల వచ్చిన బాధను మనము అనుభవించాము. ఎంతో నష్టపడినాము. అందువల్ల అలాంటి ఉచ్చారణలు పలకకుండా వుండడము మంచిది. ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ గురించి బెర్నాడ్‌షా చెప్పినది కోట్‌చేశారు. వారుకూడ ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్. అది మంచిది కాదేమో అనుకొంటున్నాను. ఇక మిత్రులందరూ గవర్నరు పదవి, దాని ఖర్చు, లెజిస్లేటివ్ కౌన్సిల్ వుండాలా లేదా అనే దాన్నిగురించి చెప్పారు. అది మన చేతులలో వున్న పని కాదు. రాజ్యాంగములో ఆ నాడు మనము వ్రాసుకొన్నాము. దేశమంతటా వున్నదే మన రాష్ట్రములోనూ వుంది స్టేటు హెడ్ అయిన వారికి రెస్పెక్ట్ యివ్వడం అవసరమని చెబుతూ తీసివేయాలనే గౌరవసభ్యుల వాదనను అంగీకరించలేను. కౌన్సిల్ విషయములో శ్రీకృష్ణగారు, శ్రీరాములుగారు, ఇతర గౌరవసభ్యులు చెప్పారు. మనము అసెంబ్లీ సభ్యులము కాబట్టి దానిని తీసివేయాలని అంటున్నాము. దానిలో కూడా మంచి వారు వున్నారు. మంచి సలహాలను ఇస్తున్నారు. ఆ హౌస్ కూడా ఉపయోగపడుతున్నది. దానిని రద్దు చేయాలనడం మంచిది కాదు. దానిని కూడ అంగీకరించలేను. మంత్రుల పర్యటన గురించి గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. మంత్రులు ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు పర్యటనలు చేస్తూ కాలమును వృధాచేయకూడదని, ప్రభుత్వ డబ్బు దుబారా చేయకూడదనే అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. నేనుగాని, మిగతా మంత్రులు గాని ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు కాలమును వృధా చేస్తూ పర్యటనలు చేయము అని హామీ ఇస్తున్నాను. ఇలాంటి మంచి సూచనలను అమలు పరచడానికి ఆక్షేపణ లేదు. మనము చేయవలసిన పని చాలా వుంది. ఏ 400 మైళ్ళ దూరమునకు శంకుస్థాపనకి అంటూ వెళ్ళి డబ్బు దుర్వినియోగము చేయకూడదు. ఇటువంటి చిన్న విషయాలకోసము కాలాన్ని పాడు చేయకూడదు అని వారు చెప్పిన మాట ఏదైతే వుందో దానిని తప్పకుండా అమలు చేస్తాను మంత్రులు అమలు చేస్తారు. అది చాలా మంచిది అని మనవిచేస్తున్నాను.

జిల్లా కలెక్టర్ల గురించి శ్రీకృష్ణగారు చెప్పారు వారుకూడా ప్రజా నాయ 12-50 p. m.
కులు మాదిరిగా దండలు వేయించుకోవడం, ఊరేగింపులు జరిపించుకోవడం శంకుస్థాపనలు చేయడం, కాలనీలకు వారిపేరో, వారి భార్య పేరో పెట్టుకొనడం అటువంటి వాటికి అలవాటుపడ్డారు; నేను ముఖ్యమంత్రి అయినవెంటనే ఆర్డరు వేశాను. ఏ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్‌గాని, కలెక్టరుగాని, గవర్నమెంటు ఆఫీసర్స్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మానేయాలి. వారి పని చేయడం తప్ప ఇంకో పని చేయకూడదు. అని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. వాటిని స్ట్రిక్టుగా ఇంప్లిమెంట్ చేయటం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఎడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్‌మీద శ్రీరాములుగారు మంచి సూచనలు చేశారు. మన స్టేటులో ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ వేశాము. రిపోర్టు వచ్చింది. ఈ మధ్యనే కేంద్ర ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ రిపోర్టుకూడా వచ్చింది. దానిని పరిశీలిస్తున్నాము. శ్రీకృష్ణగారు సంవత్సరం పైచిల్లర అయింది వచ్చి, ఎందుకు చేయలేదు అని అడిగారు. అది పరిశీలనలో వుంది. మన రిపోర్టులో కూడా అనవసరంగా ఇంటర్‌మీడియట్‌గా కొన్ని ఆఫీసులు వుంటున్నాయి, అందువల్ల ఎబ్‌నార్మల్ డిలేస్ అవుతున్నాయి కనుక అది తీసివేస్తే బాగుంటుంది అని అందులో సూచించారు. సెంట్రల్ ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీలో కూడా డిస్ట్రిక్టుకు, తాలూకాకు మధ్య ఆటంకాలు తీసివేస్తే బాగుంటుందని చెప్పారు. అలాగే డిస్ట్రిక్టుకు సెక్రటేరియట్‌కు మధ్యవుండే ఆటంకాలు తొలగిస్తే బాగుంటుందన్నారు. వచ్చే సెషన్ లోపు క్యాబినెట్ దానిని పరిశీలన చేసి దమ పర్మిషన్‌తో ఇక్కడ డిస్కషన్ జరిపించి గౌరవ సభ్యుల సూచనలు తీసుకుని అన్నీ ఒకసారి కాకపోయినా మన రాష్ట్రంలో స్టెప్ బై స్టెప్ అమలు చేయడానికి, రెడ్ టేపిజంను, బాటిల్‌నెక్‌ను తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను తప్పక దృష్టిలో పెట్టుకొంటాము. ఎడ్మినిస్ట్రేటివ్ సెటప్ గురించి నేను మొన్న పంచాయతీరాజ్‌పై మాట్లాడినప్పుడు చెప్పాను. శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా తాలూకాలు, సమితులు, పోలీస్ డిపార్టుమెంట్ జ్యూరిస్‌డిక్షన్ కోటెర్మినస్‌గా లేవు ఆంధ్ర ఏరియాలో తాలూకాలో ఎప్పుడో బ్రిటిష్ వారి హయాంలో డిమార్కేట్ అయివుండి తరవాత కొద్ది మార్పులు వచ్చాయి. తెలంగాణాలో నైజాంకాలంలో జరిగాయి ఏవో కొద్ది మార్పులు తప్ప ఆ సెటప్ అట్లాగే నడుస్తున్నది. పంచాయితీ సమితులు కొన్ని తాలూకాల్లో మూడు వున్నాయి, కొన్ని తాలూకాల్లో రెండు వున్నాయి కొన్నిచోట్ల ఒకటికూడా వున్నది. ఎక్కువ డబ్బు స్టాఫ్‌మీద ఖర్చవుతున్నది. కో టెర్మినెస్‌గా చేస్తే టాప్ హెవీ ఎడ్మినిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకొని, మిషనరిని బాగు చేసుకొని విలేజ్ ఎడ్మినిస్ట్రేషన్ నుండి తాలూకా ఎడ్మినిస్ట్రేషన్ వరకూ బాగు చేయకపోతే మనం ఎన్ని మాటలు చెప్పినా అమలు శూన్యం అని మనవి చేస్తున్నాను. ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా, ఎన్ని ఆర్డర్స్ వేసినా గ్రామ స్థాయిలో వున్న కరణం, మునసబు, పటేల్ పట్వారీల సెటప్‌లో ఇబ్బంది వుంది. దానిని ఏమి చేయాలనేది ఆలోచించవలసివుంది. ఆంధ్ర ఏరియాలో హెరిడిటరి సిస్టమ్‌మీద కోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణాలో వతందారి సిస్టమ్‌మీద వచ్చిన దృష్టిలో పెట్టుకొని దానిపై కొత్త సిస్టమ్ ఎట్లా పెట్టాలనేది ఆలోచించవలసి వుంది. సమయం తక్కువ, సమస్యలు అనేకం వున్నాయి. వీటన్నింటిపై ఒక్కసారే కేంద్రీకరించడం కంటె స్టెప్ బై స్టెప్ తీసుకోవాలి. రెవిన్యూ డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటులపై వెనుకటికన్న ఇప్పుడు ఎక్కువ బాధ్యత పడింది. బ్రిటిష్ రిజిన్‌లో మనం పెట్టుకున్న పాత డిపార్టుమెంట్స్ రెవెన్యూ, పోలీసు డిపార్టుమెంటులు. రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ గురించి చెప్పారు. బ్రిటిష్‌వారి టైమ్‌లో రెవిన్యూ ఇన్స్పెక్టర్స్‌కు డైరెక్టు రిక్రూట్‌మెంట్ వుండేది. వారికి తహసిల్దారు, డెప్యూటీ కలెక్టరు, కలెక్టరు అయ్యే అవకాశం వుంది. ఈ మధ్య డిస్కరేజ్‌మెంట్ వచ్చింది ఈ మధ్య ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్స్‌కు కొంత ప్రోత్సాహం ఇవ్వాలని ఇప్పుడున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్స్‌లో 50 పర్సెంట్ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని. వారి బాధ్యతలు ఎక్కువ అయ్యాయి కనుక వారికి ఇన్సెన్టివ్ ఇచ్చి బాగా పని చేయించాలని

ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకున్నది. లోయర్ లెవెల్‌లో ఎడ్మినిస్ట్రేషన్ స్ట్రీమ్ లైన్ చేయాలి. మనం అనుకున్న ప్రకారం ప్రభుత్వ యంత్రాంగం నడవకపోతే మనం చెప్పిన మాటలు వృథా అవుతాయి. మన ప్రోగ్రాములు కావు అని గౌరవ సభ్యులు చెప్పినవాటితో నేను ఏకీభవిస్తున్నాను. యూస్‌లెస్ ఆఫీసర్స్, ఇన్‌ఎఫిషియంట్ ఆఫీసర్స్ వున్నారు. పోలీసు డిమాండుపై సమాధానం చెప్పినప్పుడు నేను చెప్పాను. కరప్టెడ్ ఆఫీసర్స్‌ను 50 సంవత్సరాల తరువాత రిటైర్ చేయటానికి నిర్ణయించుకున్నాము. వచ్చే క్యాబినెట్‌లో డెసిషన్ తీసుకోబోతున్నాము.

కరప్షన్ గురించి చాలామంది చెప్పారు. ఇది పెద్ద సమస్య. తెల్లవారేసరికి అందరనూ దేవతలుగా చేస్తామని నేను చెప్పడం లేదు చెప్పలేను కూడా, అంత సాహసం నాకు లేదు. ఇది పెద్ద సముద్రం లాంటిది, మీరు కూడా సహకారం ఇవ్వండి, అందులో ప్రభుత్వ పక్షం, ప్రతి పక్షం అనేది లేదు. ఇది కామన్ ఇంటరెస్టు, కరప్షన్‌ను తొలగించడానికి అందరం కలసి కృషి చేద్దాం. ఏ.సి.బి. గురించి కొంత మంది సభ్యులు చెప్పారు. ఎంక్వయిరీ కోసం గవర్నమెంటు పర్మిషన్ కావాలి. స్టాఫ్ సక్రమంగా లేదు. దీనిలోకి పోలీసు డిపార్టుమెంటు నుండి తీసుకుంటున్నారు, దీనికి ప్రత్యేకంగా డిపార్టుమెంటు కావాలి అని చెప్పారు. దీని డైరెక్టరు పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించిన వాడు. ఆ డిపార్టుమెంటులో మంచివారు, మెరిట్ వున్నవారు అనుభవం గలవారు బాగా పని చేయగలరని అలా తీసుకోవడం జరుగుతున్నది వెనుక కేంద్రంలో ఐ.పి., సి.బి.ఐ. వుంటే వారు స్టేటు గవర్నమెంటు నుండి తీసుకొనే వారు. ఈ మధ్య డైరెక్టరు రిక్రూట్‌మెంట్ ప్రారంభించారు. కొంత పర్సంటేజ్ డైరెక్టరు రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకొని వారికి ట్రయినింగ్ ఇచ్చి, కొంత మందిని రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకుంటున్నారు. ఆ స్కోప్ మనకు లేదు. పోలీసు డిపార్టుమెంటులో మంచి రికార్డు వున్నవారిని, మెరిట్ వున్నవారిని తీసుకుని ఇప్పటివరకూ చేస్తున్నాము. ఆఫీసర్స్ మనస్థత్వం గురించి శ్రీకృష్ణ గారు చెప్పారు, మన అధికారుల్లో ఐ.ఎ.ఎస్ కాకుండా నాన్ ఐ.ఏ.ఏస్ లో కూడా మంచివారు వున్నారు; ఐ.ఎ.ఎస్. కేడర్ సరిపడా మనకు రావడంలేదు మనమీద ఎక్కువ బాధ్యతలు వున్నాయి, మన స్టేట్ సెక్టార్‌లో ఇండస్ట్రీస్ ఎక్కువ అయ్యాయి కోపరేటివ్ సెక్టారులో, జాయింట్ వెంచర్‌లో ఇండస్ట్రీస్ వున్నాయి. వాటికి మంచి ఆఫీసర్స్‌ను వేయాలి, ఒక ఐ.ఎ.ఎస్ ఆఫీసర్‌ను మేనేజింగ్ డైరెక్టరుగా వేసి ట్రయినింగ్ ఇస్తే రెండు మూడు సంవత్సరాలు పని చేసి తిరిగి కలెక్టరుగా వెడతాడు, అప్పుడు ఆయనకు ఇచ్చిన ట్రయినింగ్ వృథా అవుతున్నది. కొత్తవారిని వేస్తే వారికి అనుభవం రావడానికి రెండు మూడు సంవత్సరాలు పడుతుంది. రాష్ట్రస్థాయిలో స్టేట్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పెట్టాలి, ఇండస్ట్రీస్‌ను మేనేజ్ చేయడానికి, ఇతర సంస్థలను మేనేజ్ చేయడానికి సెపరేట్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసు పెట్టాలని ఈ మధ్యనే ప్రభుత్వం 1.00 p. m నిర్ణయం తీసుకున్నది. ఈ సంవత్సరము 20 మందికో పాతిక మందికో ట్రేనింగు ఇవ్వాలని వుంది అలాగే ప్రతి సంవత్సరం చేయాలని వుంది. దీనిలో సగము మందిని రెవిన్యూ డిపార్టుమెంటు నుండి ఆర్. డి. ఓ. నుండి ...00 రూపాయల జీతము గ్రా చేసే వారి నుండి తీసుకోవాలని వుంది... ఇతర డిపార్టుమెంటు

లలో కూడా మెరిట్ వున్నవారు వున్నారు. వారికి యింతవరకు అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌కు స్కోప్ లేదు. దొరకడం లేదు. మనకు యీనాడు అవసరం వుంది. కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్స్ పెడుతున్నాము మేనేజింగ్ టాలెంట్సు కలిగినటువంటి ఆఫీసర్సు లేకపోవడమువల్ల లాసెస్ రావడం జరుగుతున్నది. స్టేటు అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ పెట్టి మంచి వారిని సెలక్టు చేసి బాగా ట్రేనింగు యిచ్చి యీ కార్యక్రమం చేస్తే ఆ లోపం పోతుంది. ఇండస్ట్రీస్‌లో లాసెస్ రాకుండా పోతుంది. ఒక ఐ. ఎ. ఏస్. ఆఫీసరు మీద డిపెండు కావడం, ఆయన మూడు ఏండ్లు వుండి సెంటరుకో యితర డిపార్టుమెంట్సుకో పోవడం, దానివల్ల నష్టం రావడం జరుగుతోంది. మన స్వంత అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ పెట్టుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. బ్రిటిష్‌వారి టైములో పనులు తక్కువ వుండేవి. జిల్లా కలెక్టరుగా వున్న ఐ. ఎ. ఎస్. ఆఫీసరు అన్ని చూచుకునేవాడు. కాని యిప్పుడు అట్లా గాదు. విపరీతంగా బాధ్యతలు పెరిగిపోయినవి. ఏన్నో కార్పొరేషన్స్ వస్తున్నాయి ఇండస్ట్రీస్ వస్తున్నాయి. ప్రతి చోట అనుభవం కలిగిన ఆఫీసర్సు లేకపోవడమువల్ల అనుకున్న కార్యక్రమాలు సక్రమంగా నెరవేరడంలేదు. పనులు బాగా చేయాలనే వుద్దేశముతో అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ పెట్టాలనే నిర్ణయము తీసుకున్నాము. అది జరుగుతుంది కొంత మంది చెప్పారు. మంత్రులు సెక్రటేరియట్‌కు వచ్చి కూర్చుంటే బాగుంటుంది, యిండ్ల వద్దకు వెళ్లే యిబ్బంది తప్పుతుంది అని. తప్పకుండా అట్లాగే జరుగుతుంది. అసెంబ్లీ వుంటే ఆఫీసుకు వెళ్లడానికి టైము వుండదు. ఆ విషయం తమకు తెలుసు. వారు టూర్స్‌లో లేనప్పుడు, అసెంబ్లీ లేనప్పుడు సెక్రటేరియట్‌కు హాజరు అవుతారు. యిండ్లకు వచ్చే యిబ్బంది లేకుండా పోతుంది. పోతే అనేక డిలేస్ వున్నవి. సాధ్యమైనంతవరకు వాటిని తగ్గించి ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులోకి తీసుకురావాలని నా ముఖ్య వుద్దేశం. నేను జిల్లాలకు వెళ్లినప్పుడు కలక్టర్సును సమితి అధ్యక్షులను, పరిషత్తు చైర్మన్‌ను అందరిని కూర్చోబెట్టి—సన్మానాలు, దండలు, టీ పార్టీలు, డిన్నర్సు, వీటి మీద సమయం తగలబెట్టేదానికన్నా—వారి అందరితో మాట్లాడితే కొన్ని సమస్యలు అయినా పరిష్కారము చేయడానికి అవకాశం వుంటుందనే దృష్టితో ఆ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. మీకు తెలుసు. గత నెల రోజులుగా అసెంబ్లీ సభ్యులు యిక్కడ వున్నప్పుడు ఒక్కొక్క రోజు ఒక జిల్లా ఎం. ఎల్. ఎ లను ఎం. ఎల్. సిస్. ను సమావేశపరిచి ఆ జిల్లా కలక్టరును పిలిచి స్టేటు హెడ్స్‌ను కూర్చోబెట్టి మూడు మూడున్నర గంటలు చర్చించడం జరిగింది. ఇప్పటికి 13 జిల్లాలు కవరు చేయడం జరిగింది. వారికి ముందే లెటర్సు వ్రాయడం జరిగింది. మీ నియోజక వర్గములో వున్న సమస్యలు చర్చించాలి. సమయాన్ని సద్వినియోగము చేసుకోండి అని చెప్పడం జరిగింది. ఉన్నటువంటి యిబ్బందులను తెలుసుకొని కొన్ని సమస్యలు పరిష్కరించడం జరిగింది. కలక్టర్సు, యిదివరకు సెక్రటేరియట్‌కు వ్రాశాము, అది చీఫ్ యింజనీరు దగ్గర పెండింగ్‌గా వుంది, బోర్డులో పెండింగ్ వుంది. అక్కడ వుంది యిక్కడ వుంది అని చెప్పడం జరిగితే, అందరిని ఒక చోట కూర్చోబెట్టి మాట్లాడితే నూటికి నూరు గాకపోయినా 25, 30 శాతం సమస్యలు అయినా పరిష్కారము అవుతాయనే వుద్దేశముతో అట్లా చేయడం జరిగింది. 13 జిల్లాలు కవరుచేశాము యీ అసెంబ్లీ అయ్యే లోపల మిగతావి చేయాలని అనుకుంటున్నాను. ప్రభుత్వ

